ఆంధ్రసచిత్రవారపత్రిక

11-17, జూలై, '86

రు. 2-50



బంగారు శిఖరాలు



లో
భానుప్రియ

కథలు

"తిరిగి రాలేని వసంతం" నాకు చాలా నచ్చింది ఈనాటి సమాజానికి అద్దం పట్టినట్లు ఉంది.

-ఎం. ఎస్. భాస్కర్, హైదరాబాద్

* * *

"30 మే - 5 జూన్ 86", పత్రికలోని 'కృష్ణజ' గారి "ప్రేమించే హృదయం చాలు" కథ ప్రేమానురాగాలు,, ఆదరాభిమానాలు నిండి ఉన్న సమాజపు వాతావరణాన్ని వర్ణించిందనడం వాస్తవ దూరం కాదు.

-సిద్ధినేని వెంకటేశ్వరరావు, సంగంజాగర్లమూడి

* * *

30 మే-5 జూన్ 86 సంచికలోని "ప్రేమించే హృదయం చాలు" కథ సందేశాత్మకంగా వుంది. తుషార వంటి అందం, చదువు, డబ్బు వున్న అమ్మాయిల అహంభావం, అజిత్, నీరజలాంటి నిజమైన ప్రేమికుల ముందు "దాసోహం" అనక తప్పదన్న నగ్నసత్యాన్ని కృష్ణజగారు వాస్తవానికి దగ్గరగా చిత్రించారు.

-గొర్టిల్ల రమణారావు, లక్ష్మిబాయి, ఖర్గపూర్

* * *

13–19 నటి సుధ ముఖచిత్రంలో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక ఎంతో ఆకర్షనీయంగా ఉంది.

"ఆదర్శం మాటున", "బామ్మగారి బాంబే యాత్ర" కథలు చాల బావున్నాయి.

నాగండ్ల వెంకటేశ్వర్రావు, రమేష్, దొర్నకల్.

* * *

సుధ ముఖచిత్రంతో వెలుపడిన ఆంధ్రసచిత్ర వారపత్రికలో బామ్మగారి బాంబే యాత్ర, ఆదర్శం మాటున అనే కథలు మా హృదయాల్ని ఆకట్టుకున్నాయి.

వై. వి. బాబు, వాసవి, ఆమదాలవలస

వ్యాసాలు

జూన్,13–19 సంచికలో దివ్యజ్ఞాన సమాజ స్థాపకురాలు, ప్రముఖ ఐరిష్ వనిత అనిబిసెంట్‌ను గురించి వ్యాసం ప్రచురించినందుకు అభినందిస్తున్నాను. ఆమె ఆంధ్రదేశానికి చేసిన సేవ మరువరానిది. 1916లో ఆంధ్ర దేశానికి వచ్చి హోంరూల్ ఉద్యమాన్ని ఆమె ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతులను చేశారు. మదనపల్లిలో

ఉత్తరాలు

...జ్ఞాన జాతీయ కళాశాల స్థాపించి విద్యాభివృద్ధికి ఆమె కృషి చేశారు. ఆమె చిత్తూరులో ప్రసంగిస్తూ– "బానిసత్వంలో బ్రతకడం జీవన్మరణం 'లాంటిది" అన్నారు. ఈ మాటలు మనం ఎన్నటికీ మరువ రానివి. వ్యాసరచయిత అన్నట్లు ఆమెను మనం ఎన్నటికీ మరువరాదు ముఖ్యంగా ఆమె ఆంధ్రదేశానికి చేసిన సేవను.

–ఐ. ఎల్. ఎన్. చంద్రశేఖర్, పోరుమామిళ్ళ

ఆనందిస్తున్నాము...

నా అభిమాన న(ర్త కి)టి కుమారి 'సుధా' చంద్రన్ ముఖచిత్రంతో వెలువడిన సంచిక బావుంది. విజయశాంతి మా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వటానికి అంగీకరించారని తెలిసి చాల ఆనందిస్తున్నాము.

కొండేటి వెంకటేశ్వర్లు, రాజంపేట

(66 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)

11-17 జూలై 1986

శ్రీ అక్షయ నామ సం. ఆషాఢ శు. చవితి

సంపుటము 78 : సంచిక 44

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు. 2-50
పోస్టులో 6నెలల చందా	రు. 71.50
పోస్టులో 12నెలల చందా	రు. 143.00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధినగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి : రూప
(ఫొటో : వి. సత్యమూర్తి)

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

1987 ప్రాముఖ్యం ఏమిటి?

మనం ఇంకా 1986లో సగాన్ని దాటలేదు. కాని కొందరు అప్పుడే 1987 గురించి ఆలోచించటం మొదలు పెట్టారు. నడివయసు వ్యక్తికి లాగే భారత రాజకీయాలకి కూడా ఒక రకమైన మూడేళ్ల రుగ్మతలాంటిది పట్టి పీడిస్తున్నట్లు కనిపిస్తున్నది. 1966లో శ్రీమతి గాంధీ అధికారంలోకి వచ్చారు. మూడేళ్ల అనంతరం ఆమె ఎన్నో చిక్కులని ఎదుర్కొన్నారు. పార్టీని చీల్చి సిండికేట్‌లు అనబడే వారితో తలపడ్డారు. 1977లో జనతా పార్టీ అధికారానికి వచ్చింది. మూడేళ్ళలో నే మధులిమాయేతో సహా అది తుడిచి పెట్టుకు పోయింది. పొరపాటుగానో, గ్రహపాటువల్లో, మరో కారణం చేతనో 1984లో రాజీవ్ గాంధీ అధికారంలోకి రావటం జరిగింది. ఈ మూడేళ్ల న్యాయం ప్రకారం ఆయనకి ఇప్పుడు ఉన్నటు వంటి చిక్కులు కాక అసలైన జీవన్మరణ సమస్యలాంటి చిక్కులు 1987లో ఎదురవవచ్చు అలా అనుకుంటున్న వారు చాలా కొద్ది మందే ఉన్నారు. వారిలో ప్రణబ్ ముఖర్జీ ఒకరు.

నే నెప్పుడూ ప్రణబ్ ముఖర్జీని రాజకీయ వాదిగా భావించలేదు. దానికి కారణం గతంలో మేము ఎప్పుడు కలుసుకున్నా నిరాశా జనకంగా ఉన్న జవుళి పరిశ్రమ భవిష్యత్తు గురించి, అంతకన్నా దారుణంగా ఉన్న వ్యాపారరంగంలోని లోటు గురించి లాంటి ప్రాపంచిక విషయాలే మాట్లాడుకునే వాళ్లం. అత్యున్నత పదవికి అతి సమీపంలో ఉన్న ఆయన రాజకీయాలలో అంతగా కనిపించక పోవటం నాకు ఆశ్చర్యంగానే ఉండేది. ప్రస్తుతం ప్రణబ్ ముఖర్జీ అసలు రంగంలోనే లేరు. కానీ ఆయనని పార్టీనించి బహిష్కరించిన వారి మనసులలో మాత్రం తప్పకుండా ఉన్నారు. ఎందుకంటే వారిని చిక్కులలో పెట్టే వ్యక్తి ఎవరైనా ఉంటే అది బీర్‌భమ్‌కి చెందిన ఆ వృద్ధ జంబుకమేనని వాళ్ల నమ్మకం. ఇప్పుడాయన తమ యాంటిన్నాని సరైన దిశ వైపే తిప్పి ఉంచారు. ప్రస్తుతం ఆయనకి అందుతున్న సంకేతాలు సరైనవే అయితే రాజీవ్ గాంధీ కష్టాలలో పడేలోపే ప్రణబ్ తిరిగి రంగంలోకి దిగవచ్చునిపిస్తున్నది.

ప్రణబ్ ముఖర్జీ రెండు అంశాలని చెబుతున్నారు. రెండూ సరైనవే. మొదటిది, కాంగ్రెసు సంస్కృతి గురించి రాజీవ్ గాంధీకి తెలియదు. ఆయన చుట్టూ ఉన్న వ్యక్తులు ఒక పద్ధతి ప్రకారం క్రింది స్థాయిలోని సంబంధాలని సమూలంగా నిర్మూలిస్తున్నారు. అందువల్ల కాంగ్రెసు వారిని గురించి ఆయనకి తెలిసినది ఏదైనా ఉంటే అది ఆయన కంప్యూటర్ మీటలు తిప్పితే లభించే సమాచారం మాత్రమే. ఆయన దృష్టిలో కాంగ్రెసు వాదులంతా కంప్యూటర్‌కి సమాచారాన్ని అందించేందుకు పనికి వచ్చే వారే. ఎందరు బ్రాహ్మణులు, ఎంత మంది రాజపుత్రులు, ఎందరు జాట్‌లు, ఎంత మంది ఖోజాలు అన్న వివరాల కోసమే. రాజకీయం అంటే ఒక వర్గం పైకి మరో వర్గాన్ని రెచ్చగొట్టే ఆట ఆడటం వంటిదిగా ఉన్నది వారికి. ఫలితం ఏమిటంటే చివరికి ఆయన పార్టీ వారు తాము ఎవరి కోసం పని చేస్తున్నామన్న విషయం కూడా సరిగా తెలియని స్థితిలో ఉన్నారు ఢిల్లీలో ఉన్న రాజీవ్‌కా లేక రాష్ట్రాలలో అధికారంలో ఉన్న వారికా తాము పనిచేస్తున్నామన్నది వాళ్లకి తెలియదు. త్వరలో నే వాళ్ళు రాజీవ్ శత్రువులకి కూడా ఆవిషయం తెలియక పనిచేస్తారు. శ్రీమతి గాంధీకి ప్రతి రాష్ట్రంలో 200 నుంచి 250 మంది దాకా పార్టీ కార్యకర్తలు వ్యక్తిగతంగా, చాలామంది పేర్లతో సహా తెలుసు. వారంతా ఢిల్లీ వెళ్ళినప్పుడు, లేదా వారి ప్రాంతాలకి ఆమె పర్యటనకి వచ్చినప్పుడు స్వయంగా కలుసుకునే అవకాశం ఉండేది. రాజీవ్ గాంధీకి రెండు వందలు కాదు కదా కనీసం ఇరవై మంది కూడా తెలియదు. ఆయనకి తెలిసిన ఆ కొద్దిమందిలో కూడా చాలా భాగం ఆయన మాదిరే పాశ్చాత్యుల వంటి వారమనుకునే వారే. వాళ్లందరూ వ్యాపారాలలో, వృత్తులలో బాగా డబ్బు చేసుకున్న వాళ్లే. రాజకీయాలనేవి వారికి మరింత బాగుపడేందుకు మాత్రమే. కాంగ్రెసు పట్ల కానీ, దేశం పట్ల కానీ వారికి గల బాధ్యత అత్యల్పమైనటు వంటిది. వాళ్లంతా ఒక రకమైన జీవితానికి, పద్ధతులకి అంటే పాశ్చాత్య పద్ధతిలో వ్యవహరించటానికి అలవాటు పడిన వారు. ఎందుకంటే పాశ్చాత్య పద్ధతే ఆధునికం అని వారి భావం. వాళ్లందరూ 21వ శతాబ్దంలోకి వెళ్లాలనే తొందరలో ఉన్నారు.

ఇక రెండవ అంశం చాలా తీవ్రమైనటువంటిది. రాజీవ్‌తో సహా ఈ ఆధునికులంతా రాజకీయాల వత్తిడి తీవ్రతకి తట్టుకుని నిలుస్తారా అన్నది అనుమానమే. పరిస్థితులు విషమించినప్పుడు, అన్ని వైపుల నుంచి వొత్తిడి వచ్చినప్పుడు ఈ బాబులంతా ఎదురొడ్డి నిలుస్తారా లేదా స్విట్జర్లాండ్‌కో, మరో చోటికో అలా పలాయనం చిత్తగిస్తారా? ఇప్పటి వరకూ కనిపిస్తున్నది మరో విధంగా ఉంది. ఇప్పటికే రాజీవ్ బృందాన్ని వొత్తిడి కమ్ముకుంది. ఉదాహరణకి పంజాబ్‌లో, షాబానో కేసులో వాళ్ళు తేలికగా బయట పడే మార్గాన్ని అనుసరించడం వల్ల పరిస్థితులు అస్తవ్యస్తం అయినాయి. కానీ ఆ సమయం చాలామంది అనుకున్నదానికన్నా ముందుగానే వస్తుంది. అప్పుడు దాన్ని ఎదుర్కొని నిలబడ గలగాలి. ఈ కుర్రకారు అప్పుడు ఎలా ప్రవర్తిస్తారు? ఇది మంచి ప్రశ్నే కానీ దీనికి ఇప్పుడు మనదగ్గర సమాధానం లేదు. దేశ భవిష్యత్తుని నిర్ణయించేది అదే. ఎంతో మందిని వేధిస్తున్న ప్రశ్న కూడా ఇదే. ఈ బాబులంతా సరిగా నిలబడ లేక పోతే ఇక ముందుకూడా ఇది అలాగే కొనసాగుతుంది.

1987వ సంవత్సరం ఎందువల్ల అంత ముఖ్యమైనది? మొదటిది హర్యానా, పశ్చిమ బెంగాల్‌లలో ఎన్నికలు జరగాల్సి ఉంది. కాశ్మీర్‌లో, బహుశ కేరళలో కూడా జరగవచ్చు. ఈ రాష్ట్రాలన్నిటిలో కాంగ్రెసు వోడిపోయే అవకాశాలు కనిపిస్తూ ఉన్నాయి హర్యానాలో జాట్‌లకి జాట్‌లకి మధ్య పోటీ అన్నది ప్రశ్నకాదు. ఎందుకంటే ఆ రాష్ట్రం లోని 90 నియోజక వర్గాలలో 22 నియోజక వర్గాలలో మాత్రమే జాట్‌లు ఎక్కువగా ఉన్నారు. భజన్‌లాల్ ఎటు వైపు గెంతుతారన్నది ఎవరికీ తెలియదు జమ్మూ-కాశ్మీర్‌లో కాంగ్రెసు గెలవటం అన్నది అంత తేలిక కాదు ఎందుకంటే భా. జ. పా. తిరిగి రంగంలోకి వచ్చింది. పంజాబ్‌లో జ్వాలలు ఆరకపోతే క్రొవ్వు అంతా ఆ మంటలలో కరిగి పోవటం ఖాయం. కేరళలో పరిస్థితులు ఊహాతీతంగా ఉన్నాయి. కాంగ్రెసుకి వ్యతిరేకంగా ఉన్నట్లుగానే కనిపిస్తున్నది అక్కడ ఈ రాష్ట్రాలన్నిటిలో కాంగ్రెసు గెలవక పోతే రాజీవ్ బృందం కంప్యూటర్ల మీటలు నొక్కుకుంటూ ఢిల్లీలో మిగిలి ఉంటుంది.

అప్పుడు పార్లమెంటులో వ్యక్తమయ్యే వ్యతిరేకతని పార్టీ మార్పిడి నిరోధ చట్టం ఉన్నా ఆపలేక పోవచ్చు రాజీవ్ గాంధీ పార్టీని ఐక్యంగా ఉంచలేక పోవచ్చు. అప్పుడు రాజీవ్‌ని అంతా దుస్తులు లేని చక్ర వర్తిని చూసి నట్లు చూస్తారు. ఎందుకంటే ఆయన వోట్లని సంపాదించ లేకపోతే ఇక దేనినీ సంపాదించి పెట్ట-లేరుకదా? 1977 సంక్షోభంలో శ్రీమతి గాంధీని వదలి వేసినట్లుగానే కాంగ్రెసు వాదులు అప్పుడు రాజీవ్‌ని కూడా నట్టేట ముంచవచ్చు.

అది 1987 కి ముందుగానే జరగవచ్చు. బహుశ ఈ శీతాకాలంలోనే కావచ్చు. రాజకీయ పరిణామాలు సంభవించటానికి వాటికి తగిన కారణాలు వాటికి ఉంటాయి. ఈ వర్షాకాలం తరువాత పరిస్థితులు తీవ్ర రూపం ధరించవచ్చు. కార్యాచరణ సంఘం సమావేశంలో కమలాపతి త్రిపాఠీ అంత దర్పంగా ఎందుకు వ్యవహరించారన్నదే దీనిని వివరిస్తుంది. అసలు ఆయన తీవ్రమైన విమర్శలకి గురై ఉండవలసింది. కానీ దాని నుంచి ఆయన విజయవంతంగా బయట పడ్డారు జ్యోతిబసులాగే ప్రణబ్ ముఖర్జీ కూడా చాలా అరుదుగా నవ్వుతారు. కానీ ఈ సారి మాత్రం ఆయన తమ పంతమే నెగ్గిందని పరిహసించవచ్చు □

శ్రుతిమించిరాగాన...

పైడిపాటి సుబ్బరామ శాస్త్రి

రుక్మమ్మ సింగమ్మ మిద విఱచుకుపడి, తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టి పోస్తోంది.

సింగమ్మ కూడా ఏ మాత్రమూ తగ్గకుండా, రుక్మమ్మను విసిరి విసిరి కొడుతోంది, తిట్లతో.

ఇద్దఱూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ ఉంటే, తీర్చేవారు ఎవరూ ఇంట్లో ఉన్నట్లుగా లేదు.

దారేపోయే రామానికి ఈ తిట్లు విన్పించి సింగమ్మ యింటి వైపుకు వెళ్లాడు. నిజంగానే యింట్లో మగ పురుగు లేదు– అదుపులో పెట్టేందుకు.

"చూడండి! మిరు పెద్ద మనుష్యులు! న్యాయం చెప్పండి! ఈ రుక్కి నా యింటి మిదికి వచ్చి తగాదా ఆడటం ఏమయినా బాగుందా? ఒక్కటే అల్లఱి, ఆగమూ చేస్తోంది. మేము గుట్టుగా బ్రదికే వాళ్లంకదా!" అంది, సింగమ్మ.

"ఏమమ్మా! ఆమె యింటిక వచ్చి ఆమెను తిట్టవలసిన కారణం ఏమి వచ్చింది?" అన్నాడు, రాఘం, రుక్మమ్మతో.

"అకారణంగా ఎవరయినా తిడతారా?"

"తిట్టరు!"

"తిట్టానూ అంటె కారణం ఉంటె ఉండాలి."

"ఉండాలి! అదే నేను చెప్పమనేది!" అన్నాడు, రామం.

"చెబితే మిరేమయినా, ఆరుస్తారా?తీరుస్తారా?"

"ప్రయత్నిస్తాను."

"అయితే, వినండి! వ్రత కథల్లో పార్వతీ పరమేశ్వర్లు, ఆర్చేవారమూ మేమే, తీర్చే వారమూ మేమే అంటూ వస్తారు! అల్లా వచ్చారు మిరు!"

"అనుకో!"



"అనుకుంటే సరిపోయిందా? ఆ పార్వతి పరమేశ్వర్లు బాధలు తీర్చేవారు."

"ప్రయత్నిస్తా నన్నానుగా!"

"సరే! ఒప్పుకున్నాను. ఈ సింగి ఉన్నదే, పట్టి చెడిపె!"

"ఏమిటీ? ఏమంటున్నావే రుక్కి!"

"ఊరుకో అమ్మా! నువ్వు ఊరుకో! చెప్పనీ!" అన్నాడు, రామం.

"అల్లా వాటిదు గడ్డి నోట్లో పెట్టండి!"

"నీకే పెడతారు!" అంది సింగమ్మ.

"ఎవరికి పెట్టడానికి, నా దగ్గఱ గడ్డి లేదు కాని- రుక్కమ్మా! ఎందుకు వృధాగా ఆమెను నిందిస్తావు? ఇద్దఱి తగాదాకూ కారణం ఏమిటి?"

"నోటితో చెప్పాలా? పెద్ద మనుష్యులు అడిగారు కనుక చెబుతాను. నా మొగుడిని వలలో వేసుకొని ఇది కులుకుతోంది."

"రుక్కి! అది, ఇది! అంటే, పళ్ళు రాలిపోతాయి! నేను నీకేమయినా దాసినా? దాసీలనే ఈ రోజులలో అంటే ఎవ్వరూ ఊరుకోరు!" అన్నది సింగమ్మ.

"నా మొగుడు ఎప్పుడో కాని, యింటికి రాడండి! సంపాదన అంతా దీని మొహాన్నే పెడుతున్నాడు. నేనూ నా పిల్లలూ ఏమి కావాలి? ఇప్పుడు చెప్పండి మీ తీర్పు ఏమిటో!" అంది, రుక్కమ్మ.

"నిజమేనా?" అన్నాడు, రామం, సింగమ్మ వంకకు చూసి.

"నా యింటికి వచ్చిన వాళ్ళను అమర్యాదగా వెళ్ళి పొమ్మనడం నా చేతకాదు!" అన్నది, సింగమ్మ, తాపీగా.

"ఇంట్లో మగవాళ్ళున్నట్టు లేదు. నీకు మొగుడున్నాడా?" అన్నాడు, రామం.

"ముఖాన యాభై పైసల నాణెమంత బొట్టు ఉంటే, నీకు మొగుడున్నాడా- అని, అడుగుతావేమి పెద్ద మనిషి వయ్యా! నీ కళ్ల కేమయినా చుక్కలు వచ్చినయ్యా?" అంది, సింగమ్మ.

"దాని మొగుడు ఒక మొద్దు! ఒక చవట!"

"అయితే, మొగుడున్నా డన్న మాట!" అన్నాడు, రామం.

"ఒసే, రుక్కి! నా మొగుడుని నీవేమన్నా ఊరుకోను! తెలిసిందా? నీ మొగుణ్ణి నేను పల్లెత్తు మాట అన్నానా?" అన్నది, సింగమ్మ.

"ఎందుకంటావు? ప్రియుడుగా! అంటే, రేపు దగ్గఱకు రాడనీ, ఇల్లంతా దోచి పెట్టడనీ అనవు!" అంది, రుక్కమ్మ.

"పెద్ద మనుష్యులు! చెప్పండి! నా మొగుడు నేను చెప్పినట్లు వినేవాడయితే అదేమయినా నేరమా? అంత మాత్రంలో మొద్దు, చవట, అవుతాడా? పెళ్ళాం చెప్పినట్టు మొగుడు నడుచుకో కూడదా? ఆడది, మగవాడు, సమానంగా పుట్టలేదా? ఎప్పుడూ మగవాడు చెప్పినట్లే ఆడది నడుచుకోవాలా? ఆడది చెప్పినట్లు మగవాడు నడుచుకో కూడదా?"

"కూడదని ఎవరంటారు!" అని, నసిగాడు రామం.

"అల్లా దారికి రండి!" అన్నది, సింగమ్మ.

"ఆయన దారిలోనే ఉన్నాడు, నువ్వే దారి తప్పిస్తున్నావు. ఏమండీ! తప్పుడుదారిని ఆడది నడుస్తూ, మొగుణ్ణి దద్దమ్మను చేసి కూర్చో పెట్టడం న్యాయమంటారా?" అన్నది, రుక్కమ్మ.

"మెడకాయ మీద తలకాయ ఉన్నవా డెవ్వడూ. అల్లా అనడు!" అన్నాడు రామం.

"అల్లా అనడు కదా! ఇప్పుడు చెప్పండి! దీనిది కుక్కబుద్ధి! నా మొగుణ్ణి ఇది ఇంటి చుట్టూ త్రిప్పుకొంటోంది- తనకు ఒక తాళి కట్టిన మొగుడుండగా!"

"ఏమమ్మా! నిజమేనా?" అన్నాడు, రామం.

"అసలు, నా వాకిట్లోకి రావడానికి నీకు అవసరమేమిటి?" అన్నది, సింగమ్మ రుక్కమ్మతో, రామం ప్రశ్నకు సమాధానం చెప్పకుండా.

"నువ్వు చేసిన పనికి, నీకు బడితె పూజ చేయడానికె వచ్చాను" అన్నది, రుక్కమ్మ ధీమాగా.

"చెప్పు దెబ్బలు తినిపోతావు! నాది కుక్క బుద్ధి అంటావా? నీ మొగుడే బందిపోటు కుక్క! నీ కుక్కను, నువ్వు కట్టి వేసుకోవడం, చేతకాక, నా మీదపడి ఏడుస్తావేం?" అంది, సింగమ్మ, ముఖం మొట మొట లాడించి.

"అంతా అర్థ మయింది!" అని, రామం, అది నిలువ దగిన చోటు కాదని, వెళ్ళి పోవడానికి సిద్ధమవుతున్నాడు.

"ఏమి పెద్ద మనిషివయ్యా! తీర్పు చెప్పడానికి చేతకాని వాడవు, మా యిద్దఱి మధ్యకూ, తగుదునమ్మా- అని ఎందుకు వచ్చావు? నువ్వు కదలడానికి వీలు లేదు. తీర్పు చెప్పి మఱీ కదులు!" అని, రుక్కమ్మ గద్దించింది.

రామం వణికి పోయాడు.

"బుద్ధిలేక వచ్చాడు. బుద్ధి కలిగి వెళ్ళి పోతున్నాడు. ఆయనను నువ్వు ఎలా కదలనియ్యవో నేను చూస్తా!" అంటూ, సింగమ్మ పచ్చడిబండ పట్టుకు వచ్చి నిలబడి, "ఇక వెళ్ళవయ్యా!" అన్నది.

"వెళ్ళడానికి వీలు లేదు. నీ తీర్పు చెప్పి మరి వెళ్ళు!" అని, రుక్కమ్మ రామం చేయి గట్టిగా పట్టుకుంది.

సింగమ్మ పచ్చడి బండతో, రుక్కమ్మ చేతిమీద కొట్టింది.

"అమ్మో, అమ్మో! దీని అఘాయిత్యం మండిపోను! నన్నే కొడుతుందిగా!" అని, కాసె బిగించి, పచ్చడి బండ లాక్కుని, సింగమ్మ మెడ మీద ఒక పెట్టు పెట్టింది. సింగమ్మ దిమ్మెక్కి పోయి కూలబడి తిట్టడం ప్రారంభించింది.

ఇదే సమయమని, రామం చల్లగా జాఱుకొని, వీధిలోకి వెళ్ళి జనంలో కలిసి పోయాడు. కొంత సేపటికి సింగమ్మ మొగుడు వచ్చి పెళ్ళాము మెడకు కాపు కాయడం ప్రారంభించాడు. మఱి కొంతసేపటికి రుక్కమ్మ మొగుడు వచ్చి రుక్కమ్మ చెంప ఛెళ్ళుమనిపించి, యింటికి తీసుకు పోయాడు. □



అప్పు

ఎప్పుడిచ్చినాడో? ఏ పద్దు లేకుండ
కుబేరు డిచ్చెనంట కోట్ల ధనము!
అప్పు తీర్చకుండ ఆ కిరీటమ్మేల?
దేవ కలియుగేశ! తిరుమలేశ!

ఎంత తెచ్చినావో? ఎందుకు? అన్నకు?
చెప్పవైతివయ్యె? చిన్న తనము!
మోజులో కరి వైన మోత యింకొకరికా?
దేవకలియుగేశ! తిరుమలేశ!

కొలిచి కొలిచి ధనము కుంచమ్ముతో కొల్చి
అప్పు తీర్చదలచె అన్నగారు!
అప్పు తీరదాయె! అపనింద తనదాయె!
దేవ కలియుగేశ! తిరుమలేశ!

అప్పు చేయవచ్చు అవసరమున్నచో
పేదలైన ఉన్న పెద్దలైన!
తీర్చునపుడు చూడ తిరులే ఈ తీరు!
దేవ కలియుగేశ! తిరుమలేశ!

వడ్డికాసులనుచు వడ్డికి వడ్డిని
గుంజుకొనుట తమకు గుర్తు రాదు!
తెచ్చుకొనగజోరు! తీర్చమంటే పోరు!
దేవ కలియుగేశ! తిరుమలేశ!

మణులు పొదిగినట్టి మణుగుల బంగారు
మోతలుండ అప్పు మోతలేల?
అప్పు చేసి తినెడు పప్పుకూడే తప్పు!
దేవ కలియుగేశ! తిరుమలేశ!

దొడ్డ దొరలబుద్ధి దొడ్డిదారుల పడి
రాజ్యమేలుచుండ రమ్యగతుల
పుట్టదయ్య అప్పు పుట్టించిన వాడికో!
దేవ కలియుగేశ! తిరుమలేశ!

–పులికంటి కృష్ణారెడ్డి

సీరియల్

కరిగిన శిల

రావినూతల  సువర్ణాకన్నన్

(గత సంచిక తరువాయి)

"అమ్మా! గుడ్ న్యూస్! వెరీ గుడ్ న్యూస్!" అంటూ పరుగెత్తుకొచ్చి తల్లిని చుట్టేసి గిర గిర తిప్పేసింది సరయు.

"ఏవిటమ్మా అంత మంచి వార్త?" కూతుర్ని పొదివి పట్టుకుని చిరునవ్వుతో అంది శాంతమ్మ.

"నాకు ... నాకు వుద్యోగం వచ్చిందమ్మా!"

"ఏవిఁటీ?" అర్థంకానట్టు అడిగింది శాంతమ్మ.

"అవునమ్మా! నిజం! నాకు జాబ్ వచ్చింది! ఇదిగో చూడు. అప్పాయింట్‌మెంట్ ఆర్డర్." ఆనందంగా చేతిలోని కాగితాన్ని తల్లికి చూపించింది సరయు.

"నిజవాఁ!" తెల్లబోయింది శాంతమ్మ ఆ కాయితాన్ని చూసి.

"ఇది ... ఇది కృష్ణయ్య అండ్ కంపెనీది కదూ?" అంది.

"అవునమ్మా!" ఉత్సాహంగా అంది సరయు.

"అయితే ఆ ఇంటర్వ్యూ బాగా చెయ్యలేదనీ, నీకు రాదనీ అన్నావ్‌గా?"

తల్లి మాటలతో దివి నుంచి భువికి పడ్డట్టయింది సరయుకి. కంగారుగా యడ్రస్ చూసుకుంది.

తన పేర్నే వుందది.

"ఇది .. ఎలా సంభవం?! వాళ్ళడిగిందేవిఁటి తను చెప్పిందేవిఁటి? ...అంతే కాక కోపంగా నాలుగూ దులిపి మరీ వచ్చింది ... అలాటిది తనకి వుద్యోగం ఎలా వచ్చింది? ... వుద్యోగం వచ్చిందన్న ఆనందంలో తను అదేం గమనించకుండా మురిసిపోయింది. ఇందులో ఏమి గొడవ ఉండదు కదా!" అన్నట్టు ఆలోచనలో పడిపోయింది సరయు.

"పోనీలేమ్మా! ఎలా వస్తేనే, నీకు వుద్యోగం వచ్చింది ... నీ శ్రమ ఫలించింది. వెళ్ళు! వెళ్ళి నీ ఫ్రెండ్స్‌కి చెప్పురా" అంది శాంతమ్మ కూతుర్ని ఆప్యాయంగా చూస్తూ.

సరయు ఓ చోటికి అందర్నీ తీసుకెళ్ళింది, ఓ విషయం చెప్తానంటూ.

"తొందరగా చెప్పు!" పార్కుకి ఓ మూలగా వున్న చెట్టు కింద కూర్చున్న తర్వాత ఆతృతగా అడిగింది వాసంతి.

"నాకు జాబ్ వచ్చింది!" హటాత్తుగా అంది సరయు.

"నిజవాఁ?" ఆమెని కావిలించుకున్నంత పని చేశారు స్నేహితులు.

"నిజవేఁ! కానీ ..."

"ఏవిఁటే నీ అనుమానం?" అంది వనజ.

సరయు విషయం అంతా చెప్పింది.

అందరూ ఆలోచనలో పడ్డారు.

ఆనాడు సరయు చెప్పిన సంగతులన్నీ విన్నాక వాళ్ళు కూడా ఆ వుద్యోగం ఆమెకి రాదని నిర్ణయించేసుకున్నారు.

"తెలిసిపోయింది!" అరిచినట్టు అంది వనజ.

"ఏవిఁటి?" అంది సరయు.

"నీ అనుమానానికి సమాధానం!"

"ఏవిఁటి? ..." కుతూహలంగా అడిగారంతా.

"ఈ జాబ్ ఎలా వచ్చిందో . నేను చెప్తాను!" సీరియస్‌గా అంది వనజ.

"నువ్వా?" ఆశ్చర్యంగా చూసింది సరయు.

"ఎస్! నేనే!"

"ఆఁ!" వ్యంగ్యంగా అంది వాసంతి.

"ఇంక అయినట్టే!" వెక్కిరించింది కల్పన.

"ఏం నమ్మకం లేదా?" కస్సుమంది వనజ.

"నమ్మచ్చు! కానీ ... " బుర్ర గోక్కున్నారు స్నేహితులంతా.

"ఇదిగో! నన్ను తక్కువగా అంచనా వేస్తున్నారు. ఓ క్రిమినల్ లాయర్‌గారి కూతుర్ని, మంచి లాయర్‌గార్కి కాబోయే భార్యని. ఆఫ్టరాల్! ఈ చిన్న అనుమానం తీర్చలేనా. తీరుస్తాను! కానీ ..."

"ఊఁ! కానీ ...?" ఆతృతగా అడిగింది సరయు.

"ఫీజు ఇచ్చుకోవాల్సొస్తుంది!" గొంతు బొంగురుగా మార్చి గంభీరంగా అంది వనజ.

"ఎస్ మేడమ్! తమ ఫీజెంతో శలవిస్తే ..." అతి వినయంగా అంది సరయు.

"హోటల్ త్రివిక్రమ్‌లో డిన్నర్! హోటల్ హిమాలయాలో ఐస్‌క్రీమ్, దీకరుబాలో ఇంగ్లీష్ పిక్చర్. దట్సాల్!" అచ్చు వ్యవహారికంగా అంది వనజ.

"క్షమించాలి! పేదదాన్ని! అంత ఖరీదైనవి ఇచ్చుకోలేను. కావాలంటే కాంతమ్మ కాకా హోటల్లో ప్లేట్ ఫిల్స్, మా ఇంటి పక్క పార్కులో అమ్మే పది

జరిగిన కథ– 2: శాంతమ్మ ఏకైక కూతురు సరయు. శాంతమ్మకు ముప్పయి ఏళ్ళు నిండకుండానే భర్త యాక్సిడెంట్‌లో కాలం చేసాడు. డిగ్రీ పొందిన సరయు ఎన్ని ఇంటర్వ్యూల కెళ్ళినా ఉద్యోగం మాత్రం రాలేదు. తమ ఇంట్లో అద్దెకు ఉండే రమణ అంటే సరయుకి సదభిప్రాయం లేదు. తమకున్న ఇల్లు అమ్మేసైనా సరే సరయు పెళ్ళి చేసెయ్యాలనుకుంటుంది శాంతమ్మ. ఎస్.పి. రామారావు ఏకైక కుమార్తె డాక్టరు శ్యామల. శ్యామల డాక్టరు ప్రభాకర్‌ని ప్రేమిస్తుంది. జ్వరంతో ఉన్న రమణకి తల్లి శాంతమ్మ సేవలు చేయడం నచ్చదు సరయుకి. ప్రభాకర్ తండ్రి సుబ్బారావుతో తన కూతురి పెళ్ళి సంబంధం గురించి మాట్లాడి అతనిచేత సరే అనిపించి వస్తాడు రామారావు.

పైసల అయిస్ ఫ్రూట్స్, మా పల్లెలో తడికెల హాల్లో ఆడే మాయల మరాఠీ సినిమా చూపించగలను." చేతులు నులుముకుంటూ బేరంలోకి దిగింది సరయు.

"నో! నో! అదేం కుదరదు!"

"నీ బొంద! ముందు చెప్పి ఏడు!" విసుక్కుంది కల్పన.

"కానీ ..."

"ఇదిగో! చెప్తావా చెప్పవా? లేకపోతే నిలువునా ఉరేస్తాం!" ఏక కంఠంతో అరిచారు మిత్ర బృందం.

"తప్పదా?"

"తప్పదు! తప్పదు! తప్పదు!"

"సరే అయితే జాగ్రత్తగా వినండి!

"ఆఁ . . సరయూ .. నేనడిగిన వాటన్నింటికి చక్కగా జవాబులు చెప్పాలి. ఓ! కే?" అంది వనజ.

"ఓ! కే అడుగు!"

"నిన్ను ఇంటర్వ్యూ చేసిన వాళ్ళు ఎంతమందున్నారు?"

"నలుగురు!"

"నలుగురూ మగాళ్ళేగా?"

"ఆ!"

"వాళ్ళ వయస్సులు ఎంతుంటాయ్?"

"నీ బొంద ప్రశ్న! ... వాళ్ళ వయస్సులు తెల్సుకోవడానికా నేనక్కడకెళ్ళింది!" మండిపడింది సరయు.

"శాంతం శాంతం .. అడిగిన వాటన్నింటికి జాగ్రత్తగా విసుక్కోకుండా సమాధానం చెప్పాలి ... ఇంతకి ... అందరూ వయసు మళ్ళిన వాళ్ళేనా?"

"కాదు ఇద్దరు వయసు మళ్ళిన వాళ్ళు, ఓ వ్యక్తి నడి వయస్కుడు, మరొకతను .. "

"ఆఁ మరో అతను?" ముందుకి వంగి ఆదుర్దాగా అడిగింది వనజ.

"యువకుడు!. దాదాపు ముప్పయ్యేళ్ళు వుండచ్చు."

ఓ! అది సంగతి!"

"తెలిసి పోయిందా?" ఆతృతగా అన్నారంతా.

"ఓ! బ్రహ్మాండంగా!"

"చెప్పు! చెప్పు!" తొందర పెట్టింది సరయు.


"ఒస్తున్నా! ఒస్తున్నా! తొందరపడకు. ఆ యువకుడు . అదే నిన్ను ఇంటర్వ్యూ చేసిన వాళ్ళలో యువకుడు నిన్ను . అంటే ఈ సరయూ నదిని మొదటి చూపులోనే గాఢంగా ప్రేమించేసాడు."

"వనజా!" కంగారుగా అంది సరయు

"ఆ ప్రేమని నీకు తెలియఝెయ్యడానికే సదరు వుద్యోగాన్ని నీకిచ్చాడు."

"అయ్యో! ఇవాళ దీనికేమైంది! ... ఒసేయ్! వనజా! అలా మాట్లాడకే. మాకు భయమేస్తోంది!' బ్రతిమాలుతూ అంది సరయు

"ష్! నన్నాపకు! పూర్తిగా చెప్పనీ! ... అలా అలా . ఆ ప్రేమ మూడు



కరిగిన శిల

పువ్వులూ ఆరు కాయలుగా వర్ధిల్లు చెయాలన్న సదుద్దేశంతోనే ఆ వుద్యోగం నీకిచ్చి, రాధ చెంతకి చేరిన మాధవునిలా నీకు దగ్గరై ... ఇలా . . ఇంకా దగ్గరై, మరింత దగ్గరై ఆ యొక్క హృదయ కుసుమాన్ని ..."

"అయ్య బాబోయ్! ... కొంప మునిగిందిరా దేవుడా! దీనికి ప్రేమ జబ్బు పట్టింది." సోకాలు మొదలుపెట్టింది కల్పన.

"ఇది ప్రేమ జబ్బు కాదే నా తల్లీ! ఇది కచ్చితంగా గాలి చేష్టే! ... మోపెడు వేప మండలు, వంద నిమ్మకాయలూ తెప్పించండ్రా బాబూ!" అందుకుంది సరయు.

"అయ్యో! అదైతే మరీ కష్టంరా భగవంతుడా! అందుకే ఒంటరిగా చింత తోపు కెళ్ళద్దే అని నెత్తీ నోరూ కొట్టుకుని చెప్పాను వింటా ఈ మహాతల్లి! .. ఓ ఏడుకొండలవాడా! వెంకటరమణా! దీనికి జబ్బు తగ్గించు నాయనా! దాని తల నీలాలు ఇచ్చుకుంటుంది!" చిదేస్తూ దీర్ఘాలు తీసింది కల్పన.

"ఛస్! దీని బొంద! ప్రేమజబ్బూ కాదు, గాలి చేష్టా కాదు! పైత్యం! ... ప్రేమ పైత్యం! . ఓ బిందెడు చన్నీళ్ళు నెత్తిన గుమ్మరిస్తే .. ఆ పైత్యం కాస్తా ఎగిరి చక్కా పోతుంది!"

"అమ్మా ప్రేమ పక్షీ! ఇలా ప్రేమ ప్రేమ అంటూ మా ప్రాణాలు తియ్యక పోతే ఆ చెప్పేదేదో డైరెక్ట్‌గా మీ వాళ్ళకే చెప్పి చావకూడదూ . అంత ధైర్యం లేకపోతే ఓ మంచి రోజు చూసుకుని మా బృందాన్ని వెంటేసుకుని ఏ గుళ్ళోనో ఆ పెళ్ళి కాస్తా అయిందనిపించేసి, రెండు దండలు వేసుకుని, నాలుగక్షింతలు చేత పట్టుకుని మీ ఇంటికెళ్ళి, అమాంతం మీ వాళ్ళ కాళ్ళ మీద పడిపోయి -

"అమ్మా నాన్నా దీవించండి" అనెయ్యకూడదా" అంటూ ముక్కు చివాట్లు పెట్టింది వాసంతి.


"అది కాదే" అంటూ ఏదో చెప్పబోతున్న వనజ నోరు నొక్కేశారంతా.

"పోనీలే సరయూ! ఎలా వస్తేనేం నీకు వుద్యోగం వచ్చింది. ఇంక ఆ ఇంటర్వ్యూ గురించి ఆలోచించకు. అంతగా ఆ యువరాజు లాంటి వాడు ఎవరైనా నిజంగా వుండి నిన్ను వరిస్తే అప్పటి సంగతి చూసుకోవచ్చు." అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు వాసంతి, కల్పనా కూడా. ఆ తరువాత ఓ హోటల్‌కి తీసికెళ్ళి స్నేహితులకి స్వీట్స్ పెట్టించింది సరయు.

* * * * *

సరయు డ్యూటీలో జాయినయింది. రోజులు ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా గడిచిపోతున్నాయి.

మొదటి నెల జీతంలో తల్లికో చీరా, జాకెట్, ఫ్రెండ్స్‌కి స్వీట్స్ తెచ్చింది సరయు.



ఆఫీసులో వున్నప్పుడు వుత్సాహంగా పనిచేసుకుంటున్నా తను ఉద్యోగం గురించి ఆలోచించడం మానలేదు ఆ రోజు ఇంటర్వ్యూ చేసిన వారిలో ఎవరైనా కనిపిస్తారేమో అని ఆశగా చూసింది సరయూ. కానీ మళ్ళీ ఆ నలుగురిలో ఏ ఒక్కరూ కనిపించలేదు.

అప్పుడప్పుడు వనజ మాటలు గుర్తొచ్చి ఆమె కన్నె మనసు మధురంగా అయిపోయేది. అప్రయత్నంగా ఆ వ్యక్తి కోసం ఆమె కళ్ళు వెతికేవి. కానీ ఏ రాకుమారుడూ ఆమె కోసం రానూ లేదు, ప్రేమించానని చెప్పనూ లేదు.

క్షణం నిస్పృహ చెందేది. వెంటనే తన ఆలోచనలకి తనే నవ్వుకునేది సరయు.

ఆమెకి జాబ్ వచ్చాక తల్లి చేత మిషన్ కుట్టడం మాన్పించింది అతి బలవంతంగా.

* * * * *

వాసంతి, వనజ, కల్పనల పెళ్ళిళ్ళు అనుకున్న విధంగానే జరిగిపోయాయి.

వాసంతి, కల్పనలు వేరే వూళ్ళు వెళ్ళిపోవాలి కాపురాలకి. వనజ అత్తవారిల్లు వూళ్ళోనే అయినా సరయు వాళ్ళింటికి చాలా దూరం

రెండు మూడు రోజులకి వాసంతి వాళ్ళు కాపురానికి వెళ్ళిపోతారనగా అందరూ సరయు వాళ్ళింట్లో సమావేశం అయ్యారు. అయితే ఎవరి ముఖాల్లోనూ వుత్సాహం కనిపించడంలేదు. అందరి మనస్సుల్లోనూ దిగులు గూడుకట్టుకుంది.

"ఇంక ఎవరి సంసారాలు వాళ్ళవి! ఇల్లు సంసారం, బరువు బాధ్యతలు! భర్త పిల్లలు! ఓహ్! ఇంక అన్నీ బంధాలే!

అయినా ఆ భవిష్యత్తునే అందంగా, ఆనందంగా వూహించుకుంటాం. ఆప్యాయంగా ఆహ్వానిస్తాం! ఆ రోజు కోసమే తియ్యని కలలు కంటాం. ఆ జీవితం కోసమే పరుగులు పెడతాం! అదే సృష్టిలోని వింత!"

అందరి మనస్సుల్లోనూ ఇలాంటి భావాలే మెదులుతున్నాయి

"మీరంతా పెళ్ళిళ్ళు చేసుకుని వెళ్ళిపోతున్నారు! ... ఇంక సరూ ఒక్కతే ఒంటరిగా మిగిలిపోయింది!" బాధగా అంది శాంతమ్మ.

ఆమె గొంతులో తన అసమర్థత కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. అది గమనించారు అందరూ. మనసు బాధతో మూలుగుతున్నా పైకి తెలిగ్గానవ్వేశారు.

"దీనికేవిఁటాంటి! బంగారు బొమ్మ! మీరలా చూస్తూనే వుండండి! ... త్వరలో ఓ అందాల రాకుమారుడు, అంతకన్న అందమైన పంచకల్యాణినెక్కి ఓ వరమాల చేత పట్టుకుని సరాసరి దీని దగ్గరకొచ్చి అలా వరమాల మెళ్ళో వేసి ఇలా ఎత్తికెళ్ళి పోతాడు!" అంటూ రెండు చేతులతోనూ సరయుని ఎత్తేసింది కల్పన.

సరయు కంగారుగా అరిచింది.

"ఛస్! అరవకు! నిజంగా రాకుమారుడు ఎత్తికెళ్ళేటప్పుడు కూడా ఇలాగే అరుస్తావా?" విసుక్కుంటూ సరయుని ధబ్‌మని కింద పడేసింది కల్పన

"అబ్బ! నడుం విరగ్గొట్టేశావ్ కదే రాక్షసి!" తిట్టిపోసింది సరయు.

"అదిగో! ఆ బేలతనమే వద్దంటాను. అంతటి యువరాజు స్వయంగా నిన్ను వరించడానికొస్తే ..."

"యువరాజులు కొందరు స్వయంగా వరించక, వరించడానిక్కూడా నౌకర్లని పెట్టుకుంటారా కల్పనా?" అమాయకంగా అడిగింది వనజ.

"ఇదిగో . నువ్వు అన్నింటికీ అడ్డు రాకు! ఇప్పుడు పెళ్ళి కావల్సింది సరయుకి. అందుకే నువ్వు కాస్సేపు నీ నోరు మూసుక్కూర్చో!" గద్దించింది కల్పన.

"ఓ కె! ఓ కె!." చూపుడు వేలు నోటి మీద పెట్టుకుంది వనజ.

"ఆఁ! ఇప్పుడు చెప్పు! ... ఆ రాకుమారుడొచ్చి నిన్ను అలా ఎత్తి గుర్రం మీద కూర్చోపెట్టుకుంటాడు. అప్పుడు కూడా ఇలాగే అరుస్తావా?" సరయుకేసి చూస్తూ అంది కల్పన.

"ఊఁహూఁ అరవను!" బుద్ధిగా అంది సరయు.

"దట్స్ గుడ్! అలా వుండాలి! అయితే జాగ్రత్తగా విను. ఆ రాకుమారుడు నిన్ను పంచకల్యాణి ఎక్కించుకోగానే నువ్వు రెండు చేతులూ అతని మెడకి పెనవేసి ఎద మీదికి ఇలా ఒదిగిపోవాలి. అప్పుడా రాకుమారుడు నీ సన్నని నడుం చుట్టూ రెండు చేతులూ పెనవేసి ..."

"అమ్మో! చేతిలో ని కళ్ళెమో?" భయంగా చూసింది సరయు

"వెధవ కళ్ళెం! వదిలెయ్యడమే' ప్రేమకన్నా ఆ కళ్ళెం గొప్పదా ఏవిఁటి" తేలిగ్గాఅనేసింది కల్పన.

"కళ్ళెం వదిలెయ్యగానే ఆ గుర్రం .. అదే ... మన పంచకళ్యాణి వుత్సాహంగా వెనక్కాళ్ళ మీద లేచి, అంతకన్నా వుత్సాహంగా సకిలించడం, ఆఫై ఆ రాకుమారుడు, మన సరయు పక్కనే వున్న ముళ్ళ కంచెలో పడ్డం. ఆ రాకుమారుడు నడ్డి విరగడం, మన హిరోయిన్ ముక్కు అప్పచ్చి అవడం, ఇంక ఆ తర్వాత ఇద్దరూ చేతులు, చేతులు కలుపుకుని-

"ఎంత ఘాటు ప్రేమయో" అంటూ పరుగెత్తడానికి వీల్లేక అలా కూలబడే ఆ డ్యూయెట్ కాస్తా పాడెయ్యడంతో మంగళం అయిపోతుంది అంతేనా?" అంది వాసంతి అభినయిస్తూ.

అంతా నవ్వేశారు. శాంతమ్మ మనసు కూడా తాత్కాలికంగా తేరుకుంది.

ఆ రోజంతా హాయిగా గడిపేసి, కన్నీటితో మసగబారిన కళ్ళతో నే వీడ్కోలు తీసుకుని ఎవరిళ్ళకి వారు వెళ్ళిపోయారు.

తర్వాత వారి వారి అత్తవారిళ్ళకి వెళ్ళిపోయారు.

* * * * *

శాంతమ్మ ఆరోగ్యం నానాటికి క్షీణించిపోవడంతో బలవంతంగా తల్లిని డాక్టర్‌కి చూపించింది సరయు. డాక్టర్ ఆమెని పరీక్షించి చెప్పిన విషయం విని భయంతో ఒణికిపోయింది.

డాక్టర్ సరయుని ఒంటరిగా తీసుకెళ్ళి ఆమె గుండె ఎంత ఎన్లార్జయిందో, ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో అన్నీ వివరంగా చెప్పాడు.

ఆ రోజునుంచి తల్లిని అస్సలు మిషన్ జోలికి పోనివ్వటమే లేదు సరయు. ఇంటి పనులు కూడా చాలా వరకు తనే చేసుకుంటోంది. తనకున్న ఒకే ఒక ఆధారమైన తల్లిని నాలుక్కాలాలపాటు కాపాడమని వెయ్యి దేవుళ్ళకి మొక్కుకుంది.

ఆ రోజు సరయు ఆఫీసు నుంచి వచ్చేసరికి చాలా పొద్దు పోయింది. తల్లి కంగారు పడుతోందేమో అని చక చకా లోపలికి రాబోతున్న సరయు పక్క వాటాలోంచి ఓ స్త్రీ గొంతు వినిపించి టక్కున ఆగిపోయింది.

రమణ గది తలుపులువేసి వున్నాయి. కిటికీ తలుపులు కూడా కాస్త వేసున్నాయి. రమణ, ఓ స్త్రీ ఏదో గుసగుసగా మాట్లాడుకుంటున్నట్లు అస్పష్టంగా వినిపిస్తోంది.

సరయు కనుబొమలు ముడివడ్డాయి.

క్షణం మౌనంగా వుండి లోపలికొచ్చేసింది.

"ఏవిఁటమ్మా! ఇంతాలస్యం అయిందేం?" కూతురికి కాఫీ అందిస్తూ అడిగింది శాంతమ్మ.

"ఆఫీసులో కాస్త పని వుండిపోయిందమ్మా!" క్లుప్తంగా అంది సరయు. తల్లి ప్రశ్నలకి పరధ్యానంగా జవాబు చెప్తోంది . ఆమె పరధ్యాసంతా రమణ గదిలో వున్న స్త్రీమీదుంది.

కాఫీ తాగేసి హాల్లో కూర్చుంది సరయు. అక్కడ కూర్చుంటే ... రమణ ఇంట్లోంచి బైటికొస్తున్నవాళ్ళు కిటికీలోంచి స్పష్టంగా కనిపిస్తారు.

దాదాపు గంట తర్వాత రమణ గది తలుపులు తెరచుకున్నాయి

కుతూహలంగా చూసింది సరయు.

రమణ, ఓ యువతి బైటికొచ్చారు. ఆ యువతికి దాదాపు ఇరవై ఏళ్ళుండవచ్చు అందంగా, ఆకర్షణీయంగా వుంది రమణ మాత్రం మామూలుగానే తాగుబోతులాగే వున్నాడు

అతను గదికి తాళం వేసి, ఆమెని వెంటబెట్టుకుని తూలుకుంటూ వెళ్ళిపోయాడు. ఆమె మాత్రం పైట చెంగు తలమీదుగా కప్పుకుని తలవంచుకుని అతన్ననుసరించింది.

"ఛ! ఛ!" అసహ్యంచుకుంది సరయు

ఆ రోజు రమణకి జ్వరం వచ్చినప్పుడు తల్లికీ, తనకి జరిగిన సంభాషణలో తల్లి మనసు గాయపడిందని గ్రహించిన సరయు ఆ రోజు నించి రమణ గురించి తల్లితో మాట్లాడ్డంలేదు. కాని ఈ రోజు ఆ యువతిని, అతన్ని చూశాక మౌనంగా వుండలేకపోయింది. అందుకే మెల్లగా తల్లి దగ్గరికి వచ్చింది

కరిగిన శిల

అమ్మా! అంది మెల్లగా

ఏమ్మా! భోంచేద్దామా ' ఆప్యాయంగా అంది శాంతమ్మ

ఊహు! ఓ గంటాగి తిందాం' అంది మెల్లగా కూతురు తనకేదో చెప్పాలనుకుని వెనకాడుతోందని గ్రహించిన శాంతమ్మ -

ఏవిటమ్మా? అంది చిన్నగానవ్వుతూ

నేనో మాట చెప్తాను వింటావా?' నేల చూపులు చూస్తూ అంది సరయు

"ఎందుకు విన్ను?

ముందా రమణను ఇల్లు కాళీ చెయ్యమను!"

ఎందుకు?" తృళ్ళిపడింది శాంతమ్మ

ఎందుకేవిటమ్మా! మనకి తెలియకుండా ఈ ఇంట్లో చాలా విషయాలు జరుగుతున్నాయి!" కోపంతో ఆమె గొంతు ఒణికింది

అర్ధమయ్యేలా చెప్పమ్మా!

ఎలా చెప్తే అర్ధం అవుతుందమ్మా నీకు! అతను ఇంటికి ఆడపిల్లల్ని తెచ్చుకుని

ఛ! ఛ! అతనలాంటివాడు కాదు!' గభాల్న అంది శాంతమ్మ

అవును! నీకందరూ మంచివాళ్ళలాగే కనిపిస్తారు అందుకే నీ అలుసు తీసుకుని అతగాడు తాగి రావడమే గాక ఇంటికి ఆడపిల్లల్ని తెచ్చుకుని తలుపులు మూసుకుని ఛ! ఛ! '

ఛ అతను ఆడపిల్లల్ని తెచ్చుకోవడమేవిటి! ఏదో పనుండి వచ్చుంటారు!"

పనుండి వచ్చిన వాళ్ళు తలుపులు మూసుకోవడం ఎందుకు, గుసగుసలాడ్డం ఎందుకు? సీరియస్‌గా అంది సరయు.

నీకెలా తెలిసింది?

నా కంటితో చూశాను! "

క్షణం ఆలోచనలో పడింది శాంతమ్మ

'అతన్ని పొమ్మంటావ్‌గా?"తల్లి మౌనం కాస్త ధైర్యాన్నిచ్చింది సరయుకి

ఎలా చెప్పనమ్మా!" ఏదో ఆలోచిస్తూ అంది శాంతమ్మ

ఇంకా ఎలా చెప్పనంటావేవిటమ్మా! అసలిలాటి తాగుబోతు వెధవలకి ఇల్లు ఇవ్వడమే తప్పు! అలాటిది

ఆమె మాట పూర్తికాలేదు -

సరయూ! అరిచినట్లు అంది శాంతమ్మ

బిత్తరపోయింది సరయు

సభ్యత మరిచి మాట్లాడ్డం ఎప్పట్నుంచి అలవాటయింది నీకు?" కఠినంగా అంది శాంతమ్మ

"సారి అమ్మా!' సరయు కళ్ళలో నీళ్ళు నిండాయి శాంతమ్మ క్షణం మౌనంగా వుండి -

"ఒక్కటడుగుతాను చెప్తావా సరయూ!" అంది.

"ఏవిటి?" అన్నట్లు చూసింది సరయు కళ్ళు తుడుచుకుంటూ.

"అతనికి ఇల్లు అద్దెకి ఇచ్చినంత మాత్రాన వాళ్ళింటికి ఎవరూ రాకూడదనే హక్కు మనకుందంటావా?" శాంతంగానే అంది శాంతమ్మ.

"అలా అని కాదమ్మా! ఇల్లన్న తరవాత రాకపోకలు వుండకూడదని నేను మాత్రం ఎలా అంటాను? కానీ అతనలా కాదు. ఎప్పుడూ మైకంలో నే వుంటాడు దానికితోడు ఇంతకు ముందో అమ్మాయిని తీసుకొచ్చాడు.' అంటూ అంతా వివరంగా చెప్పి -

"ఇది నీకు మాత్రం బావుందా చెప్పు!" ఆవేదనగా అంది సరయు.

శాంతమ్మ ఆలోచనలో పడింది.

"అలా చేశాడా?" అంది కాస్సేపు తర్వాత.

'నేను అబద్ధం చెప్తానా?"

'క్షమించండి!" గంభీర స్వరానికి తృళ్ళిపడి చూశారు తల్లీ కూతుళ్ళు

గుమ్మం ఎదురుగా రమణ!

అతన్ని చూసిన సరయు ముఖం తెల్లగా పాలిపోయింది

'మీరు .. వెళ్ళలేదూ?' అంది గొణిగినట్లు.

"వెళ్లాను కానీ మీకో మాట చెప్పాలని తిరిగివచ్చాను.' మెల్లగానే అన్నాడు తను కూడా

"ఏవిటి నాయనా?" తేరుకుని అంది శాంతమ్మ

నేను వూరెళుతున్నాను. రావడానికి రెండు మూడు రోజులు పట్టచ్చు ఈ తాళాలుంచండి!" అంటూ ఆవిడకి తాళం చెవులందించాడు రమణ.

అతని ముఖంలో ఎలాంటిభావంలేదు.


"ఇంత రాత్రప్పుడా? .. ఇంటి దగ్గర అంతా బావున్నారా" ఆదుర్దాగా అడిగింది శాంతమ్మ.


"ఆ! అంతా బానే వున్నారు.! వస్తానండీ!" అంటూ మరో మాటకు అవకాశం ఇవ్వకుండానే వెళ్ళిపోయాడతను.

తను అన్న మాటలన్నీ అతను విన్నాడని గ్రహించిన సరయు గిల్టీగా ఫీలయింది

'ఛ! అతనెలాంటి వాడైతే తనకెందుకు! అతన్ని అంత అసభ్యంగా, దురుసుగా మాట్లాడ్డానికి తనకేం అధికారం వుంది? . తన మాటలు విన్న అతను తననెలా వూహించుకుని వుంటాడు?' అనుకుని తెగ బాధపడిపోయింది.

(ఇంకా ఉంది)





వెలువడింది.... నేడే 1-15 నవంబరు

వెల: రు 2.50

కలువబాల

కొత్త సీరియల్ ప్రారంభం

సమాజం మారాలి



జానుతో ముద్దాయి రాధ నిల్చుని ఉంది. నిండుగా భుజాల చుట్టూ పైటకొంగు కప్పుకొని, రోషారుణ దృక్కులతో చూస్తోంది. ఆమె మనసులో బడబానలం ప్రజ్వలవుతున్నా, గంభీరంగా ఉండడానికి ప్రయత్ని



—ముఖచిత్రం : చైతన్య కంభాలు పూరిస్తున్న నవీన యువతి.

వెండి తెరకు మరో, "ముగ్గురు" తారలు!

ఆంధ్ర సంగీత విద్వాంసురాలి పరిచయం

అందానికి చిట్కాలు


★ తలలో 'చుండ్రు' ఎక్కువగా ఉన్న వారికి– చాల సులభమైన మార్గం. రెండు స్పూన్ల మెంతులు– ముందు రోజు రాత్రి – చివ... పోసి నాన

నవలిక : సరసమాడే వేళ

(కథలు)
మగబుద్ధి
జన్మనిచ్చిన అమ్మ
అమ్మమాట

పిల్లల కోసం పొ(ఫ్టీ)ట్లు

...వేసిదారనుకోండి అది నేల మీద పడిపోతే యీ అమ్మాయి అలాగే ...తూ ముందుకు పోయి ... నాన్నని తన నాలికతో తీసుకుంటుంది.



నటి విజయమిత్రా మీద కిరసనాయిలు పోసి నిప్పంటించిన దర్శకుడు కాంత్"



యింటికి వెళ్ళేసరికి ఆమె కాలిపోతూ వున్నదని– రక్షించే ప్రయత్నంలో తన చేతులు కా(లి)తున్నానని అనా...

యిద్దరికే తెలియాలి నా...టున్న "యిలు...

వ్యక్తిగతం



కుమారి రజనీ శేఖరి (25) ఈ ఏడాది నిర్వహించిన ఐ.ఎ ఎస్ పరీక్షలో ప్రప్రథమరాలిగా ఉత్తీర్ణులైనారు ఈమె మొట్టమొదట 1983లో ఐ ఎ ఎస్ కి వెళ్లారు, కానీ ఇండియన్ రెవెన్యూ సర్వీస్‌కి ఎన్నికై అందులో చేరారు 1984లో రెండవసారి ఈ పరీక్షకి వెళ్లి ఇండియన్ పోలీస్ సర్వీస్‌కి ఎన్నికైనారు కానీ అందులో చేరలేదు మూడవసారి తాను అనుకున్నది సాధించటమేకాక, పరీక్షకి వెళ్లిన అందరిలో ప్రధమురాలిగా వచ్చారు పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఐ ఎ ఎస్ అధికారిగా పని చేయాలని ఉన్నదని ఆమె అన్నారు పంజాబ్ రజని స్వరాష్ట్రం అయితే హిమాచల్ ప్రదేశ్ అంటే ఇష్టం ఈమె ప్రాథమిక విద్యాభ్యాసాన్ని డెహరాడూన్‌లో చేసారు చండీఘర్‌లోని పంజాబ్ విశ్వ విద్యాలయం నుంచి డిగ్రీ తీసుకున్నారు అక్కడి నుంచే మనస్తత్వ శాస్త్రంలో ఎం ఎ చేస్తున్నప్పుడే ఈమెకి ఐ ఎ ఎస్ అధికారి కావాలన్న కోరిక కలిగిందట మహిళాభ్యుదయానికి పాటుపడతామన్నారు ఈమె నిరక్షరాస్యతని తొలగించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అదే అతి ముఖ్యమైన సమస్య అని ఈమె అభిప్రాయం అవినీతికి క్రింది తరగతి సిబ్బందిని నిందించి ప్రయోజనం లేదంటారీమె ఇండియన్ ఫారిన్‌సర్వీస్‌లో చేరటం తమకి ఇష్టంలేదని, కొత్త దేశంలో, కొత్త వారి మధ్య ఒంటరిగా ఉండేకన్నా స్వదేశంలో స్వంత మనుషుల మధ్య ఉండి వారి సమస్యలని తెలుసుకుంటూ వారికి సేవ చేయటంలోనే తమకి ఆనందం ఉంటుందని అన్నారామె ☐



శ్రీ కుర్ట్ వాల్డ్ హెయిమ్ ఆస్ట్రియా అధ్యక్షుడిగా ఎన్నికైనారు గతంలో ఈయన ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు కానీ అప్పుడు ఆయనపై ఆరోపణ లేవీ ప్రత్యేకంగా లేవనే చెప్పాలి ఈయన ఆస్ట్రియా అధ్యక్ష పదవికి పోటీ చేస్తారని తెలియగానే యూదు సంస్థలు కొన్ని ఆయనపై వ్యతిరేక ప్రచారాన్ని లేవదీసాయి హిట్లర్ నాజీ ఉద్యమంలో ఆయన పాత్ర కూడా ఉన్నదన్న ఆరోపణలు వినిపించాయి. తరచి చూస్తే ఈయనకి నాజీలతో పెద్దగా సంబంధాలు లేనట్లే ఉన్నదంటున్నారు

ఆస్ట్రియా ప్రజలు తమ దేశానికి చెందిన ప్రముఖులలో ఒకరిని బయటివారు దూషించటం మొదలు పెట్టేసరికి సానుభూతితో ఆయనకి వోటు వేసారని చాలా మంది అనుకుంటున్నారు ☐

వారఫలం

11-7-1986 శుక్రవారం నుండి 17-7-1986 గురువారం వరకు

★ **మేషం** :మి రాశికి గ్రహమండలాన అనుకూలమైన మార్పులు వచ్చాయి 'గురుగ్రహం' అనుకూలుడు, ధనదాయకుడు, లాబప్రదాయకుడు ఖర్చు కన్నా, రాబడియే అదికంగా కనిపిస్తుంది వద్దన్నా డబ్బు చేరుతుంది స్త్రీలకు వృత్తి యందు వృద్ధి, స్వల్పాదాయం

★ **వృషభం** :శుభ ఘడియలు సంప్రాప్తమయినవని ఆనందం రాజకియంగా అనుకూలం విద్యా విషయమందు కూడ అనుకూలమే, నాట్య నాటక, సంగిత కోవిదులకు, సంతోషదాయకమైన సమయం గ్రహానుకూలత గలదని గ్రహించాలి స్త్రీలకు ఆనందోత్సాహాలు, శుభకార్య తత్పరతకు అవకాశం

★ **మిధునం** :సహజ చాకచక్యం వలన, తెలివితేటల వలన, ఓర్మితో వ్యవహారాలు చక్కదిద్దుకొనుట వలన, ఒకానొక ఆపద నుండి తప్పించుకొగలుగుతారు వ్యాపార విస్తరణకు యత్నించి సానుకూలం చేసికోగలుగుతారు స్త్రీలకు ఎంతో కాలంగా కలలుగంటున్న శుబకార్యం సమకూడి వారం ఆనందదాయకమవుతుంది

★ **కర్కాటకం:** వ్యాపారం బాగా సాగిపోతుందని చెప్ప వీలులేదు ఒకవేళ కొందరు అధికారుల ఆగ్రహానికి గురి కాగలరు పొరపాటునకు శిక్షానుభవమే, ప్రాయశ్చిత్తం నూతన మిత్రులు చాపునకు రాగలరు నైసర్గిక ప్రతిభ రాణించగలదు స్త్రీలకు క్రయవిక్రయ మందు లాభదాయకం, ఉద్యోగ రిత్యా స్వల్పాదాయం

★ **సింహం** :అనవసరంగా అందని పూని పండ్లకై ప్రాకులాట మానుకోవాలి 'ఎవరిననీ ఏమి ప్రయోజనం?' కాలం వ్యతిరేకం, గ్రహచారం అనుకూలం కానపుడు ఏ వ్యవహారంలో కూడా సత్ఫలితం లభించదు స్త్రీలకు · ఉద్యోగ మందు మాట తినకుండా, అధికారుల ఆగ్రహానికి గురి కాకుండా తప్పించుకోవాలి

★ **కన్య** :'ఎంతో మంచివారం. ఆదాయం చేకూరింది, అభిమానుల ఆదరణ లభ్యమయింది ధనవంతుల ఆదరణ లభించింది, ఒకవేళ వ్యాపారం చేసే లాగైతే, మంచి ఆదాయం లభ్యమయింది' అని అనిపించక తప్పదు. స్త్రీలకు నగలు సేకరించుకొనుటకు, నూతన వస్త్రాలు సేకరించుకొనుటకు అనువైన వారంగా గుర్తించండి

★ **తుల** :అనుకూలత, ఆదాయం, ఉత్సాహం, ప్రజాజీవితాన పలుకుబడి, చెప్పదగిన అంశాలు గ్రహానుకూల్యత గల వారంగాన మికు బాగా ప్రశాంతత చిక్కుతుంది మి చర్యలను, ప్రగతిని గమనించే వారు లేకపోలేదు స్త్రీలకు కొంత ఉత్సాహజనకమైన వారమే

★ **వృశ్చికం** :ముందు వెనుకలకు పోవటం, పోరాటానికి దిగటం ప్రతి విషయాన చెప్పక తప్పదు స్థితి యందు పెంపు చేకూరుటలో ఆక్షేపణ లేదు విద్యా విషయమందు పెంపు చేకూరుటకు ఎలాంటి అడ్డంకులు లేవు ప్రయత్న లోపం చేయకండి స్త్రీలకు రాజకియంగా మేలు లేదు, వృత్తి యందు బాధ్యతాయుతంగా మెలగాలి

★ **ధనుస్సు** :నూతన మిత్ర సంపద పెరుగుతుంది విరోధి వర్గం తలవంచక తప్పదు వ్యాపారం చేసేలాగైతే ఎంతో జాగరూకత అవసరం తిరిగి తిరిగి పాత బాకీలు రాబట్టుకోగలుగుతారు అది శుభ సూచకమేగా' స్త్రీలకు శుభ నిమిత్తం విపరీతంగా వ్యయం చేయవలసిన సమయం

★ **మకరం** :బాగా గుర్తించుకోండి వారం రోజులు లాభదాయకమే వ్యవహార రీత్యా విజయమే 'శని, గురు' గ్రహాల ఆశీస్సులు అందుకోబోవుచున్నారు అమృత ఘడియ కొరకు వేచి యుండాలి అంతే' స్త్రీలకు నూతన వ్యవహారాలందు చొరవ ఏర్పడటం విశేషం.

★ **కుంభం** :వ్యాపారం ఒడిదుడుకులతో సాగుతుంది చాల మందికి ఆరోగ్యం బాగుండదు ఔషధ సేవ, కొందరకు 'ఆపరేషన్' తప్పదనిపిస్తుంది ఉద్యోగ సంబంధంగా చేసిన యత్నాలు కలసి రాకపోవటం గమనిస్తారు వేదనపడి ప్రయోజనం లేదు స్త్రీలకు . ఆశాజనకమైన వారం స్వల్పాదాయం

★ **మీనం** :ఎంత మంచివారికైనా, ఎంతటి మంచి పనులు చేస్తున్నా కాని వారి వర్గం ఒకటి ఉండనే ఉంటుంది విమర్శించే వారు ఉండనే ఉంటారు. అప్పుడు గాని నిజయతి ప్రకాశింపదు కొందరకు ఏదో కారణంగా ఆగిన వాహన కొనుగోలు, ఈ వారం సానుకూలం కాగలదు స్త్రీలకు ఒకటి రెండు వ్యవహారాలలో, లేక ఉద్యోగమందో కొంత ప్రగతి కనిపిస్తుంది, గమనించాలి

—విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

జలజలమని రాలే ఆ కన్నీళ్లలో...

డాక్టర్ సమ్మనూరు రమేష్ బాబు

"నేనందించే దొకటే నా మనసొకటే
ఎప్పుడో అందుకున్నావు కదటే
శ్వాస వీడినా నీ ధ్యాస తప్పదు
మరు భూమి చేరినా నీవు మరవుకురావు"

కళ్లలో నీళ్లు తిరిగాయి డాక్టర్ మనోరమకి!

"మరణము పిదప ఏమున్ననేమి
నీ స్మరణయే నాతో రానున్నది
జన్మంటూ నాకొకటుంటే
నీ జపమే చేసుకొంటూ వస్తాను"

గుండె బరువెక్కి పోయింది. దుఃఖం భరించ లేకుంది.

"కాదనబోకు కాల రాయకు
కసాయి హృదయంతో తీసిపారేయకు
కాలాన్ని మరచి కళ్లంతా తెరచి
కాచుకొని ఉంటాను నీ తీయని మాట కొరకు"

"నో! నో!!" అంటూ వెక్కివెక్కి ఏడుస్తోంది మనోరమ.

ప్రభు చివరిసారిగా రాసిన ఉత్తరం ఆమెకింకా బాగాగుర్తుంది.

"మనూ!

ఎందుకో ఏమో చెప్పలేను కాని నీపైన నే పెంచుకొన్న అనురాగం, ఆత్మీయత, అనుబంధం అనంతంగా ఎదిగి పోతోంది. ఎదిగిపోతూనే ఉంది . ఉంటుంది!

నాశరీరంలో ని ప్రతి అణువులో నూ కనిపించేవి శత సహస్రా క్షౌహిణీలలో నీ రూప సౌందర్యరేఖలే! ప్రతి కదలికలోనూ వినిపించేవి నీ మధుర భాష్యాల విచ్చుకున్న తొలి గులాబీ రేకులే!

మరచి పోలేను. నా మనసును చంపుకోలేను. నన్ను కాదన్నావు. నాతో కలిసి జీవితాన్ని పంచుకోలేనన్నావు.

నేనంటే ఇష్టం లేని నిన్ను బలవంత పెట్టడం నా వ్యక్తిత్వాన్ని కించపరచుకోవడమే. నాపైన జాలిపడి నన్ను పెళ్లి చేసుకొనేందుకు నీవు సిద్ధమైనా నేను మాత్రం ఒప్పుకోలేను.

ప్రేమ అనిర్వచనీయము. అందుకే దాన్ని గురించి నేనెప్పుడూ ఏమి చెప్పను. అయితే నీకు మాత్రం ఒక



విషయం చెబుతున్నాను ప్రేమ ఎంత గొప్పదైనా ఆత్మాభిమానం కన్నా గొప్పది కాదు అభిమానాన్ని సైతం చంపుకొని ప్రేమభిక్షపెట్టమని అడిగేన్నాయికి నా హృదయం దిగజారదు నా శవమైనా ఆ స్థితికి తల ఒగ్గదు.

ప్రేమను ప్రేమగానే ప్రేమిస్తాను కాని అభిమానాన్ని త్యజించి అయినా ప్రేమించేంతటి ప్రేమ పిపాసిని కానునేను ప్రేమ ఆరాధిస్తాను కాని అభ్యర్ధించను ప్రేమికుణ్ణే కాని ప్రేమ భిక్షకుణ్ణి కాను

ఇక నిన్నెప్పుడూ కలిసేందుకు ప్రయత్నించను బహుశా నా యీ నిర్ణయం నీకు సంతోషాన్ని కలిగించవచ్చు. అయినా ఇది నా ఆత్మ నిర్దేశాను సారం నేను తీసుకొన్న నిర్ణయం మాత్రమే!ఒకరికోసం కాదు!'

నా ఆశలు, ఆశయాలూ నాలోనే ఉండనీ! నా కలలు , కల్పనలూ నాలోనే దాగనీ! నే పెంచుకొన్న ఊహలు , నే చిత్రించుకొన్న రూపాలు – అన్నీ నాలోనే కలిసిపోనీ!

నా దొక్క కోరిక మాత్రమే!

నాకేమైనా జరిగితే అంటే నేను ఈ లోకాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోతే ఎవరేడ్చినా, ఎందరేడ్చినా నేను. అఫ్‌కోర్స్ నా ఆత్మ పెద్దగా బాధ పడదు కాని నీ కళ్ళ నుండి రాలే ప్రతి కన్నీటి చుక్కకూ ఈ ఆత్మ ఘోషిస్తుంది

నీ కంటి తడిని చూచి భరించే శక్తి ఈ ఆత్మకు లేదు అందుకే దయచేసి నా కోసం మాత్రం ఎప్పుడూ ఏడవకు!

మరో మాట!

మానసికంగా నేను పేదవాడిని కావచ్చు

నాలో ఉన్న మంచితనం, మానవత్వం, మమకారం– అందుకు కారణాలయితే అది నా తప్పుకాదు హద్దులు ఏర్పరచుకుంటే అది మంచితనం కాదు. అవధులంటూ రూపొందించుకుంటే అందులో మానవత్వం కానరాదు నీ నా తరతమ వాదాలంటూ పెంపొందించుకొంటే అందులో మమకారం నివసించదు అయినా మమతన్నది లేనివాడు మనిషి కాడని, మనుగడకు అనర్హుడని నీకు మాత్రం తెలీదా? ఏ విషయంలోనైనా సరే 'ఎక్స్‌ట్రీమ్ ఎండ్స్' వనికి రావన్నావు కాని నేనెందుకో దాన్ని వదల్లేకపోయాను నీవు నన్నో 'ఎక్సెప్షన్' అన్నావు చివరికి నాకా 'ఎక్స్‌ప్రెషన్' మిగిలిపోయింది!

శారీరకంగా కూడా నేను పేదవాడినే .

బాహ్యసౌందర్యానికే ప్రేమ సామ్రాజ్యంలో పట్టం పొందే అర్హత ఉంటే నేను చేయగలిగిందేమి లేదు కుంటివాని ప్రేమ కుంటిదికాదు గుడ్డివాని ప్రేమ గుడ్డిది కాదు మూగవాని ప్రేమ మూగది కాదు. బలహీనుని ప్రేమ బలహీనమైనది కాదు గుండెలో తుళ్ళించి పొంగుకొచ్చే ఆ ప్రేమ వెల్లువ ముందు పంచ మహా సముద్రాలు కూడా నిలువలేవు. అయినా ఆత్మ సౌందర్యాన్ని గమనించక

జలజలమని రాలే ఆ కన్నీళ్ళలో ...

కేవలం వ్యక్తిని మాత్రమే పరిశీలించి, ఆ వ్యక్తి తత్వాన్ని విస్మరించి, 'ప్రేమ' అనే పదాన్ని ఈ మానవ చరిత్రలోకి తీసుకొని వచ్చి ఉంటే .

లైలా మజ్నూలు, రోమియో జూలియట్‌లు, సలీమ్ - అనార్కలీలు , దేవదాసు–పార్వతీలు, గౌతమి పుత్ర శాత కర్ణి–శ్రీలేకలు, సోహినీ–మహివాల్‌లు, షిరిన్–ఫర్హాద్‌లు వచ్చి ఉండేవారా?

అవి కల్లలైనా కళ్ళెదుట జరిగిన సత్యాలే అయినా, అవి నేర్పిన సారాంశాన్ని జీర్ణించుకో లేనంత చిన్న దానివా నీవు? ఎందుకో సరిగా అంచనా వేయలేను కాని ఏదో 'మెటీరియలిస్టిక్ బేస్' మీద నన్ను కాదన్నావు ఇష్టం లేక మాత్రం కాదు ఏదో అడొచ్చింది అడిగినా చెప్పక, నాకు సరిదిద్దుకొనే అవకాశం కూడా ఇవ్వలేదు 'లెట్ యిట్ బి' !

ఆర్థికంగా నేను పేదవాడినన్న విషయం నేను మరువను.

ప్రేమనగర్ సృష్టించిన వాడే ప్రేమికుడైతే, తాజ్‌మహల్ కట్టించిన వాడే ప్రేమకు అర్హుడైతే– నేను ప్రేమికుణ్ణి కాను దివ్య రమ్య ఆకాశ హర్మ్యాలను అందించడమే ప్రేమకు కానుకైతే, సంగీత నృత్య కళా మందిరాలను ఇవ్వడమే ప్రేమకు గుర్తైతే – నాకసలు ఆ ప్రేమే వద్దు

ఎదలోని పాదపాదలో పొదివి పొదివి దాచుకోవడం తప్ప, మదిలోని పారపారను కొసరికొసరి పంచి పెట్టడమే తప్ప నా ప్రేమకు ఇంకేమి తెలియవు!

'ఆల్‌రైట్'! ఏది ఏమైనా నా ప్రేమ నిన్ను శపించలేదు దానికా శక్తి లేదు అనుక్షణం నిన్ను ప్రేమించే ఆ ప్రేమ, నిన్ను మనసారా ఆశీర్వదిస్తుందే తప్ప నీ చెడును కోరలేదు

నా హృదయము

అంతులేని కోర్కెలు
ఆశలు, ఆశయాలు
అన్నింటికి నిలయము
చిన్నారి నా హృదయము

ఆ కోర్కెలు, ఆశలు
ఆశయాలు ఫలింప
అది ఆనందంతో
పద పడి నర్తించును

ఫలింపని తరుణాన
బాధనొంది క్రుంగదు
ఫలము నపేక్షించుచు
ధ్వనించు నుజ్వలించి

భారతి

ఒక్క క్షణం గడిచిపోతే తిరిగి రాదు నిర్ణయాలు తీసుకోవడంలో ఎంత విశిష్టతను కనబరచాలో, ఎప్పుడు తీసుకోవాలన్న విషయంలో కూడా అంతే విజ్ఞతను కనబరచాలి

ఇంతకంటే నేనెక్కువ చెప్పలేను నీ నుండి సమాధానాన్ని మాత్రం ఆశిస్తున్నాను

–ప్రభు"

–దానికి తను రాసిన ఉత్తరం ఒకే ఒక అక్షరం 'నా'!

దీర్ఘంగా నిట్టూర్చింది మనోరమ

'డాక్టరుగారు' రండి రండి! ప్రభుగారిని తీసుకెళుతున్నారు - వార్డ్ బాయ్ చెప్పి వెళ్ళిపోయాడు

కదలలేక కదలలేక కదలిపోయింది మనోరమ!

* * * *

ఆ ఊరు మొత్తం శ్మశానవాటికకు తరలివచ్చింది. ప్రభుని చివరిసారిగా చూడడానికి!

ప్రభు అంటే ఆ ఊరి వారికి కనిపించే దైవం! పెద్ద చదువు చదివినా, విదేశాలకు ఆఫర్ లొచ్చినా వెళ్ళక, ఆ పల్లెటూరిలో సామాన్యమైన జీవనాన్ని గడిపేందుకు సిద్ధపడ్డవాడు ఆ ఊరిలో పేరుకు పోయిన జాతిమత కుల వివక్షను రూపుమాపేందుకు అహోరాత్రులూ ప్రయత్నించినవాడు ప్రభు!

విద్యాగంధం లేక మూఢాచారాలతో మగ్గిపోతున్న ఆ ఊరి ప్రజలలో అక్షరజ్ఞానాన్ని కలిగించి, ఇంగిత జ్ఞానాన్ని జోడించి క్రొత్త ఉరవడిని సృష్టించడానికి అహర్నిశలూ శ్రమించినవాడు ప్రభు!

'ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్' అన్న గురజాడ ఆవేదనని తెలిపి 'గట్టి మేల్ చేసి చూపెట్టవోయ్' అంటూ ప్రజల్లో చైతన్యం తెచ్చినవాడు!

మరి అంతటి వానికి అర్ధాంతర మరణమా?

అనుకోని దారుణమా?

మానవత్వంకోసం తపించిపోయిన మహాత్ములను ఈ ప్రజలు ఎలా గుర్తించారో అలాగే ప్రభుని కూడా గుర్తించారు!

నమ్మిన ఆదర్శాల కోసం అభ్యుదయ భావాలతో ముక్కుకు సూటిగా నడిచే మనిషికి అడుగడుగునా ప్రమాదాలే! ప్రభు అజాతశత్రువు కాదు. దొంగసారాను పట్టించినందుకు గుర్తుగా, దొంగనోట్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చినందుకు కానుకగా, రాజకీయపు అరాచక దోపిడీని దగాని, కుట్రని ఎదుర్కొన్నందుకు ఫలితంగా, రహస్యంగా నడిపే సంఘవిద్రోహక కార్యకలాపాలని అరికట్టినందుకు ప్రతిఫలంగా .

ప్రభు ఆహుతైపోయాడు అన్యాయాగ్నిలో భస్మమైపోయాడు ఎవరా పని చేసింది అన్నది ప్రశ్నగానే మిగిలినా

ఎందుకా పని చేసింది అన్నది తెలియకనే తెలిసినా

ఎవరూ చెయ్యగలిగిందేమీ లేదని ఎవరికి వారే చెప్పుకొంటున్నారు

"ప్రభుత్వం తరఫున వివిధ శాఖామాత్యుల సంతాప

మీ పాపాయికి అందించండి సెరిలాక్ లాభం



ఘనపదార్థాలను తొలిసారిగా రుచి చూపిస్తూ

సుమారు 4వ నెల నుంచి మీ పాపాయికి పాలతోపాటు ఘనపదార్థాలూ కావాలి. దీన్ని సెరిలాక్ కానుకతో ప్రారంభించేందుకు ఇదే సరైన సమయం.


పోషకాహార లాభం :
సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు-ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు, క్రొవ్వుపదార్థం, విటమిన్లు, ఖనిజాలు అన్నీ ఉన్నాయి. మీ పాపాయికి ప్రత్యేక అవసరాలకు తగినట్టుగా సరైన పాళ్ళలో అన్నీ సమతూకంలో ఉన్నాయి.

రుచి లాభం :
సెరిలాక్ మంచి పోషక పదార్థాలకు, మంచి రుచిని కలిపింది. పాపాయిలకు సెరిలాక్ రుచి భలే ఇష్టం.

సమయం ఆదా లాభం :
సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార ఉన్నాయి. దాన్ని వెచ్చటి నీటిలో కలిపితే చాలు. క్షణంలో ఆహారం తయారు.

మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకు తయారుచేయడంలో, పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీది సూచనలను జాగ్రత్తగా పాటించండి.

ఆకర్షకమైన ఒక పాలు గిన్నె



ఉచితం

ప్రతి డబ్బాతోబాటు

త్వరపడండి. స్టాక్ సీమితం.

ఈ వసుపాయం ప్రమోషనల్ ప్యాక్‌లపై మాత్రమే.




Nestlé

SAA/TSL/4477.TEL

సెరిలాక్ రక్షణ: పోషకాహారంలో పరిపూర్ణం-ఎంతో రుచికరం

ఇ·వేమన·పద్యాలు



పెదవి కొఱుకుదురిల ధదరామృతంబని
చొంగ కడుపులోన జొచ్చునటుల
మలము తిత్తి మీద మనసెట్లు పుట్టినో
విశ్వదాభిరామ వినుర వేమ

సందేశాలు కోకొల్లలుగా వచ్చిపడ్డాయి

పత్రికలలోని పతాక శీర్షికలంతా ఆ వార్తలతోనే నిండిపోయాయి.

మానవత్వం మరణించిందన్నారు

మంచితనం మట్టిపాలైందన్నారు

ఇంకా ఎందరో ఏవేవో అన్నారు అంటూనే ఉన్నారు

స్మారక చిహ్నాలంటున్నారు శిలా విగ్రహాలంటున్నారు

ఎందరు ఎన్ని రకాలుగా అనుకొంటున్నా -

మనోరమ మాత్రం శిలా ప్రతిమలా ఉండిపోయింది

ఎన్నో శవాలను కాల్చ గ్గా, మరెన్నో శవాలను పూడుస్తూ పూర్తిగా హృదయమన్నదే మరచి,

జలజలమని రాలే ఆ కన్నీళ్లలో ...

కంటనీరు పెట్టని కాటికాపరి కన్నీళ్లను చూచి మనోరమలో విచిత్రమైన అనుభూతి కలిగింది

నీవూ! ఏడుస్తావా? - ఎందుకో అనేసింది అనాలోచితంగా!

'అమ్మా! నేను మనిసినే అమ్మా! నాకూ కన్నీల్లుంటాయి తల్లీ! ఎందుకో తెలుసా? యిలాంటి పున్యాత్ముడు సన్చిపోతే ఏడవడానికి! నాలో కూడా సిమూ, నెత్తురూ ఉందమ్మా!' ఎందుకో సెప్పనా? యిలాంటి దరమ పబువు నా కాడికొస్తే కాల్చి బూడిద సేయడానికి!

అమ్మా ఏడుస్తున్నాడు వాడు

వాడేం మాట్లాడుతున్నది వాడికి తెలుసో తెలియదో కాని, మనోరమ కళ్ల నుండి మాత్రం జలజలమని నీళ్లు పొంగుకొచ్చాయి

నిబ్బరంగా లేచాడు కాటికాపరి

'బాబూ! ఎవరి పని వారు సెయ్యడంలోనే ఆనందముందని నీవు సెప్పావ్! ఆ ఆనందంలో హాయిగా నవ్వేసుకోవడమే బతుకని నీవే సెప్పావ్! అందుకే నా పని సేత్తున్నా హాయిగా నవ్వుకొంటూ ఆపైన బతుకంతా ఏడ్చుకొంటూ ' అని బిగ్గరగానే ఏడుస్తూ ఆ కాటికాపరి శవానికి నిప్పుపెట్టాడు

కృష్ణ కృష్ణ, నారాయణ నారాయణ, ఖుదా, మైగాడ్ - రకరకాల శబ్దాలు వినవచ్చాయి

'పభు' అని మాత్రం అనుకొగలిగింది మనోరమ

ఎంత వద్దనుకొన్నా నిగ్రహించుకోలేక పోయింది కళ్ల నుండి కారుతున్న నీటి చుక్కలు వెచ్చగా గుండెను తడిపేస్తున్నాయ్!

దాన్ని చూసి భరించలేనట్టుగా ఒక్కసారిగా కాలుతున్న ప్రభు శవం పైకి లేచేందుకు విఫల ప్రయత్నం చేసింది

ఆ వెలుగులోని ఎర్రదనం వల్ల మనోరమ కళ్లనుండి నీటి చుక్కలు రాలిపడుతున్నట్టు లేవు. నెత్తుటి బిందువులే రాలుతున్నట్లున్నాయి

ఎప్పుడో ప్రభు రాసింది గుర్తుకొస్తోంది మనోరమకి

ఏమని పాడనీ వేళ
ఎదలోన సుళ్ళు తిరిగిన వేళ!
నిగ్రహమే జీవితమని
నిబ్బరమే భవిష్యత్తుకు మార్గమని!


నేనొకడినే కాను ఈ లోకం
నా కోసమే కాదు నీ శోకం!
వృథాగా క్షణాన్ని గడవనీకు
బాధలో ధ్యేయాన్ని మరువబోకు!

నా సమాధిపై దీపముంచకు
చీకటి గుండెల వెలిగించక మానకు!
నా కోసం చింతిస్తూ కూచోకు
అలమటించే హృదయాల ఓదార్చేందుకు వెనుకాడకు!
ఇది నేను నీకిస్తున్న
వారసత్వపు హక్కు!
నీవందుకొని అనుసరించాలి
దివ్య వేద వాక్కు!

గుండెను పిండేసే అనుభూతి గింగుర్లు తిరుగుతోంది

అర్థంకాని అవ్యక్త రీతిలో . అదెందుకో కొట్టుకుంటోంది! అయితే ఒకటి మాత్రం స్పష్టం.

ప్రభు ఆశయాలను నెరవేర్చటానికి మనోరమ నిశ్చయించుకొన్న విషయం! - ☐



...సం స్థూత్లేదు. సరే యట్నో వొకట్ట యిద్దరికి సర్ది సెప్పదాఁవనుకుంటే ... యీలోగా నీ కూతురు నీ యింటికి వొచ్చేసింది"- అన్నాడు వెంకట్రాముడు.

"నా కూతుర్ది తప్పో, దాని మొగుడ్ది తప్పో ఆపాపం పున్నెం పైన మండేటోడికి (సూర్యుడికి) తెల్సు. సరే యిప్పుడు యవారం యింత దూరం వొచ్చినాక... యింగ అట్నో యిట్నో తేలిపోవాల. వొచ్చే మంగళవారం నాటికి యీన్నే పంచాద మాట్లాడదాం. నర్సయ్యకి కావాల్సిన పెద్ద మన్సుల్ని తొడుకోని రమ్మని ఆయన్తో నువ్వు సెప్పు. నాక్కావల్సిన పెద్ద మన్సుల్ని నేను తోడుకోనొస్తా. మనం యిదే సోట ... మంగళవారం నాటికి కుచ్చోని ... న్యాయం యెవుర్దో, అన్యాయం యెవర్దో వొగదెంచుకుందాం"- కోపంగా అన్నాడు కనకయ్య.

వెంకట్రాముడు బదులు చెప్పలేదు.

"సరేబ్బా! పొద్దు పోతా వుండాది. యింగ నేనొస్తాను మరి. యీ మాట సెప్పి పోదాఁవనే యిప్పుడు నేనొచ్చింది. నర్సయ్య వొచ్చినాక ... పంచాద సంగతి ఆయన్తో మర్సిపోకుండా సెప్పు"- అంటూ కనకయ్య తిరిగి రెండడుగులు వేశాడు.

"యిప్పుడే వొచ్చి ... యిప్పుడే బోతావా? అంత తొందరేఁవుందిలే. రాత్రికి వుండన్నా. అన్ని సంగతులూ రాత్రికి మాట్లాడుకుని రేపు తెల్లారి పోదువు"- అన్నాడు వెంకట్రాముడు.

"యీళ్లతో యింగ మాట్లాడాల్సిన సంగతులేఁవీ లేవబ్బా. యేదన్నా వుంటే పంచాదలో పెద్ద మన్సులే మాట్లాడ్తారు. రేపు తెల్లారిదాకా నాకిదేంపని? యీడ నావోళ్లు యెవురుండారని వుండాల? నా కూతుర్ని యెప్పుడైతే యీళ్లు యింట్లోంచి తరిఁవేసినారో ... అప్పుడే యీళ్లతో నాకుండే బాంధిఁవు (బంధుత్వం) తెగిపోయింది. యీళ్లకూ నాకూ యింగేం సమ్మంధఁవే లేదు. సరే... నేనొస్తాను మరి"- అంటూ కనకయ్య అక్కడి నుండి వెనుతిరిగి గబగబా వెళ్లిపోయాడు.

కనకయ్య పాక ముందు నుండి వెళ్లగానే ... పాకలోంచి వెలుపలికి వచ్చింది గౌరి. వెంకట్రాముడికి కనకయ్యకూ మధ్య జరిగిన సంభాషణంతా గౌరి యింట్లో నిలబడి పూర్తిగా విన్నది.

"తన కూతురు తప్పే సెయ్యనట్టు ... శానా పెద్దమనిసైనట్టు మాట్లాడ్తా వుండాడీ పెద్దాయన. యీ నాగికి వూళ్లో నారాయుడికీ సమ్మంధముండాదని వూరంతా అనుకుంటూ వుండారంట. నిన్న ఆ సిల్లర కొట్టు సీత నాతో సెప్పింది. పొయ్యిలో నిప్పుంటేనే పైన పొగొచ్చేది. యీయనేవో నాగిది తప్పులేనట్లు మాట్లాడ్తా వుండాడు"- అంది గౌరి చేతులు తిప్పుతూ.

"యెవరైనా అంతేనే. యెవురి బిడ్డ వోళ్లకు యెప్పుడూ పెద్దమనిసే. నాగి

సర్పయాగం

తప్పు సెయ్య లేదని యీ కనకయ్య సెప్పితే యినుకునేదెవురు? పంచాదలో రుజావు కావాలి గదా అయినా . పెద్ద మనుసుల్ని పిలిపించి పంచాదబెడితే యింగ నర్సయ్య కొంప గుల్లయినట్టే. యానాదోడి పంచాదకు సెడేది యానాదోడే - అంటూ వెంకట్రాముడు పాము తోలును కండెగా చుట్టసాగాడు

బడికి వెళ్లనని ఏడుస్తూ యింట్లోకి దూరిపోయి, దాక్కునే బడి పిల్లాడిలా ... సూర్యుడు పడమటి కొండల్లోకి జారిపోతున్నాడు. ఆకాశమంతా సింధూరం పులిమినట్టు ఎర్రగా వుంది చుక్కలు అప్పుడే మిణుకు మిణుకుమంటున్నాయి.

బర్రెల్ని మేతకు తోలుకుని పోయిన గోవిందుడు వాటిని రైతుల యిళ్ల వద్ద తోలేసి మామిడి తోటలోని తమ పాకకు చేరుకున్నాడు సరుకుల కోసం పాకాల సంతకెళ్లిన నర్సయ్య, మల్లక్కలు కూడా తిరిగి వచ్చేశారు. రైతుల పొలంలోకి కూలికి వెళ్లిన కన్నమ్మ అప్పుడే వచ్చింది వెంకట్రాముడు మెల్లగా నర్సయ్య పాకలోకి వెళ్లి .. కనకయ్య వచ్చిన సంగతి, మంగళవారం నాటికి జరగబోయే పంచాయతీ సంగతి గురించి వివరంగా చెప్పాడు

12

ఉదయం తొమ్మిది గంటలు దాటుతోంది విశాలమైన ఆ పచ్చని పొలాల మధ్యగల గట్టుపై. తన నియోజక వర్గానికి సంచారానికై వచ్చిన మంత్రిలా హుందాగా నడుస్తున్నాడు పాలకొండ నాగరాజు. సింహాసనాన్ని అధిష్ఠించబోయే రాజు వెంట నడిచే సిబ్బందిలా ..అయన వెంట నలుగురు నడుస్తున్నారు.

'ఆహా .. చెరకు తోటంటే యిదేనండి తోటను చూస్తుంటే కడుపు నిండిపోతూ వుంది. ఒక్కో చెరకు గడ చాలా పొడుగ్గాపెరిగి వుంది. మన జిల్లాలో ఎక్కడా నేను యిలాంటి తోటను ఈ ఏడాది చూడలేదు"- ఆ జిల్లాలోని చెరకు తోటలన్నింటిని చూసొచ్చిన వాడిలా అన్నాడు గుర్నాథం

"నాలుగ్గోడల మధ్య కుచ్చోని పిలకాయలకు సదువు సెప్పుకునే పంతులివి నీకేం తెల్సునయ్యా పంటల గురించి? యిట్టాంటి తోట మన జిల్లాలో నే కాదు వొల్ ఆంధ్రాలోనే వుండదు. నేనా మధ్య అమలాపురం నుండి అయిద్రాబాద్ దాకా తిరిగొచ్చినా. యిట్టాంటి తోటను కండ్ల సూడం"- అన్నాడు వీర్రాజు

'తోటంతా యెతికినా నట్టుబోయిన సెరుకు వొగిటి గూడా కనిపించేటట్లు లేదు తోట నరగావు అడగతా వుంది వొక సెరుకును తినాలంటే ముగ్గురిగ్గూడా సొద్ది పడేటట్లు లేదు యీసారి యాభై అరవై బండ్ల బెల్లం అయ్యేటట్టుండాది ఆ పక్క తూరుపుగావుండే తోట గూడా రాజుగారిదేనా?"- అడిగాడు కొండయ్య

'తూరుపుగా కనిపించే తోటేందిరా పిచ్చోడా! కుమ్మరగుంట కాడుండే సవిటి భూవులు తప్ప . మనూరు సుట్టూ వుండే బూవులంతా రాజుగారివే గదరా. తెల్లారి నిద్దర్లేసి మనూరోళ్లు దొడ్డికి పోవాలంటే రాజుగారి బూవిలోకే పోవాల వూళ్లో వుండే గొడ్డూ గోదా మేతకు బయల్దేర్తే రాజుగారి బూవిలోనే కాలుబెట్టాల ఆకాశానెగిరే గువ్వ నీళ్లు తాగేదానికి నేల మీద వాలాలంటే రాజుగారి బూవిలోనే కాలుబెట్టాల "- అన్నాడు సారా కొట్టు గురవయ్య.

. వాళ్లు పాలకొండ నాగరాజు గారి ఆస్తుల్ని, అంతస్తుల్ని, పొలాల్ని, పంటల్ని పొగిడేస్తుంటే . ఆయనకు అమితమైన ఆనందంగా వుంది. ఆయన నడకలోని ఠీవి వెంటనే మరింత పెరిగిపోయింది అది పసికట్టేసిన ఆ నలుగురూ . రాజుగారిని పొగిడే విషయంలో పరస్పరం పోటీపడసాగారు.

ఆ గట్టు మీద . ఆ అయిదుగురూ మెల్లగా నడుస్తుంటే . అదే గట్టు మీద వాళ్లకు ఎదురుపడ్డాడు గోవిందుడు నాగరాజును చూడగానే ... అంతవరకు తలకు చుట్టుకుని వున్న తలపాగాను చటుక్కున లాగేసి భుజంపై వేసుకున్నాడు గోవిందుడు అడుగు వర్గాలవారు అగ్ర వర్ణాల వారికి గౌరవం యిచ్చే పద్ధతులలో అలా తలపాగాను తీసెయ్యడం కూడా ఓ పద్ధతి.

"యేంవిరా గోయిందూ! యీ సెరుకు తోట దెగ్గిర తిరగతా వుండావు?"- అడిగాడు నాగరాజు

"యేంవుంది .. యానాదోడి కడుపు కడుపు గాదు అది కంబం సెరువు యెన్ని సంగటి ముద్దలు మింగినా బాయిలోకి బొక్కేసినట్టే ఆకలి తీరదు. అందుకని తోట్లో సెరుకులిరిచుకుని తినే దానికొచ్చుంటాడు"- జ్యోతిష్యాన్ని ఒంట పట్టించుకున్న వాడిలా అన్నాడు వీర్రాజు

"తవరి కోసం యింటికి పొయ్యుంటి సావి. తవరు పొలం కాడికొచ్చినట్టు యింటి దెగ్గిర సెప్పిరి. అందుకని తవరి కోసం యీడికొస్తి సావి"- పంతులు ముందు నిలబడ్డ బడి పిల్లాడిలా చేతులు కట్టుకుని నాగరాజుతో చెప్పాడు గోవిందుడు.

"యేంది కథ?"- నాగరాజు ప్రశ్నించాడు

"రేపు మా యానాది గుడిసెల కాడ పంచాద వుండాది సావి ఆ పంచాదకు తవరు . మా తరపున పెద్దమనిషిగా రావాల సావి"- వినయంగా చెప్పాడు గోవిందుడు.

"యేం పంచాద?"

"నాకూ నా పెండ్లానికి రంపులొచ్చినాయి .అది నా యింట్లోంచి యెల్లిపోయింది రేపు అదీ, దాని అయ్య ..యల్లంపల్లి నుంచి పెద్దమనుసుల్ని తొడుకోని పంచాదకొస్తారు మా తరపున తవరు పెద్దమనిసిగా వుండాల సావి"

"నీకూ, నీ పెండ్లానికి అసలు యవారం యెందుకొచ్చింది? అది నీ యింట్లోంచి యెందుకెళ్లిపోయింది? అయ్యన్నీ యిలావరిగా సెప్పు"- అన్నాడు వీర్రాజు

అంతమంది ముందు ఆ విషయం గురించి చెప్పడానికి గోవిందుడికి మనస్కరించలేదు తన భార్య మరొకడితో అక్రమ సంబంధంపెట్టుకోడమే తమ పోట్లాటకు కారణమని అతడక్కడ చెప్పలేకపోయాడు. కానీ . నాగరాజు 'చెప్పు' అన్నట్టుగా తన వేపు చూడడంతో గోవిందుడు ఆ విషయం గురించి వాళ్లకి చెప్పాడు.

'నీ పెండ్లాన్ని వోడెవుడో తగులుకుంటే దాన్ని నువ్వు కొట్టడంవెందుకు? నువ్వు కూడా యింకో దాన్ని తగులుకో సరిపోతాది యెవుర్నో యెందుకులే .. యంకట్రావుని పెండ్లాం పక్కనే వుండాది గదా . దాన్ని తగులుకో'- వీర్రాజు అలా అనడంతో అందరూ పగలబడి నవ్వారు. గోవిందుడికి ఒళ్లు మండిపోయింది

"రేపు నేను వూళ్లో వుండన్రా పని మీద బస్తీకి బోతా వుండా నాలుగైద్దినాలు రాను రేపు మీ పంచాదకు నాకు బొదులు యీ నల్గురూ వొస్తార్లే"- అంటూ తన వెనక నిలబడున్న నలుగురినీ చూపెట్టాడు నాగరాజు గోవిందుడు అయిష్టంగానే తల వూపాడు

యానాది జాతిలోని భార్యాభర్తల నడుమ ఏవైనా తగాదాలు వచ్చి పోట్లాడుకుంటే కొందరు పంచాయతీ ఏర్పాటు చేసుకొని, పెద్దల ద్వారా న్యాయా న్యాయాలు తేల్చుకుంటారు అయితే యానాది జాతిలో పోట్లాడుకున్న ప్రతి భార్యాభర్తలూ యీ విధంగా పంచాయతీ ఏర్పాటు చేసుకుని, న్యాయా



భారతి

సాహిత్యాభిమానులకు ★ చక్కటి అవకాశం!

చందాదారుగా చేరండి!

ఆదా చేయండి రు 11 దాకా!

ఏజంటు ద్వారా భారతి సంవత్సరం చందా రు. 48.

పోస్టు ద్వారా అయితే భారతి సంవత్సరం చందా రు. 51.

కాని మీరు రు 40 ముందుగా ఒకేసారి చెల్లిస్తే మీకు ఒక సంవత్సరం పాటు భారతి అందుతుంది!

★ అంటే రు. 11 దాకా ఆదా చేసుకో వచ్చునన్న మాట!

రు. 40 చందా మొత్తాన్ని "ఆంధ్రపత్రిక" (గాంధీనగర్, విజయవాడ)కి మని ఆర్డరు ద్వారాగాని, డిమాండు డ్రాఫ్టు ద్వారాగాని పంప ప్రార్థన. ఏజెంటుకి గాని ఇతరులకి గాని చెల్లించ వద్దని మనవి.

ఈ క్రింది కూపనుని నింపి డిమాండు డ్రాఫ్టుతో గాని, మనీ ఆర్డరుతో గాని జతపరచి పంపాలని మనవి.

★ మీరు ఉన్నచోట ఏజెంటు ఉంటే ఏజెంటు ద్వారా భారతి సరఫరా చెయ్యబడుతుంది.

★ ఏజంటు లేకపోతే భారతి మీకు పోస్టులో అందుతుంది!

★ చందా మొత్తాన్ని ఇతరులకి ఇవ్వరాదు! నేరుగా ఆంధ్రపత్రికకే చెల్లించాలి!



నేను "భారతి" మాస పత్రికకు చందాదారునిగా చేరదలుచు కున్నాను. చందా పైకము రు. 40 డి. డి./ ఎం. ఒ. ద్వారా పంపుతున్నాను.

పేరు : ______________________________

చిరునామా : ______________________________

____

చందాదారుని సంతకం

సర్పయాగం

న్యాయాలు తేల్చుకోవాలనే నిబంధనేమీ లేదు.

ఆవాళ మంగళవారం ఉదయం పదిగంటలు కావస్తోంది సరిగ్గా ఆ సమయంలో నాగి తండ్రి కనకయ్య తన భార్య, కూతురిని, మరో నలుగురు రైతుల్ని వెంటబెట్టుకుని యానాది పాకలున్న ఆ మామిడి తోటలోకి ప్రవేశించాడు కనకయ్య తన వెంట ఒక మేకపోతును కూడా తీసుకొచ్చాడు

నాగి మల్లమ్మల తలలపై మూటలున్నాయి. ఆ మూటలలో వంట పాత్రలు, కూరలకు సంబంధించిన సరుకుల సరంజామా వుంది కనకయ్య తల మీద కూడా ఓ మూటుంది అందులో బియ్యం వున్నాయి అతడి వెంట వచ్చిన పెద్ద మనుషులు మాత్రం ఏ బరువూ లేకుండా శుభ్రమైన బట్టలు ధరించి వున్నారు

పంచాయతీ మాట్లాడడానికి కనకయ్య తన తరపున నలుగురు రైతుల్ని పెద్ద మనుషులుగా తీసుకొచ్చినట్లే . నర్సయ్య కూడా తన తరపున పెద్ద మనుషులుగా గుర్నాథం, గురవయ్య, వీర్రాజు, కొండయ్యలను ఆసరికే తీసుకు వచ్చాడు

నిజానికి ఆ నలుగుర్ని పెద్దమనుషులుగా తీసుకు రావడం నర్సయ్యకూ, గోవిందుడికికూడా ఏమాత్రం యిష్టంలేదు అందుకే మొదట గోవిందుడు నాగరాజును పిలిచాడు కాని ఆయన బస్తీకి వెళ్లిపోతూ తనకు బదులుగా యీ నలుగురిని తీసుకెళ్లమని చెప్పడం చేత ఆ నలుగురినే తీసుకు రావలసి వచ్చింది

యానాదులు సాధారణంగా యిలాంటి పంచాయతీని ఏర్పాటు చేసుకోరు కారణం యిలాంటి పంచాయతీలు యానాదుల్ని తీవ్రమైన ఆర్థిక యిబ్బందులపాలు చేస్తాయి యిలాంటి పంచాయతీని ఏర్పాటు చేసుకునే పద్ధతివల్ల యానాదులు చాలా నష్టపోవలసి వుంటుంది

ప్రస్తుతం యానాది కనకయ్య, నర్సయ్యలు పంచాయతీ ఏర్పాటు చేసుకుని ఎవరిది న్యాయమో తేల్చుకొనడానికి ఎనిమిదిమంది రైతుల్ని పెద్ద మనుషులుగా తీసుకొచ్చారు నర్సయ్య తన కొడుకుది తప్పు లేదని, కోడలిదే తప్పని వాదిస్తాడు గోయిందుడిదే తప్పని నాగిది ఏ తప్పూ లేదని కనకయ్య వాదిస్తాడు

వీళ్ల వాగ్వివాదాలను బాగా పరిశీలించి, చర్చించి, అక్కడ చేరిన పెద్ద మనుషులు చివరన ఓ తీర్పు యిస్తారు అయితే ఈ చర్చ ఒక పట్టాన తెగదు ఈ చర్చ సాధారణంగా ఓ రోజులో పూర్తికాదు చర్చ రెండు మూడు రోజులు సాగవచ్చు ఎక్కోసారి వారం రోజులు కూడా కొనసాగవచ్చు

అక్కడికి పెద్ద మనుషులుగా వచ్చిన వాళ్లు కావాలనే ఈ చర్చను పొడిగింపవచ్చు కారణం ఎన్నాళ్లు ఈ చర్చ కొనసాగుతుందో అన్నాళ్ల వరకు ఈ పెద్ద మనుషులకు అయ్యే భోజనం, సారా మొదలైన సర్వ ఖర్చులను యానాదులే భరిస్తారు అందువలననే కొందరు పెద్ద మనుషులు చర్చను సాగదీసేందుకే ప్రయత్నిస్తారు

తను తీసుకొచ్చిన పెద్ద మనుషులకయ్యే సర్వ ఖర్చులను కనకయ్య భరిస్తే .. నర్సయ్య తను తీసుకువచ్చిన పెద్ద మనుషులకయ్యే ఖర్చులను భరిస్తాడు. ఎవరు తీసుకువచ్చిన పెద్ద మనుషులకు వాళ్లే పిండి వంటలు, మాంసాహారాలు వండి పెట్టాలి ఈ విషయంలో యానాదులకు విపరీతమైన పోటీ వుంటుంది

కనకయ్య తన తరపున వచ్చిన పెద్దమనుషులకు మేకపోతును కోసి .. కూరలు వండి పెడితే 'అతనికి నేనే మాత్రమూ తీసిపోను సుమా' అన్నట్టుగా నర్సయ్య తన తరపు నుండే పెద్దమనుషులకు పొట్టేలును కోసి వండిపెడతాడు ఈ పోటీలో తామెంతగా నష్ట పోతున్నారో యానాదులు గ్రహించరు

పైగా పెద్దమనుషులకు ఎవరు గొప్పగా అతిథి మర్యాదలు చేస్తారో . . వారే గొప్పవారని అనుకుంటారు. ఈ మర్యాదలు చెయ్యడం తమ పరువుకు సంబంధించిన విషయంగా వారు భావిస్తారు ఏ యానాదివాడు తన తరపున వచ్చిన పెద్ద మనుషులకు ఎక్కువ మర్యాదలు చెయ్యడో ... వాడు చులకనగా చూడబడతాడు

అందుకే ఈ యానాదులు పోటీపడి తమ స్థాయికి మించిన ఖర్చులు పెట్టి . పెద్ద మనుషుల్ని తృప్తి పరచడానికి ప్రయత్నిస్తారు ఆ తర్వాత యిబ్బందుల్లో పడతారు యానాదులలోని ఈ బలహీనతను కొందరు పెద్ద మనుషులు అవకాశంగా తీసుకుని . నాలుగైదు దినాలు ముక్కుల వరకు మెక్కుతారు.

రుచికరమైన ఆహారం, సారాయి, పిండి వంటలూ యివన్నీ పెద్ద మనుషులకు యానాదులచే పుష్కలంగా సరఫరా చెయ్యబడతాయి ఈ సుఖాల కోసం పంచాయతీలో న్యాయా న్యాయాల్ని తేల్చకుండా చర్చలను కావాలనే నాలుగైదు దినాల వరకు సాగదీస్తారు ఈ పెద్ద మనుషులు

గోవిందుడికి, నాగికి సంబంధించిన ఈ వ్యవహారం నాలుగైదు రోజులు పెద్ద మనుషులచే చర్చించబడి, చివరకు తీర్పు యివ్వబడితే ...ఆ తర్వాత మరో తతంగముంది ఈ తతంగానికి యానాదులు ఆచారమనే పేరు పెట్టుకున్నారు.

ఈ వ్యవహారాన్ని చర్చించి పెద్దమనుషులు చివరకు గోవిందుడిది తప్పు లేదని, నాగి చేసింది తప్పు అని తీర్పు యిస్తే . ఈ తతంగానికి గోవిందుడి తండ్రి నర్సయ్య ఎంత డబ్బులు ఖర్చు పెట్టాడో ఆ మొత్తం డబ్బుల్ని నాగి తండ్రి కనకయ్య చెల్లించాలి అయితే ఈ డబ్బు నరసయ్యకు చేరదు.

అక్కడ చేర్చి చర్చలు చేసి తీర్పు యిచ్చిన ఆ ఎనిమిదిమంది పెద్ద మనుషులు ఆ డబ్బును సమానంగా పంచుకుంటారు. అంటే ... పెద్ద మనుషుల్ని అన్నాళ్ళుగా మేపింది గాక చివరకు వాళ్లకు డబ్బులు కూడా యివ్వాలన్న మాట అంటే కనకయ్యకు రెండు విధాలుగా నష్టం ఏర్పడుతుందన్న మాట

ఒకవేళ పెద్ద మనుషులు నాగి నిర్దోషని, గోవిందుడే నింద అంటగట్టి, నాగిని కొట్టాడు గనుక అతనిదే తప్పని, తీర్పు చెబితే అప్పుడు ఈ తతంగానికి కనకయ్య ఎంత డబ్బు ఖర్చు పెట్టాడో అంత మొత్తాన్ని నర్సయ్య తిరిగి చెల్లించవలసి వుంటుంది తర్వాత ఆ మొత్తాన్ని ఈ పెద్ద మనుషులు సమానంగా పంచుకుంటారు

ఈ పంచాయతీకి సంబంధించిన యానాదుల ఆచారమిది ఈ పంచాయతీకి ఒప్పుకుంటే డబ్బు చాలా ఖర్చవుతుందని నర్సయ్యకు తెలుసు అందుకే మొదట్లో నర్సయ్య ఈ పంచాయతీ ఏర్పాటుకు యిష్టపడలేదు అయితే పంచాయతీ ఏర్పాటుకు ఒప్పుకోకుంటే అందులో మరో చిక్కు వుంది

ఎవరైతే పంచాయతీ ఏర్పాటుకు ఒప్పుకోవడం లేదో వాళ్లదే అన్యాయమని అందరూ అనుకుంటారు నర్సయ్య పంచాయతీకి ఒప్పుకోకుంటే తన కొడుకుది తప్పు కనుకనే అతడు పంచాయతీకి ఒప్పుకోవడం లేదని కనకయ్య ప్రచారం చేస్తాడు అందుకే నర్సయ్య పంచాయతీకి అంగీకరించాడు

వెంకట్రాముడికి మాత్రం ఈ ఆచారాలూ, సాంప్రదాయాలూ అర్థం లేనివిగా అన్పించాయి ఇలాంటి ఆచారాల్ని పాటిస్తున్న నర్సయ్య చాలా

జీవన్మరణం

పాములా పారే నీరే జీవధార
పాదరసంలా అపుడపుడు
గొంతు అడ్డే అంతిమధార!
నెత్తురు పీల్చిన మరుక్షణమే
ఆ నెత్తుటి కరచాలనం కిందే దోమ మరణం.
అమాయకంగా స్వేచ్ఛగా
ఎగిరి వచ్చిన పురుగు
వెన్నెల ప్రసరించే ట్యూబ్‌లైట్‌లో స్నానమాడగానే
పొంచి వున్న బల్లి నోట్లోకి మాయం...!

—నిఖిలేశ్వర్

మూర్ఛుడన్పించాడు. పెద్ద మనుషులుగా వచ్చిన ఆ ఎనిమిది మందికి వండి వార్చి పెట్టడానికి, నాగుపాములకు పాలు పొయ్యడానికి మధ్య పెద్ద తేడా లేదన్పించింది వెంకట్రాముడికి

యానాదివాళ్ల యిళ్లల్లో అగ్రవర్ణాల వారు భోజనం చెయ్యరు అందుకే ఆ మామిడి తోటలో ఏర్పాటు చెయ్యబడిన పంచాయితీకి పెద్ద మనుషులుగా వచ్చిన ఆ అగ్రవర్ణాల వారు .. తమ భోజనాలకు సంబంధించి వీర్రాజు సలహాపై మరో ఏర్పాటు చేసుకున్నారు

దేవరకొండలోని చిల్లరకొట్టు సీతను ఆ పెద్ద మనుషులు తోటలోకి రప్పించారు కనకయ్యకు, నర్సయ్యకు ఆ రెండు వర్గాలకు సంబంధించిన మనుషులకు సీతే వంటలు చేసి పెడుతుంది. వంట సరుకుల్ని తనే తెచ్చుకుంటుంది అయితే ఆ వంటలకయ్యే ఖర్చులను మొత్తం కనకయ్య, నర్సయ్యలు చెల్లించాలి.

వీర్రాజు చేసిన ఈ ప్రతిపాదనకు కనకయ్య, నర్సయ్యలు ఒప్పుకున్నారు తర్వాత సీత తన యింటి వద్ద నుండి పాత్రల్ని వంట సరుకుల్ని తెచ్చుకుని మామిడి తోటలో వంట కార్యక్రమం మొదలెట్టింది వంటలు వండే విషయంలో సీతకు నాగి, కన్నమ్మలు సాయపడసాగారు

"యింగే(వండబ్బా! పంచాద మొదులు పెడదాం(వా"- అన్నాడో పెద్దమనిషి

"యిప్పుడా? మద్దేన(మైపోతా వుంది వొకేసారి అన్నాలు తినేసి మొదులు పెడ్దాంలే"- అన్నాడు వీర్రాజు

"అన్నాలుడికేసరికి శానా పొద్దయ్యేటట్టుంది'- అన్నాడు కనకయ్య

"అవసీ. తొందరే(వుంది? యానాదోళ్ల పంచాదలు వొక రాగాన తెగతాయా?"- బీడి వెలిగించాడు వీర్రాజు


"వొరేయ్ నర్సయ్యా! వుడుకు నీళ్లు తాగేటోళ్లు యీడ శానామంది వుండారు. నువ్వు మా అంగడికి పోయి సారా దుత్త వుంటాది దాన్ని యెత్తక రావో"- అన్నాడు గురవయ్య

పెద్ద మనుషులు తాగే సారా ఖర్చునంతా యానాదులే భరించవలసి వుంటుంది కనుక .. ఎంత సారా తాగటానికైనా వాళ్లు వెనుకంజ వెయ్యరు పైగా తన కొట్లోని సారా అమ్ముడు పోయేందుకు యిదో మంచి అవకాశం అందుకే సారా కొట్టు గురవయ్య ఆ అవకాశాన్ని జారవిడుచుకోదలచలేదు.

"బీడీలు కూడా తెప్పిస్తే బాగుంటుంది"- అన్నాడు బడిపంతులు గుర్నాధం

"అవునబ్బో! నేనా సంగతే మర్సినాను. వొరేయ్ నర్సయ్యా! బీడిలు కూడా ఒక పది కట్టలు తీస్కొని వచ్చేయ్'- గట్టిగా చెప్పాడు గురవయ్య

ఆ క్షణంలో .. వాళ్లందరూ తన వ్యవహారాన్ని చర్చించడానికి వచ్చిన పెద్ద మనుషుల్లా అగుపించడం లేదు నర్సయ్యకు. నెత్తుటిని పీల్చి పిప్పి చేసే జలగల్లా కన్పిస్తున్నారు.





ఈ పంచాయతికి సంబంధించిన ఖర్చుల కోసం పాలకొండ నాగరాజును మొరపెట్టుకుని రెండు వందల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు నర్సయ్య.

అయితే ప్రస్తుతం ఆ రెండు వందల రూపాయలలో ఒక్క పైసా కూడా మిగలకుండా ఖర్చయిపోతుందని నర్సయ్యకు ముందే తెలుసు

అయితే ఆ ఖర్చును గురించి నర్సయ్య భయపడడంలేదు కానీ తన వద్దగల రెండు పొట్టేళ్లలో ఒక దానిని యిప్పుడు కోసి కూర వండించాలంటే అతనికి బాధగా వుంది మూడు వందల రూపాయల విలువ చేసే పొట్టేల్ని ఆ పెద్ద మనుషులకు ఆహారంగా సమర్పించడానికి అతనికే మాత్రం యిష్టంలేదు.

కానీ కనకయ్య యిప్పుడు మేకపోతును కోసి వంటలు వండి తన తరపున వచ్చిన పెద్ద మనుషులకు పెడుతున్నాడు కనుక నర్సయ్య కూడా తన పొట్టేల్ని కోసి కూరలు వండించి తన తరపున వచ్చిన పెద్ద మనుషులకు వడ్డించాలి. లేకుంటే కనకయ్య ముందు నర్సయ్య చాలా చులకనైపోతాడు

దేవరకొండలోకి వెళ్లి బీడిలూ, సారా దుత్తనూ పట్టుకొచ్చాడు నర్సయ్య. అది చూసిన కనకయ్య 'నేను మాత్రం తీసిపోయానా' అని మనసులో అనుకుని తను కూడా ఊళ్లోకి వెళ్లి బీడిలు కొనుక్కొని సారాను ఓ పాత్రలో పోయించుకుని తిరిగివచ్చి తన తరపున గల పెద్ద మనుషులకు సమర్పించాడు


సీత మాంసాహారం వండుతోంది. ఆ ప్రాంతమంతా మసాలా వాసనతో అల్లుకు పోయింది ఆ వాసనకు పెద్ద మనుషుల నోళ్లలో అప్పుడే నీళ్లూరుతున్నాయి సారా దుత్త చుట్టూ కూర్చుని పెద్ద మనుషులు ఖుషీగా తాగుతున్నారు ఉడికీ ఉడకని మాంసపు ముక్కల్ని తెప్పించుకుని నంజుకుంటున్నారు

బీడీలు వెలిగించి విలాసంగా గాల్లోకి పొగ వదులుతున్నారు. తన యింటి గడపలో నిలబడి ఆ తతంగాన్నంతా చూస్తున్న గౌరికి కడుపు మండిపోతోంది ఆ తతంగమంతా కూడా యానాదుల బ్రతుకుల్ని కూల్చడానికి ఆ పెద్ద మనుషులు చేస్తున్న ఓ యాగంలా అన్పించిందామెకు

"యీళ్ల కడుపుల్లో గంగమ్మ జొరబడా యీళ్లు పెద్ద మనుసులా? యీళ్లు రాచ్చసులు వూరికే వొచ్చింది గదాని వొక్కొక్కడు ఆ సారాయి యట్ట తాగతా వుండాడో సూడు యీ పొద్దు నర్సయ్య మా(వ కొంప గుల్లే'- వెంకట్రాముడితో మెల్లగా అంది గౌరి

"సారాయే గాదు వూరికే దొరికేటట్లయితే యీళ్లు వుచ్చగూడా తాగతారు సానిదాని కొంప కొల్లబోతా వుంటే సన్నాసలు గూడా గోసిలిప్పుకోని బోతారంట. యానాదోని పంచాదకు యీడ తిరిగే అద్ద(మైన నా కొడుకూ పెద్దమనిసిగా వొస్తాడు"- అంటూ ఆ పెద్దమనుషుల్ని బూతులు తిట్టసాగాడు వెంకట్రాముడు

"అసలు మన యానాదోళ్లకు బుద్ధిలేదు. యిప్పుడి పంచాద పెట్టకుంటే



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

-ఎన్. ఆర్ - పాకాల

ఐ క్యు అంటే ఏమిటి? సగటున ఒక మనిషికి ఐ క్యు ఎంత ఉంటుంది? ప్రపంచంలో ఎక్కువ ఐ క్యు ఉన్న వ్యక్తి ఎవ్వరు? దినిని తెలుసుకోవటానికి ఎటువంటి పద్ధతులు వాడతారు? దీనిని పెంచుకోవాలంటే ఎలా?

ఇంటలిజెన్స్ కో ఎఫీషియెంట్ అనే దాన్ని టూకీగా ఐ. క్యు. అంటారు. మెంటల్ ఏజ్‌ని కొన్ని టిస్టుల ద్వారా కనుగొని ఐ. క్యు. ని లెక్కించటం జరుగుతుంది.

క్యు=మెంటల్ ఏజ్ (మెదడు పెరిగిన వయసు))x 100
ప్రస్తుత వయస్సు

సైకాలజిస్టులు, క్యూబ్ బిల్డింగ్, లెక్కలు మొదలయిన వాటికి వయస్సుకి తగ్గట్లు వాడతారు. ఐ. క్యు. అనే దాని విలువను గురించి ఎన్నో వివాదాలు ఉన్నాయి. ఐ. క్యు. అనేది ఒకే స్థాయిలో జీవితం అంతా ఉంటుంది లేనిది తెలియదు.

ఐ. క్యు. ఎక్కువగా ఉన్న వారంతా మేథావులని ఎవ్వరూ చెప్పలేరు. అటువంటి వ్యక్తి ఎవ్వరో నాకు తెలియదు.

ఐ. క్యు. పెరగటానికి నాగరికత ప్రపంచంలో ప్రాప్తు, పుస్తక పఠనం, మంచి మిత్రుల ప్రోద్బలం తోడ్పడతాయి.

పి. వి. ఎం. తణుకు

నా వయస్సు 18 సం లు నాకు నీరసంగా ఉంటున్నట్లు ఉంది. వైద్యులకి చూపించి ఐరన్ సిరప్స్ ఎన్నో వాడాను కానీ తగ్గలేదు

యుక్త వయస్కులలో పెరుగుదల అధికంగా ఉండటంవల్ల ఆహార పోషణ చాలా అవసరం. ఆహారంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉండేటట్లు చూడటం చాలా అవసరం. మందులకన్నా, వ్యాయామం, ఆహారం ముఖ్యం. ముందుగా వైద్యులవద్ద పరీక్ష చేయించుకొని ఏ రోగమూ లేదని తీర్మానింప చేసుకోవలసి ఉంది.

జి. ఎ. ఆర్. అంబారుపేట

బోదకాలు అనేది వంశ పారంపర్యంగా వస్తుందా? బోదకాలు తగ్గటానికి మందు లేవయినా ఉన్నాయా? ఇది ఏమన్నా అంటు రోగమా?

బోదకాలు వంశ పారంపర్యం కానే కాదు.

ఒకసారి బోదకాలు వచ్చిన తర్వాత ఇంకా అధికం గాకుండా చూడటం మినహా తగ్గించటానికి వీలు లేదు. ఒకరినుంచి ఇంకొకరికి 'బోదకాలు' అంటదు. ఫైలేరియా రోగ క్రిములు ఒకరినుంచి ఇంకొకరికి ఆడ క్యూలెక్స్ దోమలవల్ల సంక్రమిస్తాయి. వాటి ప్రభావం వల్ల ఫైలేరియా రోగం రావటం, దానికి సరిఅయిన చికిత్స జరగనప్పుడు కాళ్ళు వాయటమూ జరుగవచ్చును. □

సర్పయాగం

యేంవంట? యెవురి దోవన వోళ్ళు బోతారు గదా నాగి మారు మొనువు సేస్కుంటాది గోయిందుడు యింకో బాశాలిని తెచ్చి యింట్లో బెట్టుకుంటాడు అంతేగదా యీ మాత్రానికి పంచాద యెందుకంట?"- అంది గౌరి.

"నర్సపెద్దయ్యతో నేను యీ మాట లచ్చ తడవల సెప్పినా ఆయన యినుకుంటే గదా పంచాదకు వొప్పుకోకుంటే పదిమందిలో సెడ్డ పేరొస్తాదన్ని ఆయన బయం". అన్నాడు వెంకట్రాముడు బీడీ వెలిగించుకుంటూ.

ఇంతలో కనకయ్య మామిడి చెట్టు వద్ద నుండి . గబ గబా వెంకట్రాముడి పాక చెంతకొచ్చి, వెంకట్రాముడిని పిలిచాడు. కనకయ్య పిలుపుతో వెంకట్రాముడు తన పాకలోంచి వెలుపలికొచ్చి కనకయ్యవేపు ప్రశ్నార్థకంగా చూశాడు.

"యేంవబ్బా' బయటికి యలబారకుండా యింట్లోనే వుండిపోతివి? పెద్ద మనుసులంతా వొచ్చేసిరి అన్నాలు గూడా వుడికిపోయినాయి రా మరి . బోజనాలు కానిచ్చి పంచాద మాట్లాడేదానికి కుచ్చుందాం - భోజనానికి ఆహ్వానించాడు కనకయ్య

పంచాద మాట్లాడేదానికి రమ్మంటే వొస్తాను. నాకేంవి అచ్చాపన (అభ్యంతరం) లేదు అయితే అన్నాలు తినే దానికి మాత్రం మేంవు రావు - అన్నాడు వెంకట్రాముడు

'అదేందబ్బా' అట్ల మాట్లాడ్తా వుండావు? మా కూడు తింటే నువ్వేంవన్నా సెడిపోతావా? మేంవు నీకు అంత కాని వోళ్ళంవైపోతింవా? నువ్వు మాకు సపోరుట్టుగా మాట్లాడొద్దులే నర్సయ్యకు సపోరుట్టుగానే మాట్లాడు నేనేవీ అనుకోను అయితే బోజనానికి మాత్రం యిద్దురూ రండి"- నిష్ఠూరంగా అన్నాడు కనకయ్య

వొలపచ్చికంతో (పక్షపాతంతో) నేను యెవురి పక్కా సపోరుట్టుగా మాట్లాడను న్యాయం యెవురి పక్కుంటాదో వోళ్ళ పక్కనే మాట్లాడ్తాను అయితే అన్నం మాత్రం మేంవు యెవురికాడా తినం మా యింట్లో మేంవు వొండుకున్నాం వొకరి కూడు తినడం మాకు అనావాసిం (అనవసరం) - అన్నాడు వెంకట్రాముడు

'సరే నీ యిష్టం నువ్వంత కచ్చితంగా అంటే యింగ నేనేం మాట్లాడుదు? నీ యిష్టంవొచ్చినట్టు సెయ్యబ్బా - అంటూ కనకయ్య అక్కడి నుండి వెళ్ళిపోయాడు

సిత అప్పటికే వంటలు సిద్ధం చేసింది అవాళ కనకయ్య తన మేకపోతును కోశాడు నర్సయ్య కూడా పోటీగా తన పొట్టేల్ని కొయ్యబోయాడు అయితే పెద్ద మనుషులు అవాళ్టికి నర్సయ్య పొట్టేల్ని కోసే పనిని ఆపు చేశారు

'యివాళ మేమంతా ఈ మేకపోతు కూర తోటే సరిపెట్టుకుంటాం రేపు నువ్వు పొట్టేల్ని కోసి వండి పెడుదువులే' అని ఆ ఎనిమిది మంది పెద్ద మనుషులు చెప్పడంతో నర్సయ్య పొట్టేల్ని కోసే పనికి రేపటికి వాయిదా వేసుకున్నాడు


సీత మొదటగా ఆ ఎనిమిది మంది పెద్ద మనుషులకు భోజనం వడ్డించింది అందరూ గొంతులదాకా మెక్కారు వాళ్ళు తినగా మిగిలిన భోజనాన్ని యానాదులంతా తిన్నారు చెట్ల నీడల్లో పడుకుని పెద్దలు భుక్తాయాసం తీర్చుకుంటున్నారు సారా కంపుతో ఆ పరిసర ప్రాంతం నిండిపోయింది

"పేదోడు సారాయిగానీ తాగినట్టయితే తాగుబోతు నా కొడుకంటారు యీ పెద్ద మన్సులు మాత్రం గొంతుల దాకా తాగి తందనాలాడొచ్చు - అంది గౌరి

"అంతేనే యీ రోజుల్లో అంతా యింతే. మారాజు పెంట తింటే మందుకు తిన్నట్టు. పేదోడు పెంట తింటే . కూటికి గెతిలేక తిన్నట్టు వోళ్ళు పెద్ద మన్సులంట. వోళ్ళు బడే పాటు సూడు కప్పల్ని మింగిన నాగుపాముల మాదిరిగా కదలకుండా సెట్ల నీడల్లో పడుండారు యీళ్ళు పెద్ద మన్సులంట . యీనెమ్మా ...థూ'- అంటూ వెంకట్రాముడు బీడీ ముక్కను పడేసి కాలితో తొక్కాడు.

(ఇంకా ఉంది)

ఇద్దరూ ఉద్యోగస్తులైతే!



శ్రీ అప్పన అశోక్‌కుమార్, శ్రీమతి అనూరాధ

వ్యాపారంకంటే ఉద్యోగమే నయం!

"చదువు పూర్తవగానే వ్యాపారం చెయ్యాలనుకున్నాను. కానీ వ్యాపారంలో ఎన్నో లాభనష్టాలను ఎదుర్కోవలసి రావచ్చు. కలిసివస్తే ఫరవాలేదు. రాకపోతే నానా ఇబ్బందులూ పడాలి. వ్యాపారంకంటే ఉద్యోగం చేస్తే ఏ బాదరబందీ ఉండదనుకున్నాను. నా అదృష్టంకొద్దీ వైశ్యా బ్యాంకులో ఉద్యోగం వచ్చింది. ఆంధ్రా బ్యాంకులో ఉద్యోగం చేస్తున్న పిల్ల భార్యగా దొరికింది!" అన్నారు శ్రీ అప్పన అశోక్‌కుమార్.

"అన్నివిధాలా నన్ను అర్థం చేసుకునే భర్త లభించారు. మా ఇద్దరి అభిప్రాయాలూ ఒక్కటే. మాలో మనస్పర్థలు వచ్చే అవకాశం చాలా తక్కువ. మోస్ట్ ఎడ్జస్టబుల్ అండ్ ఫ్లెక్సిబుల్ హస్బెండ్ హీ ఈస్". అన్నారు శ్రీమతి అనూరాధ.

"మేమిద్దరం సంపాదించడం వల్ల మాకు ఎన్నో వసతులు సమకూర్చుకున్నాము. ఇహ ఇల్లు కొనుక్కోడమే తరువాయి. మాకు ఎటువంటి సమస్యలూ లేవు. ఇకముందు వస్తాయేమో చెప్పలేము. మొన్నీ మధ్యనే మాకు కొడుకు పుట్టాడు. మేము ఉద్యోగాలకు వెళ్ళినా వాణ్ని చూసుకోడానికి నాయనమ్మ ఉంది, అమ్మమ్మా ఉంది. ఇద్దరం సంపాదిస్తున్నాము కాబట్టి వాడి భవిష్యత్తు బంగారు బాట వెయ్యచ్చు." అన్నారు అశోక్‌కుమార్.

"ఒకవేళ మీకుగానీ, మీ శ్రీమతికిగానీ బదిలీ అయితే ... ?"

"మాకు ప్రాబ్లమ్స్ ఏవీ లేవన్నామని అలా అడుగుతున్నారా? ఆయనెక్కడుంటే నేనూ అక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాను. ఒకవేళ నాకు ట్రాన్స్‌ఫర్ అయితే ఆయనా ట్రాన్స్‌ఫర్ చేయించుకొంటారు. దయచేసి అలా అనకండి. ఇప్పటి నుండి గుండెల్లో గుబులు పుడుతుంది". అన్నారు శ్రీమతి అనూరాధ.

"ముక్కెక్కడుందంటే చుట్టూ తిప్పి చూపించాడట వెనకటికి ఎవరో. అలాగే పెళ్ళి సంబంధాలు చూస్తూ మొదట చూసిన అమ్మాయి అనూరాధ. తరువాత సంవత్సరంపాటు ఎన్నెన్నో సంబంధాలు చూశాను. చివరికి మొదటికే వచ్చి అనూరాధనే చేసుకున్నాను. ఇప్పుడు చెప్పండి. అంతగా ప్రేమిస్తున్న శ్రీమతిని వదిలి ఉండగలనా ...? ఒకవేళ మా బ్యాంకువారు ట్రాన్స్‌ఫర్ చెయ్యకపోతే అప్పుడాలోచిస్తాను ఏం చెయ్యాల్సింది...?" అన్నారు అశోక్‌కుమార్.

తీరిక సమయాల్లో సినిమాలు చూడటం, పుస్తకాలు చదవడం వీరికి హాబీలు. చూసే సినిమాలు కూడా ఇంట్లోనే చూస్తారట. మరోలా అనుకోకండి, వీళ్ళింట్లో వి. సి. పి. ఉన్నది.

"భార్యా భర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే ఒకరి కష్టాలు ఒకరికి తేలికగా తెలుస్తాయి. గృహిణిగా ఉన్న స్త్రీకి భర్త ఇంటికి ఆలస్యంగా వస్తే చాలా బాధపడుతుంది. భర్తమీద లేనిపోని అనుమానాలు పెంచుకుంటుంది. కాని ఉద్యోగం చేసే నాలాంటి వారు భర్త ఆలస్యంగా వచ్చినా అపోహపడరు. వాళ్ళకు ఎన్నో ఇబ్బందులూ, వ్యాపకాలూ ఉంటాయి. అంత మాత్రానికే వాళ్ళను అనుమానిస్తే ఎలా ...? ఒకవేళ నాకూ ఆఫీసులో పని వత్తిడి ఎక్కువై ఆలశ్యంగా వస్తే... కీచులాడుకుంటే ఏమెుస్తుంది చెప్పండి. ఒకరినొకరు అర్థం చేసుకోడంలో ఉంటుంది. ఇద్దరం ఉద్యోగస్తులం. ఇద్దరికీ బాధ్యతలుంటాయి". అంటున్న అనూరాధగారి మాటలకు అడ్డు తగులుతూ ...

"ఇంతకి మీ వారు రోజూ ఆలస్యంగా ఇంటికొస్తున్నారా... ?" అని అడిగాను.

"మీ మీద ఒట్టండీ ...ఆఫీసూ ... ఇల్లూ, ఇల్లూ...ఆఫీసు ... నాకు మరో వ్యాపకంలేదు!" అన్నారు అశోక్‌కుమార్!

= కృష్ణాజీ

మరో బానిస

డా. ముక్తేవి భారతి

అమ్మాయి చాలా బావుందని అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. తాంబూలాలు, పెళ్ళి వేడుకలు ఒకటొకటి త్వరత్వరగా అయిపోయాయి. అందాలరాశి అత్తవారింట్లో అడుగుపెట్టింది. పెదవి విప్పితే అలసిపోతుందని, కాలు కదిపితే కందిపోతుందని, క్షణ క్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటూ, పూలల్లో పెట్టి పూజించేసాడు రామం.

నెల రోజులు గడిచాయి. అందాలరాశికి తెల్లారిన దగ్గర నుంచీ విసుగ్గానే వుంది ఆ రోజు.


"నేను మా వాళ్ళ యింటికి వెడతాను" - జానీ, అదే జానకి అంది ముద్దు ముద్దుగా పడగ్గదిలోంచి బయటకొస్తున్న తన జీవిత భాగస్వామితో.

"అప్పుడేనా - అయినా నువ్వెడితే నేనెలా వుంటాను" గుండెలకి హత్తుకున్నాడు.

"కావాలంటే మీరూ రండి" రివ్వున గదిలోంచి బయటకెళ్ళిపోయింది జానీ.

* * * *

ఆఫీసునించి ఇంటికొచ్చిన రామానికి కాఫీ గ్లాసు చెల్లెలందిస్తుంటే చాలా చిరాకనిపించింది. గబగబా తాగేసి, పది నిమిషాల్లో బయలుదేరాడు రామం.



దగ్గర్లోనే వున్న అత్తవారిల్లు మరి దూరంగా అనిపించింది.

'జానీ' - గుమ్మంలో కొస్తూనే పిలిచాడు.

మరదలు ఎదురొచ్చింది. 'కూర్చోండి వస్తూంది' -

రామం కూర్చున్నాడు - కూర్చున్నాడు -కూర్చున్నాడు!!

'ఇంట్లో లేదా' - రామం లోపల గదిలో అడుగుపెట్టాడు. "ఊ -రండి" - సోఫాలో పడుకుని పత్రిక తిరగేస్తోంది జానీ. ఒక్క నిమిషం విస్తుపోయాడు. ఉన్నట్టుండి ఏమైంది!!

"నేనా యింటికి రాను బాబూ 'గారాబంగా దీర్ఘం తీసింది

"అంటే" -

'అదే - అబ్బ, ఆ ఇంట్లో అంతమందిలో నేనుండలేను' -

రామం షర్టు బటన్ను సరి చేస్తోంది.

"అంటే -

అదే - బోర్ - ఇలా చూడండి, ఇలా -' జానీ 'చేతిలో ఉన్న పత్రిక వంక చూసాడు రామం.

సోఫాలో కూచున్న భార్య, భర్త - కాళ్ళ దగ్గర చిన్న కుక్కపిల్ల - పక్కగా చక్కని టెలిఫోన్ - ఫ్లవర్‌వాజ్ - రామం పకపకా నవ్వాడు.

'ఏమిటా నవ్వు - అవును ఇలా వుండాలి - చిలకా గోరింకల్లా'

"ఊ" - రామం ఎటో చూస్తున్నాడు. సమస్య అర్థమయిపోయింది. చిన్న వయసులో పెద్ద ఉద్యోగం తెచ్చుకున్న తెలివైన రామం విషయాన్ని గ్రహించటం కష్టంకాదు.

"ఏం చేద్దామంటావ్" -

"యూ సిల్లీ - నే చెప్పాలా' రామం చెంపలు నిమిరింది. జుట్టు సవరించింది.

"ఊ - చెప్పండి" - జానీ రామం ముఖంలోకి చూస్తోంది.

సహజంగా ఎవరినీ ఎదిరించలేడు. గట్టిగా మాట్లాడలేడు. అందాలరాశిని, అర్ధాంగిని ఏమంటాడు - రామం ఆ రాత్రి అక్కడే వుండిపోయాడు. తెల్లారి అక్కడ నుంచే 'ఆఫీసుకెళ్ళిపోయాడు.

* * * *

'అదేమిటిరా - అలా' చెప్పకుండా ఇద్దరు ఇంటికి రాకపోతే నేను, నాన్న మీ కోసం ఎంతసేపు ఎదురు చూస్తాం, ఎంతసేపు మీ కోసం భోజనం చేయకుండా కూచుంటాం -' ఇంట్లో అడుగుపెడుతుంటే తల్లి గొంతు.

"ఏది మీ ఆవిడ" -

రామం మాట్లాడలేదు -

ప్రస్తుతం వలలో చిక్కుకున్నాడు. బయటకు రావటం తేలిక కాదు - ఒక బంధం దూరం చేసుకుని, ఒక బంధం దగ్గర చేసుకోవాలి - ఏది, ఏది?? -

తనని ఈ స్థితికి తేవడానికి నాన్న పడ్డ కష్టాలు - తనకి తెలుసు. తన తమ్ముడికి చదువు, చెల్లెలికి పెళ్ళి చేయటంలో తనకున్న బాధ్యత తనకి తెలుసు -

అయినా కన్న ప్రేమకి దూరమవటమా -

భార్యకి దాసుడవటమా -

రాత్రంతా నిద్ర పట్టని రామం తెల తెలవారుతుండగా తండ్రి గదిలో అడుగుపెట్టాడు.


'నాన్న' - రామం గుండె దడ దడలాడుతోంది.

'చెప్పు' - ఏమిటి విశేషం -

రామం మాట్లాడలేదు.

'ఈనాటి వరకు పెరిగిన బంధాన్ని కట్ట కట్టి గుండెల్లో అట్టడుగున పడేయాలనుకుంటున్నాను -

అందమైన గూడు కట్టుకుని మనసు చంపుకు



బతికేయాలనుకుంటున్నాను - రామం గుండె దాటి బయటికి రాలేదు'ఈ మాటలు

'ఏమిటో చెప్పు' - తండ్రి రామం ముఖంలోకి చూసాడు ముఖం పక్కకు పెట్టుకునే ఉన్న విషయం చెప్పాడు రామం తండ్రి మాట్లాడలేదు - రామం మాట్లాడలేదు గదిలో నిశ్శబ్దం భయమేస్తోంది.

"నీ యిష్టం" - ఒక్కటే మాట తండ్రి గొంతు నుంచి.

రామం ముఖం వెల వెలపోయింది. ఇది మరి బాధగా వుంది అయినా వారం రోజులు తిరక్కుండానే రామం వేరుపడిపోయాడు.

రంగు రంగు కర్టెనులు, పూల పూల దుప్పట్లు, అందమైన సోఫాలు, - అలంకరించిన ఇంట్లో అడుగు పెడుతుంటే చీకట్లో అడుగు పెడుతున్నట్లుగా ఒక్కసారి భయమేసింది రామానికి

* * * *

వారం వారం తండ్రిని చూడడానికి వచ్చేవాడు మొదట్లో రామం నెమ్మదిగా ఏ నెలకో ఓసారి రావటం మొదలైంది

'ఇద్దరం వెడదామా' - నసిగాడు ఓ సాయంత్రం.

'అబ్బ, బోర్ - మీరెళ్లండి' -

'నువ్వు ఒక్కర్తివీ ఎలా వుంటావ్ - నేనూ వెళ్లనులే' సిగరెట్టు ముట్టించాడు, తమ్ముడికి ఫీజు కట్టడానికి డబ్బు తక్కువైతే, తన స్నేహితుడు అప్పివ్వడం చూస్తూనే ఊరుకున్నాడు చెల్లెలు పెళ్లయితే అందరితో పాటు వెళ్లి వచ్చేసాడు . ఎక్కడో గుండె పట్టుకుంటోంది! - కానీ ఆ రోజు రామం అలా అరుస్తాడని ఊహించని జానీ విస్తుపోయింది.

"నీకెంత బానిసనయినా మనిషినే - మరిచిపోకు - నా తండ్రి పుట్టినరోజు కెళ్లడానికి నీ పర్మిషన్ కావాలా' - జానీ ఏదో అనబోయి నోరు వెంటనే మూసేసుకుంది రామం మెట్లు దిగి గబగబా వెళ్లిపోతుంటే, చూస్తూ నిలుచుంది జానీ చాలాసేపు

* * * *

మరో బానిస

"మమ్మీ - ఇది విషయం" - ముక్కు తుడుచుకుంది జానీ

"మరేం ఫరవాలేదు - సాయంత్రానికి వచ్చేస్తాడు చూడు నిన్నాదలి అతనేం చేస్తాడూ" - దీర్ఘం తీస్తూ, సిగపిన్నులు సర్దుకుంది తల్లి.

వారం రోజులయింది. రామం ఆఫీసు నుంచి తిన్నగా తండ్రి ఇంటికెడుతున్నాడు. ఆ రోజు ఆఫీసుకొచ్చిన జానీని చూసి ఆశ్చర్యపోయాడు రామం.

'ఏమిటిలా వచ్చావ్'

"మాట్లాడాలి' -

రామం సెలవు చీటీ ఇచ్చేసి బయటకొచ్చేసాడు

హోటల్లో కూచున్నారు.

మా వాళ్లేం అంత గతిలేని వాళ్లు కారు.'

' అంటే" -

'అదే - మా అమ్మ చెప్పమంది - మీరక్కడ నేనిక్కడ బాగాలేదు - ఏదో తేల్చుకుందామని" - అందంగా వుండే జానీ కళ్లు ఎరుపెక్కటంతో మరి అందంగా కనిపిస్తోంది

విడిపోదామనా" రామం నవ్వాడు.

'అవును - మనసులు కలవకుండా ." చిన్న కర్చీఫ్‌తో కళ్లొత్తుకుంది జానీ

"సాయంత్రం ఇంటికొచ్చేయ్' -

'మీరే రండి' - రక్కున లేచి వెళ్లిపోయింది జానీ

* * * *

'మీ మామగారొచ్చారు' - తండ్రి గదిలో నుంచే అన్నారు

'ఏమంటాడు'

'ఏమో - నాకేం అర్థంకాలే' -

"కానీ ఒక్క మాట విను, సాయంత్రం వెళ్లి ఆ అమ్మాయిని తీసుకుని నీ యింటికి నువ్వెళ్లు" - తండ్రి గొంతు గంభీరమైంది మరో మాటకి అవకాశంలేదు రామం గొంతు పూడింది!

అంతే - అదే రామం జీవితంలో మలుపు.

* * * *

కాలం గబగబా పరిగెడుతోంది -

రామం జుట్టులో ఒకటొకటి తెల్ల వెంట్రుకలు కనిపిస్తున్నాయి

"బజారు వెడదామా'

'నీ యిష్టం'

సినిమాకెడదాం -

'నీ యిష్టం'

అన్నం తినండి'

'నీ యిష్టం' -

'డాడీ, మీకు యిష్టం లేకపోయినా రావాల్సిందే - మమ్మీకి కోపమొస్తుంది" - పదిహేనేళ్ల రాజీ మాటలకి

'మీ యిష్టం' - రామం షర్టు తొడుక్కుని సిద్ధమవుతున్నాడు -

'మీకు తెలియదు - ఊరుకోండి" - జానీ కూతురు పెళ్లి విషయాలు తనే మాట్లాడుతుంది

'ఊ - సరే' - రామం చెప్పులు తొడుక్కుని జానీ వెంట నడుస్తున్నాడు

జుట్టుకు రంగేసుకోవోయ్ అంటున్నారు స్నేహితులు నిజంగానే రంగు వేసుకోవాలని తనకి వుంది కానీ,

'డై చాలా ఖరీదయిపోయింది - రంగు అనవసరం' జానీ పెదాలకు లిప్‌స్టిక్ పూసుకుంటోంది అద్దం ముందు నిలబడి.

"నిజమే - రంగు చాలా ఖరీదయిపోయింది వేసుకోను ఆ అద్దం ముందే నిలబడి తల దువ్వుకున్నాడు రామం

* * * *

ఎప్పుడైనా ఒంటరిగా డాబామీద చల్లగాలికి తిరుగుతుంటే ఎన్నో ఏళ్లనాడు, నీ యిష్టం అని తండ్రి అన్న మాట, ఆ గంభీరమైన గొంతు చెవికి వినిపిస్తుంది రామానికి ఆ నిముషం ఓ దీర్ఘమైన నిట్టూర్పు అలా గాలిలో గలిసిపోతుంది అంతే" □

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

1986 దీపావళి కథల పోటీ
మొత్తం బహుమతులు రు. 7,200/-

ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా దీపావళి కథల పోటిని నిర్వహిస్తున్నాము. గత ఏడాదికంటే ఈసారి బహుమతుల మొత్తాన్ని పెంచాము. గతంలో లాగే ఇప్పుడు కూడా సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన ఆరు కథలని అకారాది క్రమంలో ఆంధ్ర సచిత్ర వార పత్రిక దీపావళి సంచికలో, ఆ తరువాతి సంచికలో ప్రచురిస్తాము. అటు తరువాత పాఠకుల బాలట్ నిర్వహిస్తాము.

ముగింపు తేది : 16 ఆగస్టు 1986

పోటీలో ఎన్నికైన ఆరు కథలకు ఒక్కొక్క దానికి రు 700/- చొప్పున బహుమతి లభిస్తుంది ఆ తరువాత పాఠకుల బాలట్‌లో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో వచ్చిన కథలకి వరుసగా రు 750, రు 650/- రు 550/- వంతున అదనపు బహుమతులుగా అందజేస్తాము మిగిలిన మూడు కథలకి ఒక్కొక్క దానికి అదనంగా రు 350/- చొప్పున ప్రత్యేక బహుమతిగా ఇస్తాము

నిబంధనలు

1 కథా వస్తువు తెలుగు వారి సామాజిక జీవితానికి సంబంధించినదై ఉండాలి

2 కథ వ్రాత ప్రతి పన్నెండు అర రావు (ఎక్సర్ సైజుపుస్తకం పేజీక రెట్టింపు) పేజిలకి మించి ఉండకూడదు కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్‌పెన్‌తో రాయాలి వ్రాతప్రతిపై "1986 దీపావళి కథల పోటీకి అని మొదటి పేజీ పై భాగంలో స్పష్టంగా రాయాలి

3 అనువాదాలు, అనుసరణలు కాపీ కథలు పంపరాదు గతంలో ప్రచురింపబడిన రేడియోలో ప్రసారం అయిన ఇతర పత్రికలకి పరిశీలనకి పంపిన వాటిని పోటీకి పంపరాదు ఈమేరకి రచయిత(త్రు)లు హామి పత్రం రాసి సంతకం చేసి వ్రాత ప్రతితో పాటు పంపాలి హామి పత్రం లేని రచనలు పరిశీలింపబడవు ఆంధ్రపత్రిక సంస్థలోని ఉద్యోగులు, వారి బంధువులు ఈ పోటీలో పాల్గొనరాదు

4 రచయితలు, రచయిత్రులు కలం పేరుతో రాసినా తమ అసలు పేరు, పూర్తి చిరునామా వ్రాత ప్రతి మీద స్పష్టంగా రాయాల్సి ఉంటుంది

5 సంపాదకుని ఎన్నికలో బహుమతి పొందిన ఆరు కథలనీ ఆయా రచయిత(త్రు)ల పేర్లు లేకుండా ప్రచురిస్తాము తరువాత బాలట్ ఫలితాలతో పాటు వారి పరిచయాలని ఫొటోలతో సహా ప్రచురిస్తాము

6 పోటీలో బహుమతి పొందిన కథా రచయిత(త్రు)లు తమ ఫొటో జీవిత విశేషాల ప్రచురణకి అంగీకరించవలసి ఉంటుంది

7 రచనలపై వచ్చే ఎలాంటి పేచీలకైనా ఆయా రచయిత(త్రు)లే బాధ్యత వహించవలసి ఉంటుంది

8 పోటీకి పంపే కథలు 16 ఆగస్టు 1986కి గానీ ఆలోగా కానీ మా కార్యాలయానికి చేరేలా పంపాలి ఆ తరువాత అందిన వాటిని పోటీకి పరిశీలించటం జరగదు


9 పోటీకి పంపిన కథలని ఎటువంటి పరిస్థితులలోనూ తిప్పి పంపటం జరగదు కాబట్టి రచయిత(త్రు)లు వాటితో పాటు తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామా కల కవర్లు జతపరచి పంపనవసరం లేదు

10 పోటీలో బహుమతి పొందని కథలలో కొన్నిటిని సాధారణ ప్రచురణకి స్వీకరించి వీలు వెంబడి వాటిని ప్రచురించటం జరుగుతుంది ఆ విషయాన్ని ఆయా రచయిత(త్రు)లకి తెలియ చేస్తాము ప్రచురణకి స్వీకరించని కథల విషయంలో ఆయా రచయిత(త్రు)లకి తెలియ చెయ్యటం సాధ్యం కాదు వాటి విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకి అవకాశం లేదు

11 పోటీకి పంపే కథలని సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వార పత్రిక గాంధీనగరం, విజయవాడ-520 003 అన్న చిరునామాకి పంపాలి వ్యక్తుల పేర పంపరాదు కవరు పై భాగంలో '1986 దీపావళి కథల పోటీకి అని స్పష్టంగా రాయాలి

రచయిత(త్రు)లు అందరూ ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొని దీనిని జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము.


–సంపాదకుడు



"కృష్ణ పరమాత్మ"లో రాధిక

సినిమాని


"అర్ధ రాత్రి అనూరాధ"లో అనూరాధ




"కచదేవయాని"

"ఎన్నో గ్రంథాలు పరిశీలించి పకడ్బందీగా స్క్రిప్టును తయారు చేశాం. శుక్రాచార్యులకు సంబంధించిన కథకు ప్రాముఖ్యతఉంది. ఆడపిల్ల తండ్రి ఆవేదన ఏ యుగంలోనైనా తప్పదు. శుక్రాచార్యునికి ఇద్దరు పుత్రికలు. మత్స్యావతార కాలంలో ఊర్వసతి వల్ల కలిగిన పుత్రిక అరణ్యక.ఈమె దండకులనబడే వారిచే చెరిచి చంపబడింది. కూర్మావతారంలో జయంతి వల్ల కలిగిన దేవయాని కచునిచే వంచించబడింది. శుక్రుడుగా సత్యనారాయణ తన అనుభవాన్నంతారంగరించి పోసి నటిస్తున్నారు."

"సత్యాగ్రహం"లో సరిత, చల్లా రామకృష్ణారెడ్డి



శేషాలు






"చల్లని రామయ్య – చక్కని సీతమ్మ"లో రాధిక, మురళీమోహన్

అన్నారు సి. ఎస్. రావ్. ఈయన దర్శకత్వంలో ఎ. పరంధామరెడ్డి, ఎన్. జగ్గుబాబు నిర్మించే చంద్రోదయా ఆర్ట్ మూవీస్ వారి పై చిత్రంలో కోట శ్రీనివాసరావు, చక్రపాణి,గిరిబాబు, పి. జె. శర్మ, ద్వారకానాథ్, జీవా, ప్రభ, విజయ, రంజని, శ్రీవిజయ, ప్రమిలాజోషాయ్, సంధ్య, లక్ష్మిచిత్ర పాల్గొంటున్నారు. కొండవీటి వెంకట కవి సంభాషణల కర్త. కె. వి. మహదేవన్ స్వరకల్పనలో కొసరాజు, సితారామ శాస్త్రి గీతాలు రాశారు. పి. భాస్కరరావు ఛాయ, అనిల్ మల్నాడ్ కూర్పు, కె. వి. ఆర్. మూర్తి నిర్మాణతతో పి. ఎస్. గోవిందరావు సమర్పణ.

"పసుపుతాడు"లో తులసీరామ్, రాధ





"కెప్టెన్ నాగార్జున"లో నాగార్జున, ఖుష్బూ



"పదహారేళ్ళ అమ్మాయి"లో ఒక దృశ్యం



"మొనగాడు"లో ఒక దృశ్యం

"సంకీర్తన"

"సంగీత నృత్య ప్రధాన ప్రణయ గాథ. అక్కినేని నాగార్జున సరసన నాయికను త్వరలోనే ఎంపిక చేస్తాం. పూర్తిగా ఔట్ డోర్‌లో జూలై 1-10, ఆగస్టు 10-20, సెప్టెంబర్ 16 - అక్టోబర్ 5 షెడ్యూల్స్‌తో షూటింగ్ ముగుస్తుంది." అన్నారు గీతాకృష్ణ. ఈయన డైరెక్టర్ కె. విశ్వనాథ్ శిష్యుడు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో డాక్టర్ ఎం. గంగయ్య నిర్మించే కోణార్క్ మూవీస్ వారి పై చిత్రంలో శరత్‌బాబు, జె. వి. సోమయాజులు, రాళ్లపల్లి, వగైరా నటవర్గం. తనికెళ్ల భరణి మాటలు, ఇళయరాజా స్వరకల్పనలో వేటూరి, సీతారామశాస్త్రి గీతాలు రాశారు. నివాస్ ఛాయ, తోట శిల్పం, శేషు నృత్యాలు, రఘురాం ప్రొడక్షన్, అనిల్ మల్నాడ్ కూర్పుతో ఎం. వి. ప్రసాద్ సమర్పణ.



అప్పుడే నాకు పెళ్లేమిటి? వెయ్యి సినిమాల్లో నటించిన తర్వాతే చేసుకుంటాను!

"తేనె మనసులు" కృష్ణ 250వ చిత్రం

"ఎంత సాధారణమైన వ్యక్తి అయినా ఆశయాలలో అసాధారణ వ్యక్తి అవుతాడు. ఈ వ్యత్యాసమైన పాత్రలో కృష్ణ అనితరసాధ్యంగా నటించారు. ఈయన, జయప్రద, సత్యనారాయణ పాత్రల చుట్టూ కథ నడుస్తుంది." అన్నారు ఎస్. వి. రాజేంద్రసింగ్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. సి. ఎన్. చంద్రశేఖర్ నిర్మించే కె. సి. ఎన్.ఫిలిమ్స్ వారి పై చిత్రంలో సుహాసిని, జగ్గయ్య, నూతన్‌ప్రసాద్, గిరిబాబు, వీరభద్రరావు, నాగేష్, వై. విజయ ఇతర నటవర్గం. సత్యానంద్, వేటూరి, బప్పీలహరి, వి. ఎస్. ఆర్. స్వామి, భాస్కరరాజు, శీను, పప్పువర్మ, రాయప్రోలు గోపి, కంచర్ల పూర్ణచంద్రరావు, జగదీశ్, చిన్న, రాజన్ ప్రభృతి సాంకేతిక వర్గం.

శరత్‌ను డైరెక్టర్‌గా పరిచయం చేసే మిద్దే రామారావు చిత్రం "చాదస్తపు మొగుడు"

"అబ్బాయి, అమ్మాయి మనసులిచ్చి పుచ్చుకున్నాక మనువాడటం మామూలు విషయమే. అయితే, ఈ చిత్రంలోని హీరో ప్రేమించడంలోని థ్రిల్ తెలియకుండానే పెద్దలు నిశ్చయించిన ఓ అమ్మాయిని పెళ్లాడుతాడు. కాని, అతనికేమో ప్రేమికుడుగా గుర్తింపు పొందాలనే తపన, ఆరాటం. అది తప్పుకోవాలని మొదటి రాత్రే వధువుతో ఓ ఒప్పందం కుదుర్చుకుంటాడు. దైవవశాత్తు ఇద్దరూ ఒకే కాలేజిలో విద్యాభ్యాసం చేశారు గనుక తాజాగా అందరి ముందూ ప్రేమికులుగా గుర్తింపు పొందాలనే తన వాంఛను వెలిబుచ్చి ఆమెను సహకరించమని కోరుతాడు. భార్యను ప్రేయసిగా మార్చాలనే ప్రయత్నంలో ఎన్నో ఇడుములకు లోనవుతాడు. ఇలా భార్యాభర్తల మధ్య ఉత్పన్నమయ్యే చిన్న చిన్న అపోహలు, అలుకలతో తమాషాగా సాగుతుంది ఈ వెరైటీ సబ్జెక్ట్," అన్నారు మిద్దే రామారావు. ఈయన నిర్మించిన శ్రీ రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారి పై 11వ చిత్రంలో సుమన్, భానుప్రియ, కోట శ్రీనివాసరావు, రాజేష్, శుభలేఖ సుధాకర్, వేలు, వీరభద్రరావు, రాళ్ళపల్లి, పుచ్చా పూర్ణానందం, శ్రీలక్ష్మి, కల్పనారాయ్, బిందుఘోష్ పాల్గొన్నారు. సూర్యదేవర రామ్మోహనరావు కథకు సత్యానంద్ సంభాషణల కర్త. వేటూరి గీతాలకు చక్రవర్తి రాగమాధురిని కూర్చారు. ఎన్. సుధాకరరెడ్డి ఛాయ.

"చాదస్తపు మొగుడు"లో



సుమన్, భానుప్రియ

శాయికుమార్ శిల్పం, సలీం నృత్యాలు, రాఘవేంద్ర సంయుక్త దర్శకత్వం, ఎన్. వెంకటేశ్వరరావు - ఉదయ్ ప్రొడక్షన్, డి. వెంకటరత్నం కూర్పుతో దర్శకత్వ శాఖలో విశేషానుభవం గడించిన ప్రతిభావంతుడు శరత్ తొలిసారిగా దర్శకత్వం వహించిన చిత్రమిది.

సి. ఎస్. రావ్ దర్శకత్వంలో "అష్టలక్ష్మీ వైభవం"

"కె. ఆర్.విజయ ప్రధాన పాత్రధారిణి. మలయాళ చిత్రంలో జగద్గురు శంకరాచార్యగా అద్భుతంగా నటించిన మురళీమోహన్ మహావిష్ణువు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీకథ సమకూర్చారు," అన్నారు సి. ఎస్. రావ్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వల్లభనేని లక్ష్మీదాసు నిర్మించే శ్రీ దత్త సచ్చిదానంద ఫిలిమ్స్ వారి పై చిత్రంలో చంద్రమోహన్, రంగనాథ్, శివకృష్ణ, రమణమూర్తి, కాంచన, ప్రభ తదితరులు నటవర్గం. సుదర్శన భట్టాచార్య మాటలు, వేటూరి గీతాలు, కె. వి. మహదేవన్ సంగీతం,శ్రీకాంత్‌ఛాయ, నాగరాజన్ శిల్పం, వీరప్ప కూర్పు, విజయారావు సంయుక్త దర్శకత్వం నిర్వహిస్తున్నారు. జూన్ 26-30, జూలై 15-31, ఆగస్ట్ 15-30, సెప్టెంబర్ 15-30 వరకు నాలుగు షెడ్యూల్స్‌లో చిత్రీకరణ సమాప్తమవుతుంది.

జంధ్యాల దర్శకత్వంలో చిరంజీవి "చంటబ్బాయి"

"జూన్ నెలాఖరుకు షూటింగ్ పూర్తవుతుంది. జూలై రిలీజ్," అన్నారు జ్యోతి ఆర్ట్ పిక్చర్స్ భీమవరపు బుచ్చిరెడ్డి. ఈయన చిరంజీవి - జంధ్యాల కాంబినేషన్‌లో నిర్మించిన తొలి చిత్రం "చంటబ్బాయి"లో చంద్రమోహన్, జగ్గయ్య, సుధాకర్, వేలు, వీరభద్రరావు, భీమరాజు, సుహాసిని, అరుణ, శ్రీలక్ష్మి, అల్లు రామలింగయ్య, అల్లు అరవింద్ ఇతర నటవర్గం. మల్లాది వెంకట కృష్ణమూర్తి కథకుడు. చక్రవర్తి సంగీతం. లోక్‌సింగ్ ఛాయ, యు. వి. బాబు సంయుక్త దర్శకత్వం. మోహన్ ప్రొడక్షన్ వగైరా సాంకేతిక వర్గం.



"రాక్షసుడు"లో చిరంజీవి, రాధ

సినిమా



నెల్లూరు నెఫ్జావారు కేంద్ర సెన్సార్ బోర్డు మెంబరు శ్రీ టి. సుబ్బరామి రెడ్డిని సన్మానించి, "సాంస్కృతిక సామ్రాట్" బిరుదు ప్రధానం చేసిన జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ శివసాంబమూర్తి, ప్రక్కన నెఫ్జా సుందర రామిరెడ్డి.


సుబ్బరామిరెడ్డికి సాంస్కృతిక సామ్రాట్ బిరుదు

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ వారు జూన్ 1వ తేది, నెల్లూరు టౌన్ హాలులో శ్రీ టి. సుబ్బరామిరెడ్డిని ఘనంగా సన్మానించి బిరుదు ప్రధానము చేసినారు. ఆ నాటి సభకు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ శివ సాంబమూర్తి అధ్యక్షత వహించగా స్థానిక ఎం. ఎల్. ఏ. శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, డి.ఐ.జి. శ్రీ రామస్వామి, శ్రీ జె. కె. రెడ్డి, శ్రీ జె.వి.రెడ్డి పాల్గొన్నారు. నెఫ్జా తరఫున జిల్లా జడ్జి – శ్రీ శివసాంబమూర్తి-గారు సుబ్బరామిరెడ్డి గారిని ఘనంగా సన్మానించి. "సాంస్కృతిక సామ్రాట్" బిరుదును ప్రధానము చేసినారు. సన్మాన పత్రాన్ని నెఫ్జా సుందరరామిరెడ్డి చదివి శ్రీ జె.వి. రెడ్డి ద్వారా అందజేసారు. శ్రీ జె.కె. రెడ్డి సుబ్బరామిరెడ్డి గారికి మెమోంటోను అందచేసారు. డి.ఐ.జి. రామస్వామిగారు మాట్లాడుతూ సినిమాలలో పోలీస్ వారిని అసమర్థులుగానూ, హాస్యపాత్రధారులుగానూ, క్రూరంగాను చూపి అవమానించవద్దని కేంద్ర సెన్సార్‌బోర్డు సభ్యులు శ్రీ సుబ్బరామిరెడ్డిగారిని కోరినారు. సుబ్బరామిరెడ్డి-గారు మాట్లాడుతూ తన జన్మస్థలమైన నెల్లూరులో సన్మానము పొందటము తమ అదృష్టముగా భావిస్తున్నామని నెల్లూరును సాంస్కృతిక రంగంలో అభివృద్ధి పరుస్తామని అన్నారు. నెల్లూరుకు మెడికల్ కాలేజి తెచ్చేటందుకు తమ శాయశక్తులా కృషి చేసి సాధిస్తామని, టౌన్‌హాలును అతిరమణీయంగా తీర్చిదిద్దేటందుకు సహకారాన్ని అందచేస్తామని వాగ్దానం చేసినారు. రాష్ట్రంలో అతి పెద్దదైన సాంస్కృతిక సంస్థ నెఫ్జా ద్వారా సన్మానము బిరుదు ప్రధానము జరగడం తనకు గర్వకారణము అని అన్నారు. నెఫ్జా సుందర రామిరెడ్డి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది. □

అభిమాన తారలపై అ[illegible]

తను ధరించిన పాత్రకు జీవం పోసి ఆ పాత్రను ప్రేక్షకుల మనసుల్లో కలకాలం నిలిచి పోయేలా చేయగల "జయసుధ" నా అభిమాన తార.

"పండంటి కాపురం"లో చిత్ర రంగ ప్రవేశం చేసి ఇప్పటికి దాదాపు 200 చిత్రాలలో నటించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నది. తెలుగు చిత్ర రంగంలో సాటిలేని మేటి నవరస కథానాయిక "జయసుధ" – "జ్యోతి"లో అల్లరి పిల్ల, "ఆమె కథ"లో భర్తకు

ఎడబాటైన భార్య, "శ్రీవారి ముచ్చట్లు"లో అమాయక పడచు, "మేఘ సందేశం"లో భర్త అనురాగాన్ని పొందలేని స్త్రీ, "శక్తి"లో పండు ముదుసలి, "త్రిశూలం"లో దగాపడ్డ ఆడది పాత్రలు, ఆమె నటనకు తార్కాణాలు.

తన సరసన నటించే కథా నాయకుడితో సంబంధం లేకుండా తను నటించే పాత్రకే ప్రాధాన్యం ఇచ్చే "జయసుధ" అంటే నా కెంతో అభిమానం. తను ఇంకా మంచి పాత్రల్లో నటించాలని, చిత్రసీమ నుండి నిష్క్రమించే సమయం ఇది కాదనీ, తన భవిష్యత్తును అవార్డులతో పూల బాటగా మలుచుకోవాలనీ నా కోరిక!

– కె. రాజకుమారి, కంచికచర్ల

★ ★ ★

నా అభిమాన నటి రాధ. శక్తి, ఇద్దరు దొంగలు, అగ్ని పర్వతం, దొంగ, కొండవీటి రాజా మొదలైన





చిత్రాలలో నటించి గ్లామర్ తారగా ఎంతో పేరు తెచ్చుకున్నది. కాని కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితమగుట బాధాకరమైన విషయము. "నటనకు అవకాశ మున్న పాత్రలైతే అంద విహీనంగా కూడ నటించడానికి నేను సిద్ధమే" అని రాధగారు అన్నప్పటికి నటన కలిగిన పాత్రలు కరువైనవి.

"పల్నాటి సింహం" చిత్రంలో రాధ నటన కొంతవరకు తృప్తి కలిగించినది. "ముదల్ మరియాధై" (తెలుగులో "ఆత్మ బంధువు") చిత్రంలో రాధ నటన ప్రశంసనీయంగా ఉన్నదని విని ఆనందించుచున్నాను. కనుక అటువంటి పాత్రలు తెలుగు చిత్రంలో కూడ విరివిగా నటించి గ్లామర్ తారగానే కాక మంచి టాలెంట్ గల తారగా కూడ పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాను.

– డి. కనక దుర్గాభవాని, భీమవరం

★ ★ ★

శ్రీదేవి గారు హీరోయిన్‌గా చిత్ర రంగానికి వచ్చినప్పటి నుండి నేను ఆమె అభిమానినే. శ్రీదేవిలో అందం, ఆకర్షణే కాదు చక్కగా నటించగల ప్రతిభ కూడా ఉంది. ఇటు తెలుగు చిత్ర రంగములో మంచి పేరు తెచ్చుకొని, అటు హిందీ చిత్ర రంగములో కూడా నం. 1 హీరోయిన్‌గా వెలుగొందుతూ, తన విజయ పతాకాన్ని ఎగుర వేస్తున్న శ్రీదేవి గారి అభిమానినని చెప్పుకోవడానికి నేనెంతో గర్విస్తున్నాను. "కంచుకాగడా", "వసంత కోకిల", "పచ్చని కాపురం", జయం మనదే'లలో ఆమె నటన చాలా బాగుంది. జాతీయ అవార్డును తృటిలో

కోల్పోయిన "వసంత కోకిల" చిత్రం ఆమె నటనా వైశిష్ట్యానికి ఒక చక్కని నిదర్శనము. అయితే ఈ మధ్య కొన్ని హిందీ చిత్రాలలో శ్రీదేవి గారి వస్త్రధారణ చూస్తే, కొంత శృతిమించు తున్నారని చెప్పక తప్పదు. అలా కాకుండా "పచ్చని కాపురం", "జయం మనదే'లలో విధంగా అసభ్యతకు తావీయకుండా నటించాలి. తనలోని గ్లామర్‌నే కాకుండా నటనను కూడా వెలికి తీసుకొని వచ్చే మంచి పాత్రలను ఎన్నుకోవాలి. గత 3 సం.గా శ్రీదేవిగారు తెలుగు చిత్రాలలో చాలా తక్కువగా నటిస్తున్నారు. ఇది మా కెంతో నిరాశను కలిగిస్తుంది. ఇక ముందైనా సాధ్యమైనంత ఎక్కువగా తెలుగు చిత్రాలలో నటించాలని కోరుతున్నాను. తెలుగులో ఒకే హీరోతో కాకుండా అందరు హీరోల సరసన నటించాలి. మేకప్ విషయంలో కాస్త జాగ్రత్త తీసుకుంటే మంచిది. నా అభిమాన నటికి నేనిచ్చే సలహా ఏమిటంటే కథాబలం లేని చిత్రాలలో నటించ వద్దని. నృత్య ప్రధాన మైన చిత్రంలో శ్రీదేవిగారిని చూడాలని నా కోరిక.

– పి. ఎం. వి. భారతి, జ్ఞానపురం, విశాఖపట్నము.

నా అభిమాన నటి [illegible] తార ఆమె. [illegible] విజయాన్ని [illegible] నిరూపించు [illegible] "వందేమాతరం" చిత్రాన్ని [illegible] వాంఛతో ప్రేక్షకులు [illegible] "వందేమాతరం" [illegible] హృదయాలను [illegible]



మంచి వైవిధ్యమున్న [illegible] జీవం పోయాలని, [illegible] చిత్రము విజయ[illegible] అభిలాష.


– [illegible]

[illegible]

★ ★ ★

సుహాసిని నా అభిమాన [illegible] పాత్రను కూడా [illegible] వెన్నతో పెట్టిన విద్య [illegible] మనవరాలు", [illegible] పేర్కొన వచ్చు. [illegible] "సింధు భైరవి" [illegible] నటి అవార్డును [illegible] యని నిరూపించు [illegible] మైనది.

నా అభిమాన నటి [illegible] పాత్రల విషయంలో [illegible]



చూపుతున్నారు [illegible] వంటి చిత్రాలు [illegible] చూడక పోతే [illegible] భరత్" వంటి [illegible] పాత్రలు [illegible] నెన్నుకొని [illegible] చేసుకొని [illegible] సుస్థిర [illegible]

– [illegible]

సీరియల్

కాల్‌గర్ల్

దూరి వెంకటరావు

(గత సంచిక తరువాయి)

"సాయంత్రమౌతోంది. తొందరగా సింగారించుకో" లేపింది ఆ వ్యభిచార గృహ నిర్వహణాధికారిణి.

బాగా నిద్రపట్టిందేమో ఉలిక్కిపడి లేచింది సరోజ. ఆమె ఆజ్ఞానుసారం లేచి ముఖం కడుక్కుంది. చీర మార్చుకుంది. స్నో పౌడరు రుద్దుకుంది. మల్లెలు ముడుచుకుంది. గాజులు వేసుకుంది. పన్నీరు జల్లుకుంది.

మేకప్ పూర్తి చేసుకుని ద్వారం దగ్గర నిలబడింది. రెండు గంటలయినా ఏ విటుడూ అటు రాలేదు. అలవాటు లేని పని అవడం వల్ల కాళ్ళు పీకాయి. వంట్లో నీర్సం ఆవరించింది. అప్రయత్నంగా గదిలో కెళ్ళి మంచం మీద పడుకుంది.

ఎవరో పాసింజరు దభీలుమని తలుపు తోసుకుని లోనికి రావడంతో మగత నిద్రలో వున్న సరోజ త్రుళ్ళిపడి లేచింది.

"ఏమిటలా చూస్తున్నావ్?" అడిగాడు ఆ విటుడు.

ఆ వ్యక్తిని నఖశిఖ పర్యంతం పరీక్షించింది సరోజ. తెల్లటి పాలిస్టరు పంచె కట్టుకొని గ్లాస్కో లాల్చీ వేసుకున్నాడు. సన్నగా పొడుగ్గా వున్నాడు. సుమారు నలభై ఏళ్ళుంటాయి. ఇటువంటి అనుభవం పూర్తిగా కొత్త అవడంవల్ల అతనితో ఎలా మాట్లాడాలో తెలీక మౌనంగా వుండిపోయింది.

ఆమె ఏమీ మాట్లాడకపోవడంతో "నేనెవరో నీకు తెలీనట్లుంది. గుంటూరు గోల్డు మర్చెంటుని. తలచుకుంటే నీ ఒళ్ళంతా బంగారం చేసేయగలను. కొత్త పిట్ట వచ్చిందని తెలిసి మోజుపడి వచ్చాను. కంగారుపడకే" అన్నాడు ఆమెను సమీపిస్తూ.

అతని మెడలో బంగారం లాకెట్టు వ్రేలాడుతోంది. నాలుగు వేళ్ళకు నాలుగు ఉంగరాలు జిగేల్ జిగేల్‌మని మెరుస్తున్నాయి. సందేహంలేదు. వాడు చెప్పినట్లు బంగారు పిచ్చుకే.

"రండి" ఎంతో గౌరవంగా లో పలికి ఆహ్వానించింది సరోజ.

వెంటనే అతడు తలుపులు దగ్గరగా చారవేసి ఆమెను బలంగా హృదయానికి హత్తుకున్నాడు.

"తొందరెందుకు? రాత్రంతా వుంటావుగా. ముందు తొందరపడితే తర్వాత చప్పున చల్లారిపోతావు" అని అతడిని ప్రక్కకు నెట్టి కుర్చీలో కూర్చోపెట్టింది.

జరిగిన కథ – 6: సరోజకు టైపిస్టుగా ఉద్యోగం వస్తుంది. కానీ ఆ ఆఫీసులో పని చేయడం ఒక సమస్య అయిపోయింది సరోజకు. ఉద్యోగానికి రిజైన్ చేసేసినా చావు బ్రతుకుల్లో వున్న తండ్రిని కాపాడుకోవడానికి డబ్బు అవసరమై ఆ ఆఫీసు మేనేజరుకి లొంగిపోతుంది సరోజ. ఆమె డబ్బు తీసుకుని మందులు కొనుక్కొని వచ్చేటప్పటికి తండ్రి మరణించాడు. తమ్ముడి శ్రేయస్సుకోరి రవితో పెళ్ళికి నిరాకరించింది. ఉద్యోగాన్వేషణలో తిరిగి ఇంటికి వస్తున్న సరోజ నలుగురు కిరాతకుల చేతుల్లో పడింది. వారు ఆమెను ఒక వేశ్యకు అమ్మేసి వెళ్ళిపోతారు. వేశ్యా గృహంలో తన పరిస్థితికి దుఃఖించసాగింది సరోజ.

పెళ్ళికొడుకులా హుందాగా కూర్చున్నాడా వ్యాపారి.

ఏపిల్ పండు కోసి ముక్కలు తినిపించింది. చేతికి మల్లెపూల దండకట్టింది. తలమీద పన్నీరు జల్లింది. అతని షర్టు గుండీలు సవరిస్తూ ప్రేమగా అతని కళ్ళల్లోకి చూసింది.

ఆమె చేష్టలకు మంచులా కరిగిపోయాడు.

"నువ్వు నాకు బాగా నచ్చావు. ఏ వూర్తు మనది?" ఆమె నడుం చుట్టూ చేయి వేస్తూ అన్నాడు.

"పెద్దాపురం" అంది గోముగా.

"అలా చెప్పు. నిన్ను చూడగానే అనుకున్నాను. పెద్దాపురం సరుకేనని. లైటుతీసేయి మరి"

"శోభనపు పెళ్ళికొడుకులా ఎందుకా తొందర? ముందు సినిమాకెళ్ళి ఖుషీ చేద్దాం"

"తర్వాత మజా చేద్దాం ... అంతేగా?"

"ఊఁ ..." అంది సరోజ అతని చొక్కా గుండీలు సవరిస్తూ.

"ఐతే పద" ఆమె చేయి పట్టుకుని ఈవతలకొచ్చి "పార్వతమ్మా!" గట్టిగా పిలిచాడు వ్యాపారి.

"ఏం బాబూ? ఏం కావాలి?" వినయంగా అడిగింది పార్వతమ్మ.

"మేం మొదటి ఆటకు వెళుతున్నాం"

"అమ్మాయితోనా?"

"కాదు. నీతో ... ఏమిటా ప్రశ్న" వెటకారమాడాడు.

"ఆ పిల్ల ఈ రోజే చేరింది. కొత్త"

"ఐతేనేం నాది పూచి"

"సరే మీ యిష్టం. జాగ్రత్త"

ఇద్దరూ రిక్షా ఎక్కారు. దారిలో మాంచి రెస్టారెంటుకు తీసుకెళ్ళి టిఫినిప్పించాడు. వాళ్ళు సినిమాహాలు చేరుకొనేసరికి ఆరున్నరైంది. అప్పుడే న్యూస్‌రీలు కమెన్సైంది.

వ్యాపారి బుకింగ్ కౌంటరు వద్దకెళ్ళి రెండు రిజర్వుడు టిక్కట్లు తీసాడు.

పిక్చరు ప్రారంభమయింది. సినిమా చూస్తున్నంతసేపూ అతనేం చేస్తున్నా అభ్యంతరం చెప్పలేదు సరోజ.

ఇంటర్‌వెల్ అవగానే ఆ వ్యాపారి సరోజకి డ్రింక్స్ ఇప్పించాడు. చాక్‌లెట్లు తినిపించాడు.

మళ్ళీ ఆట మొదలైంది.

సినిమా చూడటంలో లీనమయ్యాడు వ్యాపారి.

మూత్రవిసర్జన చేసుకొస్తానని చెప్పి బయటకొచ్చింది సరోజ.

ఆమె కాళ్ళు నడుస్తూ వుంటే పైకి తేలిపోతున్నట్లున్నాయి. గుండె దడదడా కొట్టుకొంటోంది. చెమటలు పట్టిన ముఖాన్ని చీర చెంగుతో వత్తుకుంది. బెదురు చూపులతో అటూ ఇటూ చూసింది. మెల్లగా రిక్షా ఎక్కి పారిపోవాలనుకుంది. అంతలోనే ఆమె కాళ్ళకు ఎవరో బంధం వేసినట్లు ఆగిపోయింది.

ఎదురుగా కేంటీను దగ్గర గంగులు బీడీ త్రాగుతూ తన వైపే చూస్తున్నాడు. వాడి ప్రక్కనే నిలబడ్డ రత్తయ్య టీ త్రాగుతూ తనను లోపలకెళ్ళమన్నట్లు కళ్ళతో సైగ చేసాడు. గళ్ళ లుంగి, చారల బనీను, మెడలో ఎర్రని రుమాలు, చేతిలో కర్ర. యమకింకరుడిలా కనిపించాడామె కళ్ళకు.

సినిమాహాలు ఆవరణంతా విద్యుద్దీపాలతో పట్టపగలులాగుంది. హాలు దగ్గర్లో ఎన్నో కిళ్ళీ కొట్లు, టీ కొట్లున్నాయి. రెండవ ఆటకు వెళ్ళే జనం టిక్కట్లు దొరుకుతాయో లేదోనన్న బెంగతో ముందుగానే బుకింగ్ దగ్గర బారులు తీరి నిలబడ్డారు.

అక్కడ వాతావరణమంతా గమనించిన సరోజకు ఎక్కడ లేని ధైర్యం వచ్చింది. అంతే, పరుగులాంటి నడకతో ముందుకు సాగింది.

రాత్రి తొమ్మిదవుతున్నా ఇంకా రోడ్డు మీద జనసంచారం తగ్గలేదు

ఓ క్షణం ఆగి వెనుదిరిగి చూసింది.

ఆ నరాంతకులిద్దరూ తనను వెంబడిస్తున్నారని, అదునుకోసం ఎదురు చూస్తున్నారని తెలుసుకొని భయపడిపోయింది. మళ్ళీ అంతలోనే ధైర్యం

తెచ్చుకుంది. ఇంత సందడిగా వున్న రోడ్డు మీద తనను బలవంతంగా తీసుకెళ్ళలేరు. అదే జరిగితే తను గట్టిగా అరుస్తుంది. నలుగురూ గుమిగూడుతారు. తన అవస్థను చెప్పుకుంటుంది. విషయం తెలుసుకున్నాక వాళ్ళకు దేహశుద్ధి చేస్తారు. పోలీసులకప్పజెప్పుతారు. ఐనా తను వాళ్ళను తప్పించుకుని ఇల్లు చేరుకోగలదా? వాళ్ళిప్పుడు తననేమి చేయలేక పోయినా తన నివాసమెక్కడో పసిగట్టి అదును చూసుకుని మరోసారి లాక్కుపోవచ్చు. అందువల్ల తను ఎక్కడుండేది వాళ్ళకు తెలీకూడదు.

ఇలా, పరి పరి విధాల ఆలోచిస్తూ సరోజ ముందుకు సాగింది. అంతలో బాజాభజంత్రీలతో, గేస్ లైట్లతో పెళ్ళి వూరేగింపు ఎదురైంది.

ఆ గుంపులో కలిసిపోయి తనను వెంబడిస్తున్న రౌడీలను తప్పించుకుంటే బావుంటుందన్న ఆలోచన మదిలో మెరుపులా మెరిసేసరికి ఆమెకింకా ధైర్యం వచ్చింది. మరింత వేగంగా ముందుకెళ్ళింది.

పెళ్ళి బృందంలోంచి బయటపడింది సరోజ. గంగులు, రత్తయ్య కూడా వెయ్యి కళ్ళతో ఆమెను కనిపెడుతూ వెనకనే నడవసాగారు.

సరోజ మరో మలుపు తిరిగింది. ఆ వీధి నిర్మానుష్యంగా వుంది. స్ట్రీట్ లైట్లున్నాయి గాని జనసంచారం లేదు. ఆమె గుండెలు భయంతో దడ దడా కొట్టుకుంటున్నాయి.

ఒకమారు వెనుతిరిగి చూసింది. ఆ రౌడీలు తనవైపే పరుగెత్తుకొస్తున్నారు. ఆమె ఆందోళన అధికమయింది. అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని తను కూడా పరుగు లంఘించుకుంది. ఉన్న సత్తువనంతా కూడదీసుకుని అలా ఎంతసేపు పరిగెత్తిందో తనకే తెలీదు. ఆయాసంతో ఆమె ప్రాణాలవిసి పోయాయి. అంతులేని చమటకు ఆమె జాకెట్టు తడిసిపోయి శరీరానికి అంటుకు పోయింది. కాళ్ళు తడబడుతున్నా, కడుపులో ప్రేగులు బాధతో చుట్టుకు పోతున్నాసరే పరుగెత్తుతూనే వున్నది. ఎలాగైతేనేం చివరకు జెమినీ సర్కస్ ప్రాంగణం చేరుకుంది. అక్కడ నుండి తన నివాసం. చేరుకోవాలంటే మరో రెండు మైళ్ళు పోవాలి తనికనడిచే శక్తిని కోల్పోయింది.

చుట్టూ కలియజూసింది సరోజ. ఆ రౌడీలు కనుచూపు మేరలో ఎక్కడా కనిపించలేదు. సర్కస్ రెండవ ఆట ప్రారంభమైనట్లుంది పైన జనం ఎక్కువగా లేరు. కాఫీ కొట్లు, కిళ్ళీ కొట్ల వద్ద కొద్దిమందున్నారు. లోపల ఏవో ఫీట్సు జరుగుతున్నట్లు మ్యూజిక్‌పైకి స్పష్టంగా వినబడుతోంది బుకింగ్ మూసేసారు.

సరోజ మెదడులో ఉన్నట్లుండి ఒక మంచి ఆలోచన తళుక్కున మెరిసింది. అంతే, గభాలున సర్కస్ టెంట్‌లోకి దూరిపోయింది. గేటుకు కాస్త దూరంలో నిలబడి ఎవరితోనో మాట్లాడుతున్న గేటుమేను సరోజ లోనికెళ్ళడం గమనించలేదు. లోపలకెళ్ళిన సరోజా చుట్టూ చూసింది. కూర్చునేందుకు ఏ కుర్చీ ఖాళీగాలేదు. అన్ని సీట్లలో అందరూ వున్నారు నలువైపులా చూసుకుంటూ ముందుకెళ్ళింది

ఒక దగ్గర స్థంభం అడ్డు వస్తుందని కాబోలు అక్కడ ఎవరూ కూర్చోలేదు. ఐదారు కుర్చీలు ఖాళీగా వున్నాయి తలదాచుకునేందుకెళ్ళిన తనకు ఏ స్థలమైతేనేం అనుకుని అక్కడో కుర్చీలో కూలబడింది.

ప్రేక్షకులందరూ సర్కస్ చూడ్డంతో లీనమై వున్నారు. ఎన్నో ఫీట్సు జరుగుతున్నాయి. సర్కస్ మాస్టరు హంటరు ఝుళిపిస్తూ పులుల్ని బల్లల మీద కూర్చోపెడుతున్నాడు. ఒక పులి అతను చెప్పినట్లు చేయక అల్లరిపెడుతోంది. వాడు దానినెలా లొంగదీస్తాడా అని జనం మంత్రముగ్ధులై



చూస్తున్నారు. చివరకు ఎలాగైతేనేం ఆ పులి తన యజమాని మాట వినక తప్పలేదు. మధ్య మధ్యన బఫూన్లు తమ హాస్య చేష్టలతో అందర్నీ నవ్విస్తున్నారు. ఎలుగుబంటి సైకిలు త్రొక్కడం, జీపు జంపింగ్ ఇలా వరుసగా ఎన్నో ఆసక్తికరమైన ఫీట్లు జరుగుతున్నాయి.

ఉన్నట్లుండి నలువైపులా మంటలు వ్యాపించాయి."సర్కస్ టెంటుకి నిప్పంటుకుంది పారిపోండి" అన్న అరుపులు వినిపించాయి. అంతలో నే కరంటు ఆగిపోయింది. జనం ఆహాకారాలు, పిల్లల ఏడుపులతో టెంటంతా ప్రతిధ్వనిస్తోంది. మంటలు మరింత ఉధృతమయ్యాయి. ఎవరికి వాళ్ళు పిడికిట్లో ప్రాణాలు పెట్టుకుని పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ తొక్కిసలాటలో పసిపిల్లలెందరో వాళ్ళ కాళ్ళ కింద పడి నలిగి బలైపోతున్నారు. తమ ప్రాణాలు రక్షించుకోవాలన్న తపనే తప్ప కాళ్ళ క్రింద పడ్డ పసివాళ్ళ గురించి ఎవరూ పట్టించుకోవడంలేదు. సరోజ కూడా తనకు నచ్చిన మార్గంలో బయటపడటానికి పరుగెత్తింది. ఎర్రటి మంటలు, నల్లని పొగతో వాతావరణమంతా ఎంతో భయంకరంగా మారిపోయింది. ఫైరింజన్లు వచ్చాయి. ఐనా మంటలను అదుపు చేయలేకపోతున్నాయి.

ఎలాగైతేనేం ప్రాణాలతో బయటపడింది సరోజ. గంగులూ, రత్తయ్య తనను వెతుక్కుంటూ ఎక్కడకు పోయారో ఏమిటో వారి జాడలేదు. దాంతో కొండంత ధైర్యం వచ్చింది. మౌనంగా ఇంటి ముఖం పట్టింది.

సరోజ ఇల్లు చేరుకొనేసరికి అర్ధరాత్రి పన్నెండు దాటింది. ఆదుర్దాగా గేటు తీసుకుని లోపలకెళ్ళింది. ఏ గదిలోను లైట్లు లేవు. బహుశా అందరూ గాఢ నిద్రలో వుండి వుంటారు. బయట కూడా చీకటిగా వుంది. తనను చూసి ఎవరో అనుకుని కుక్కలు మొరిగాయి. గతుక్కుమంది సరోజ. భయంతో గుండెలు స్పందించాయి. తనుండే గదికి తాళం కప్ప చూసి ఆశ్చర్యపోయింది. ఈవేళప్పుడు చంద్రం ఎక్కడికి వెళ్ళినట్లు? కొంపతీసి ఆ రౌడీలు తనను రప్పించుకోడానికి తమ్ముణ్ణి లాక్కుపోలేదు కదా! కేవలం తన ఆరాటం తప్ప వాళ్ళకెట్టి పరిస్థితులలోను తన నివాసం కనుగొనే ఆస్కారంలేదు.

అలాంటప్పుడు తను భయపడటంలో అర్థం లేదనుకుంది. కుక్కలు దూరంగా నిలబడి ఇంకా మొరుగుతూనే వున్నాయి వాటి అరుపు విని ప్రక్క గదిలోని వ్యక్తి తలుపు తీసుకుని బయటకు వచ్చాడు

"మీరొస్తే తాళం ఇమ్మన్నాడు మీ తమ్ముడు" అంటూ సరోజ చేతిలో తాళం చెవుంచాడా వ్యక్తి

"చంద్రం ఎక్కడికెళ్ళాడు?" ఆందోళనగా అడిగింది సరోజ

"సర్కస్‌కి వెళుతున్నట్లు చెప్పాడు" అని తన పనింక పూర్తి అయినట్లు తలుపేసుకున్నాడా వ్యక్తి.

"సర్కస్‌కా!" మతి పోయిందామెకు ఊళ్ళో వున్నది జెమినీ సర్కస్ ఒక్కటే. ఆమె పైప్రాణాలు పైకి పోయాయి.

"తమ్ముడూ!" అంటూ గేటు తీసుకుని పిచ్చిదానిలా రోడ్డు మీదకు పరుగెత్తింది.

సరోజ జెమినీ సర్కస్ ఆవరణలో ప్రవేశించేసరికి ఒంటి గంటయింది. ఫైర్ ఏక్సిడెంటు అవడంవల్ల కరంటు లేదు. గేస్ లైట్లు పట్టుకుని మృతదేహాన్ని వెలికి తీస్తున్నారు పోలీసులు. తమ పిల్లల్ని, ఆత్మీయుల్ని పోగొట్టుకున్న అభాగ్యులెందరో లబోదిబోమని ఏడుస్తూన్నారు. ఆ టైములో ప్రేక్షకులతో, లైట్లతో కళ కళలాడుతూండవలసిన ఆ ప్రాంగణం పీడితుల ఆర్తనాదాలతో వల్లకాటిలా తయారైంది. శోక దేవత తనదే గెలుపన్నట్లు నృత్యం చేస్తోంది. ఎన్నో జంతువులు పరశురామప్రీతయ్యాయి. బోలెడంత నష్టం వాటిల్లిందని సర్కస్ మేనేజరు పోలీసు వాళ్ళకు రిపోర్టు ఇస్తున్నాడు.

సరోజ "చంద్రం ... చంద్రం ..." అంటూ ఆ ప్రదేశమంతా గాలించింది కాని తమ్ముడి జాడే లేదు. నిశ్శహాయురాలై ఏడుస్తూ కూర్చుంది.

"అమ్మా మీవాళ్ళెవరైనా ఈ ప్రమాదంలో చిక్కుకున్నారా?" అడిగాడు పోలీసు ఇన్స్పెక్టరు.

"ఔనండి. మా తమ్ముడు సర్కస్ చూడ్డానికెళ్ళాడు. ఇంకా ఇంటికి తిరిగి రాలేదంటే బెంగగా వుంది. ఈ మంటల్లో ఏమైపోయాడో ఏమిటో"

"ఇక్కడున్న మృతదేహాలన్నీ పరిశీలించారా?"

మరి మాటలు రాక "ఊ"(అన్నట్లు తలూపింది సరోజ.

"ఐతే గవర్నమెంటు ఆసుపత్రికెళ్ళండి. గాయపడిన చాలామందిని ఇప్పుడే ప్రభుత్వాసుపత్రికి చేర్చాం. బహుశా మీ తమ్ముడు బ్రతికే వుండొచ్చు. వెళ్ళమ్మా. తొందరగా వెళ్ళు" అన్నాడు ఆమె బాధలో భాగం పంచుకొంటున్నట్లుగా.

అతని మాట ప్రకారం గవర్నమెంట్ హాస్పిటల్‌కు వెళ్ళింది సరోజ

ఆసుపత్రిలో ఏడుపులు పెడబొబ్బలు వినిపిస్తున్నాయి. గబ గబా లోపలకెళ్ళింది. సగం కాలిన వాళ్ళు, చావుబ్రతుకుల మధ్య వ్రేలాడుతున్న వందలాది పీడితులు బెడ్స్ మీద చలనం లేకుండా పడున్నారు. నర్సులు మందేసి కట్టు కడుతున్నారు. డాక్టర్లు స్టెతస్కోప్‌తో పరీక్షిస్తున్నారు.

అక్కడి భయంకర వాతావరణం చూసిన సరోజకు గుండె ఆగిపోయినట్లైంది. ఐనా ధైర్యం తెచ్చుకొని హాస్పిటలంతా గాలించడం మొదలుపెట్టింది.

ఒక దగ్గర క్రింద పడుకున్న కుర్రవాణ్ణి పరీక్షిస్తున్న డాక్టర్ని చూసి అటువైపు పరుగెత్తింది సరోజ.

ఆ అబ్బాయి ఎవరో కాదు. చంద్రమే.

"తమ్ముడూ!" అంటూ దిక్కులు పిక్కటిల్లేటట్లు అరిచింది.

"ఈ అబ్బాయి మీ వాడేనా?" అడిగాడు డాక్టర్.

"ఔనండి. మా తమ్ముడే. ఎలా వుంది వాడికి? ... బ్రతుకుతాడా? ..." ఎంతో ఆదుర్దాగా అడిగింది సరోజ.

"తొక్కిసలాటలో ఇతని గుండెకు బలంగా గాయం తగిలింది. హార్ట్ ఆపరేషన్ చేయవలసి వుంటుంది."

"డాక్టర్, ఏ ఆపరేను చేసైనా నా తమ్ముణ్ణి బ్రతికించండి. ఈ లోకంలో నాకు వాడు, వాడికి నేనూ తప్ప మరెవరూ లేరు సార్" చేతులు జోడిస్తూ నమస్కరించింది సరోజ.

"ఈ ఆపరేషను ఇక్కడ సాధ్యం కాదమ్మా. ఎటెంప్ట్ చేసినా సక్సస్ అవుతుందన్న నమ్మకంలేదు. అందువల్ల నీకు అవకాశం వుంటే రాయవెల్లూరు

అగ్నిపర్వతాలు

పేదవాడి కడుపు కొట్టి తీర్వాలు నింపుకుంటే
అతని ఆకలిమంటల్లోంచి అవతరిస్తాయి అగ్నిపర్వతాలు

అల్పుడని అమాయకుణ్ణి అణగదీసి పాలిస్తే
అతని దీనపు అశ్రువుల్లోంచి అవతరిస్తాయి అగ్నిపర్వతాలు


అస్పృశ్యుడని ముట్టక అవతలికి తొలిగి తొలిగి పోతే
అతని అడుగు బాటల్లోంచి అవతరిస్తాయి అగ్నిపర్వతాలు

అస్త్ర బలం గర్వంతో అవతలవాణ్ణి గర్జిస్తే
అతని గుండెపోటులోంచి అవతరిస్తాయి అగ్నిపర్వతాలు

దేశభక్తుడి వేషంతో దేశాన్నే గుటక వేస్తుంటే
అతని పొట్ట చీల్చుకుని అవతరిస్తాయి అగ్నిపర్వతాలు

నరహిరణ్యకశిపుల పాలిటి నరసింహావతారంలా
ఎప్పుడో - ఎక్కడో - తప్పక - ఏదో అవతారంలో
ఆర్త రక్షణ కోసం అవతరిస్తాయి అగ్నిపర్వతాలు.

- ఏల్చూరి విజయరాఘవరావు



తీసుకెళ్ళి వైద్యం చేయించు. తప్పక నీ తమ్ముడు నీకు దక్కుతాడు. లేకపోతే కష్టం. చూస్తున్నావు కదా ఇతని కండిషను." అన్నాడు డాక్టరు.

తమ్ముడి ముఖంకేసి తదేకంగా చూసింది సరోజ. ఉండి ఉండి బరువుగా వూపిరి పీలుస్తున్నాడు చంద్రం.

"మీ సలహా తప్పక పాటిస్తాను. కాని అంతవరకు వాడు బ్రతికుంటాడో లేదో చెప్పండి" వేడుకున్నట్లుగా అన్నదామె.

"కొద్ది రోజుల వరకు ఇతనికి ప్రాణభయం లేదు. ఐతే హృదయం ఆగి ఆగి కొట్టుకోవటం వల్ల బాధ ఎక్కువగా వుంటుంది. తొందరపడితే మంచిది."

"రాయవెల్లూరు ఎక్కడుందో, వీడినెలా తీసుకెళ్ళాలో, ఎవర్ని సంప్రదించాలో అంతా అయోమయంగా వుంది డాక్టర్"

"రాయవెల్లూరు మద్రాసుకి సుమారు నూరు మైళ్ళుంటుంది. నువ్వు ట్రైనులో నైనా వెళ్ళొచ్చు. లేకుంటే బస్సులో నైనా ప్రయాణం చేయొచ్చు."

"నాలాంటి దాన్ని అక్కడ చూస్తారా డాక్టర్" ఎంతో దీనంగా వున్నాయి ఆమె మాటలు.

"నీకేం ఫరవాలేదమ్మా. అక్కడున్న హార్ట్ స్పెషలిస్టు డాక్టరు పరాంకుశశర్మని నాకు బాగా తెలుసు. ఇది యాక్సిడెంట్ కేసని, విధిగా టేకప్ చేసి కాపాడమని లెటరు వ్రాసిస్తాను. నీ దగ్గర ఫీజేమి తీసుకోరు. ఈ ఆపరేషను అతడు అవలీలగా చేసి పారేస్తాడు నీ తమ్ముడు నీకు దక్కుతాడు. వెళ్ళమ్మా. వెంటనే బయలుదేరి వెళ్ళు" అని ఉత్తరం వ్రాసి సరోజకిచ్చాడు డాక్టరు.

"మీ సహాయ సహకారాలకి కృతజ్ఞురాలను" అని చెప్పి కాగితం పుచ్చుకుని తమ్ముణ్ణి తీసుకుని రాయవెల్లూరు ప్రయాణమయింది

* * * * *

సరోజ రాయవెల్లూరు చేరేసరికి సాయంత్రం ఐదు గంటలయింది.

బస్సు దిగుతూనే చంద్రాన్ని ఒక బల్లమీద కూర్చోబెట్టింది. పగలంతా ప్రయాణ బడలిక వలన, ఆహారమేమి తీసుకోనందున ఎంతో నీర్సంగా వుంది. అడుగు తీసి అడుగు వేయలేనంత బలహీనమై పోయిందామె శరీరం. అతి కష్టం మీద కేంటీనుకెళ్ళి కప్పు టీ త్రాగి చంద్రం చేత కొద్దిగా బూస్ట్ త్రాగించింది. ఆ వూళ్ళో హాస్పిటలెక్కడుందో కేంటీను వాడి నడిగి తెలుసుకుంది.

వేడి వేడి తేనీరు గొంతుక దిగేసరికి కాస్త తెప్పరిల్లి, చంద్రాన్ని రిక్షా ఎక్కించి వాడడిగినంతా ఇవ్వడానికి వొప్పుకుని ఆసుపత్రికి తీసుకెళ్ళమంది.

మంచి బేరం దొరికినందుకు రిక్షావాడు సంతోషించి, ఉత్సాహంగా తొక్కుతూ ఇరవై నిమిషాలలో గమ్యాన్ని చేర్చాడు.

"క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ వెల్లూరు సౌత్ ఇండియా" అన్న బోర్డు గుమ్మడికాయంత అక్షరాల్తో సరోజకి కొట్టొచ్చినట్లు కనపడింది.

అది ఐదంతస్తుల భవంతి. ప్రతి అంతస్తు చేరేందుకు లిఫ్ట్ సిస్టముంది. హాస్పిటల్ వూరు మధ్యలో వున్నా చుట్టూ ప్రశాంత వాతావరణం గోచరిస్తోంది. తెలుపు ఆకుపచ్చ వర్ణంలో చూడముచ్చటగా వుందా బిల్డింగు. భారతదేశం నలుమూలలలో వైఫల్యం చెందిన మొండి కేసులన్నీ ఇక్కడ బాగు చేస్తారు. మానవుని అవయవానికొక విభాగం చొప్పున లెక్కలేనన్ని సెక్షన్లున్నాయి. ఒక్కొక్క విభాగంలో ఎందరో స్పెషలిస్టులు, మరెందరో డాక్టర్లు, నర్సులు పనిచేస్తున్నారు. ఇక్కడ ప్రతి ఆరు మాసాలకి డాక్టర్లు మారిపోతూ వుంటారు. ఆ హాస్పిటల్‌లో పని చేసే వైద్యులకు కావలసింది డిగ్రీలు కాదు. చక్కని అనుభవం. ప్రతిభా సామర్థ్యాలే వాంఛనీయం. పేషెంట్లు కొంతకాలం ఉండాలంటే వసతి సౌఖర్యం కూడా వుంది. రోజుకి ఎనిమిది రూపాయలు చెల్లించి సామాన్యుడు కూడా వుండగలడు. ఆ దగ్గర్లోనే కావాలనుకొంటే ఎన్నో లాడ్జీలు కూడా వున్నాయి. శారదా లాడ్జి తెలుగువాళ్ళకెంతో బావుంటుంది.

లంకంత వున్న ఆ హాస్పిటల్‌లో ఎక్కడికెళ్ళాలో, ఎవర్ని కలవాలో తెలియక నలువైపులా గమనిసూ . మెయిన్ గేటు వరకు వెళ్ళింది సరోజ.

గేటు దగ్గర ఒక పెద్ద మేపు ఉంది. అది ఆ హాస్పిటల్ ప్లాను. అందులో ఎన్ని విభాగాలున్నాయో అవి ఎక్కడెక్కడ ఎన్నో అంతస్తులో వున్నాయో, వాటికెళ్ళే మార్గాలు గుర్తించి వున్నాయి.

సరోజ పది నిమిషాలు మేపంతా క్షుణ్ణంగా పరిశీలించింది. రిక్షావాడి సహాయంతో చంద్రాన్ని మూడో అంతస్తులో వున్న హార్ట్ విభాగానికి తీసుకెళ్ళింది. హాస్పిటలు చూసి ఆశ్చర్యపోయింది. ఒక్కొక్క విభాగం ఒక్కొక్క పెద్ద ఆసుపత్రిలాగుంది. దేశం నలుమూలల నుండి ఎందరో తమ ప్రాణాలు కాపాడుకోవాలనే తపనతో అక్కడకి చేరుకుంటున్నారు.

(ఇంకా ఉంది)



పి.ఎస్.డి. ఎమ్మిగనూరు

★ నూతన సంవత్సర సందర్భంగా మీరేమైనా నూతన నిర్ణయాలు తీసుకున్నారా?

● లేదు. ఎలాగా నిలపెట్టుకోలేనని ఎన్నో సంవత్సరాల అనుభవం మీద తేల్చుకున్నాను.

★ విందులలో వినోదాలలో కాలయాపన చేసే యువతను సరిదిద్దే వారే లేరా?

● ఉన్నారు. వాళ్ళు వాళ్ళ స్వార్థం కోసం. యువశక్తిని మభ్య పెడ్తారంతే!

టి.ఆర్.కె.ఆర్. అనాసాగరం

★ మీరు మగవారిని ఎందుకు విమర్శిస్తారు- అసలు మీ విమర్శకు అర్థంకాని, ఆధారంగాని లేదంటాను. మీరే మంటారు?

● మీరనగానే సరిపోతుందా అంటాను! నా పాతకులే మంటారు? చెప్పండంటాను?!

పి.ఆర్.కె. కోటబొమ్మాళి

★ జయసుధ సమాధానాలు అన్నట్టు రామలక్ష్మి సమాధానాలు అని పేరు మారిస్తే బాగుంటుంది కదండీ!

● అప్పుడివి జయసుధ సమాధానాలయిపోతాయా ఏమిటి?! వస్తున్న ప్రతి కొత్త పోకడనూ అనుసరిస్తూ పోతే - అష్టావక్రుడి దోలు లాగా తయారయ్యే ప్రమాదం వుంది!

ఎస్.జి. తంబళ్లపల్లి

★ చరిత్ర అనగా నేమి?

● మనం సృష్టిస్తున్నదే - భవిష్యత్తులో చరిత్ర అంటారు!

సిహెచ్. ఎస్. రామకృష్ణాపూర్

★ ప్రతి మనిషిలోనూ కళ వుంటుంది కదా! మరి సినీనటుల కళకే ఎక్కువ గుర్తింపు రావడానికి కారణం?

● విస్తార ప్రచారం. సినిమాకు మించిన ప్రచార సాధనం - యింకోటి లేదు.

జి.వి.కె. మహబూబ్‌నగరు

★ కోర్టులలో భగవద్గీతపైనే ఎందుకు ప్రమాణం చేయిస్తారు?

● అంతటి ఉద్గ్రంథం యింకోటి లేదన్న నమ్మకం వల్లనై వుంటుంది. (బొత్తిగా ఏ అనుక్షణికం మీదో మరణ మృదంగం మీదో చెయ్యేసి ప్రమాణం చేస్తే బాగుండదు కదా?!)

జి.ఎమ్.యు.ఆర్. ఎమ్మిగనూరు

★ తాము తప్పు చేస్తున్నామని తెలిసి కూడా తప్పులు చేసే వారిని ఏమనాలి?

● బలహీనులు.

★ మనిషిలో మానవత్వం నశిస్తే?

● ప్రస్తుత పరిస్థితులలో సుఖంగా బ్రతికేస్తారు.

కె.ఎమ్.ఎస్. చిత్తూరు

★ మీకు కలం స్నేహంపై గల అభిప్రాయం ఒకసారి తెలిపారు. యింకా పూర్తిగా వివరించండి....

● ఎందుకు? ఈలోగా అభిప్రాయం మార్చుకున్నా ననుకుంటున్నారా?! కలం స్నేహితులు అలాగే మిగలడానికి చాలా సంస్కారం కావాలి. సభ్యత తెలియాలి. ముఖం కనబడదు గదా అని ఫోనులో అసభ్యంగా మాట్లాడే వారికి, తొప్పెడ్రసు యిచ్చాం కదా అని ఏ చెత్తో రాసే వారికి - మనం విలువలు బోధించలేం.

ఆర్. వి. ఎల్. భీమవరం

★ సృష్టిలో తీయనిది స్నేహమా? ప్రేమా?

● రెండూను. స్నేహం బాధలు సగం చేస్తే ప్రేమ సుఖాలు రెట్టిస్తుంది

ఎన్. డి. ప్రొద్దుటూరు

★ అక్కయ్యా, ఎక్కువ చదివిన అమ్మాయి తక్కువ చదివిన అబ్బాయిని పెళ్లి చేసుకోదు - కాని ఎక్కువ చదివిన అబ్బాయి తక్కువ చదివిన అమ్మాయిలను చేసుకుంటాడు - ఎందుకు?

● చదువుకి - సంస్కారానికి సంబంధం లేదు. కాని తక్కువతనం ఫీలయి తరువాత నస పెట్టడం ప్రారంభం అవుతుందని చదివిన అమ్మాయి తన కంటే తక్కువ చదివిన వాడిని చేపట్టడానికి జంకుతుంది. అదే తక్కువ చదివిన అమ్మాయిని చేసుకుని తన ఆధిపత్యం యినుమడిస్తుందని గర్వపడతాడు అబ్బాయి.

ఎల్.ఎన్.ఆర్. నర్సీపట్నం

★ ప్రేమించే స్త్రీని మనస్ఫూర్తిగా ప్రేమించు. ఆ స్త్రీని పొగడకు ..

● మనస్ఫూర్తిగా ప్రేమించడం కంటె పొగడ్త వేరే ఏం వుండదు కద.

ఎస్. ఏ. కలికిరి

★ పేదవాడు రానురాను పేదవాడిగాను, ధనవంతుడు రానురాను ధనవంతునిగాను అవుతున్నారు కారణం ఏమిటి?

● ఆర్థిక సూత్రాల ప్రభావం డబ్బు డబ్బుని పెంచుతుంది. లేమి లేమిని హెచ్చిస్తుంది. ఒక లిమిట్ దాటాక ధనం తరిగించడం కష్టం. అలాగే - ఒక గిరి దిగజారాక ధనం పెంచడమూ కష్టమే. తరిగేవాడిని ఆదుకోడం కంటే - పెరిగేవాడిని ఆదుకోడం ప్రభుత్వానికి లాభం. అందుకే ధనవంతులే - ధనవంతులౌతారు.

ఎ. పి. కోట

★ నేటి సమకాలిక సమాజ పరిస్థితులను విశ్లేషణ చేసిన వారుగా మీ అభిప్రాయం ఏమిటి?

● ఇదేదో 'సిద్ధాంత గ్రంథ భాష' లాగా వుందేమిటి సార్, మీ రడిగేది ఏమిటి? నేటి సమాజ పరిస్థితులపై అభిప్రాయమా?!


★ స్థితప్రజ్ఞుడు ఎవరు?

● దేనికి చలించనివాడు.


డి. ఎమ్. ఆర్. సికింద్రాబాదు

★ కొందరు అడగ్గానే బదులు చెప్పరెందుకో?

● ఓ క్షణం ఆలోచన ఓ గంట మాటల మిగులని నమ్మినవాళ్లు అలాగే వుంటారు □



స్టోన్ లిఫ్టింగ్ బవేరియనుల బల ప్రదర్శన!



జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలలో 254 కిలో గ్రాముల బరువు గల రాయిని 71 5 సెం. మి. పైకి ఎత్తిన ఒక బవేరియన్.

బవేరియా వారికి రాళ్ళు పైకి ఎత్తడం (స్టోన్ లిఫ్టింగ్) ఒక క్రీడ. అలాంటి యోధులంటే వాళ్ళకి అమిత గౌరవం. ఇటీవల జర్మన్ ట్రిబ్యూన్‌లో ఈ క్రీడా విశేషాలకి సంబంధించిన వ్యాసం ఒకటి పడింది. "టాసింగ్ బార్" అనే ఆటకి స్కాట్‌లాండ్‌లో ఎంతటి ప్రాముఖ్యత ఉందో బవేరియాలో స్టోన్ లిఫ్టింగ్ అనే ఆటకి అంతటి ప్రాముఖ్యత ఉంది. స్ట్రాంగ్ బీరు సేవించే కాలంలో బవేరియా వారు నిర్వహించే సాంప్రదాయకమైన స్టోన్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనడానికి కండలు తిరిగిన యోధులు మ్యూనిచ్‌లోని లోవన్ బ్రాకెల్లర్‌కి వస్తూంటారు

బీరు బాటిల్ శబ్దాలు, సిగరెట్ పొగల మధ్య సంగీతం వినిపిస్తుండగా, టేబుల్‌పై గ్లాసులు బీరుతో నిండుతుండగా వాళ్ళకి స్వాగత వచనాలు, ప్రోత్సాహక వాక్యాలు వినిపిస్తాయి.

స్టోన్ లిఫ్టింగ్‌లో శక్తినంతా ఉపయోగించి రాయిని సాధ్యమైనంత పైకి ఎత్తాలి. బరువును పైకెత్తడం ప్రారంభించగానే ఎంతవరకు పైకెత్తావని సూచించే తక్కెట కదలడం ప్రారంభించి ఎన్ని సెంటిమిటర్లు స్టోన్ పైకి లేచిందో సూచిక చూపిస్తుంది.

అనౌన్సర్ 24 అంగుళాలు అని ప్రకటించే వరకు, తాము ఎంత ఎత్తువరకు ఎత్తామనే సంగతి తమకే తెలీదు. తరువాత వేదిక దిగి వచ్చి టేబుల్‌పై కూర్చొని బీరు సేవిస్తూ వారు ఇతర పోటీదారులు ఎలా చేస్తున్నారో తిలకిస్తారు.

మ్యూనిచ్‌కి దక్షిణాన ఆల్పైన్ ప్రాంతంలోని ఆల్‌గవ్ నుంచి ల్యుడ్‌విగ్‌ఫ్రే అనే అతను బవేరియా హీరోగా పరిగణింప బడుతుండే వాడు. ఆయన పొట్టి తోలు ప్యాంటు తొడుక్కుని 6 అడుగుల ఎత్తులో, 280 పౌనుల దృఢకాయంతో ఉండేవాడు. అతను వేదికపైకి వస్తున్నాడంటే అందరి కళ్ళు ఆయనపైనే కేంద్రీకరింప బడి ఉండేవి

1948లో జన్మించిన జొహన్ స్ట్రేయర్ అప్పట్లో బవేరియాకి చెందిన ప్రముఖ స్టోన్ లిఫ్టర్. అతని ఫీట్స్ సాంప్రదాయక మైనవి. అతను నాలుగు వందల పౌనుల బరువైన రాయిని తన చేతి మధ్య వేలితో పైకెత్తేవాడని ప్రతీతి. 1879లో జిర్‌కస్ హర్ జాన్ అనే చోట ఆయన 289.5 కిలోల (648 పౌన్లు) రాయను పైకి ఎత్తాడు 1880 నుంచి 1883 వరకు ఆయన యూరప్‌లో పర్యటించి ప్రదర్శనల నిచ్చాడు. ఆయన వాడిన 22 పౌనుల బరువు గల చేతికర్ర, 11 పౌనుల బరువు గల ముక్కుపొడి డబ్బా, ఆయన ఎత్తిన రాయిలలో రికార్డు బ్రేకు చేసిన రాయి నేటికీ ఉన్నాయి. బవేరియా వారు తమ స్టోన్ లిఫ్టింగ్ హీరో, హీరోయిన్‌ల గురించి గర్వంగా తలుస్తారు. ప్రపంచ స్త్రీలలో అమిత దృఢకాయురాలు అని చెప్పబడే కాథ్‌చెన్‌బ్రిమ్ అనే ఆమె బవేరియాకి చెందిన మహిళే.

ఫీట్స్ గురించి బవేరియా రచయితలు రాసినంతగా ఇంకే ఇతర రచయితలు రాయలేదు. ఉదా: విజిడియస్ ట్రమ్ప్ అనే దృఢకాయుని జీవిత చరిత్ర, మరణం గురించి ల్యుడ్‌విగ్ గాంగొఫర్ ఒక నవల రాసాడు.


జొహన్ నెపోముక్ సెప్ బవేరియా వారి బలం గురించి వివరిస్తూ "వౌ స్ట్రాంగ్ ఓల్డ్ బవేరియన్స్ ఆర్" అనే ఒక నవల రాసాడు.

ల్యుడ్ విగ్‌ఫ్రే స్టోన్ లిఫ్టింగ్ సమయంలో పట్టు బాగుండడానికి అర చేతులకి మెగ్నిషియమ్ రుద్దుకుని కండలని సాగతీసుకొని వేదిక మీదకి వచ్చి ఇనుప హాండిల్‌ని పట్టుకొనే వాడు ఆయన మూలుగులు లౌడ్ స్పీకర్‌లో ప్రస్ఫుటంగా వినిపించేవి. మొదటి దశలో రాయి కొన్ని మిల్లి మిటర్లు మాత్రమే పైకి లేచేది. ఆఖరికి సూచిక ముల్లు 40, 50 సెంటిమిటర్లు ఎత్తు చూపేటంత రాయి పైకి లేచేది. ఆయన నుదుటిపై నరాలు ఉబ్బేవి

తరువాత పట్టును కొద్దిగా వదులు చేసేవాడు. రాయి కొద్దిగా క్రిందికి దిగేది. ఒక్కసారి బలాన్నంతా ఉపయోగించి రాయిని పైకి ఎత్తేవాడు. ఈ విధంగా శరీరాన్ని వెనక్కి విరిచి రెండుసార్లు చేసేవాడు. రాయి 86 సెం. మి. ఎత్తు లేచినట్లు సూచిక చూపించేది. తరువాత నెమ్మదిగా ఆ రాయిని దాని గాడిలోకి వదిలేసేవాడు. ఆయన వేదిక దిగి దిగడమే జనం ఆయన చుట్టు గుమికూడి తమ హర్షాన్ని తెలియ చేసేవారు, ఆయన మిత్రు లందరూ కూడా.

ఒకర్ని మించి ఒకరు చేయక పోయినా ఒకరి కొకరు ఎంత మాత్రం తీసిపోరు అని నిరూపించు కున్నారు. వీళ్ళలో లోవన్ బ్రాకెల్లర్‌లో జరిగే పోటీలో పాల్గొనడానికి మ్యూనిచ్‌కి ఆస్ట్రియా నుంచి వచ్చే ఒకతని ముందు మాత్రం ల్యుడ్‌విగ్‌ఫ్రే చిన్నవాడిగా కనిపించే వాడట. ఒక్క శరిర దారుఢ్యంలోనే గాక రాయి నెత్తే విధానంలో కూడా తేడా కనిపించేదట. ఆయన 254 కి. జి.ల రాయిని 30 సెం. మి. పైకెత్తి ఒక్క చేతితో పట్టుకొని ఇంకో చేత్తో తిరిగ్గా బీరు అందుకుని తాగి తరువాత రాయిని క్రిందికి దించేవాడట.

(ఓ. వి.)



పెద్దకథ

మిత్ర చతుష్టయం



బెంగ మూలం:
ప్రమథ చౌధురి
తెనుగుసేత:
ముక్కామల వెంకటేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

శీతేశ్ కథనం

నా స్వభావం సేన్ మనస్తత్వానికి పూర్తిగా చుక్కెదురని మీకందరికీ తెలుసు. ఆడవారిని చూడగానే నా మనసు చలిస్తుంది. దృఢకాయం లోపల ఎంతో దుర్బల మయిన మనసు వుంటుందనడానికి నేనే ఓ వుదాహరణ. విదేశాల్లో నేను నెలకోమారు ప్రియురాలిని మార్చేవాణ్ణి. అందుకు మీరంతా నన్నెంతో విమర్శించే వాళ్ళు. ఆకారణంగా మీ అందరితో తర్కించేవాణ్ణి. ఇపుడు నా మనసు తరచి చూస్తే మీరనేదే నిజమని అనిపిస్తోంది. నెల కోమారు కాకుండా రోజుకో కొత్త ప్రేయసితో ఎందుకు తిరగలేదా! అని నాకాశ్చర్యంగా వుంటుంది. స్త్రీజాతి మనశ్శరీరాల్లో వుండే శక్తి రోజూ నన్ను తనవైపు లాగేది. ఆ ఆకర్షణ శక్తి కొందరికి కనుల్లో వుండేది కొందరికి చిరునవ్వులో వుండేది. కొందరికి కంఠస్వరంలో, మరికొందరికి దేహదారుఢ్యంలో వుండేది. వాళ్ళ దుస్తుల్లోనే, వాటి శబ్దంలోనే నిగూఢ ఆకర్షణ శక్తి వుంటుంది. ఓనాడు ఒకామెను చూసి చలించి పోయాను. ఆమె పండు వెన్నెలాంటి దుస్తులు ధరించింది. మరోనాడు నీలిదుస్తులు ధరించగా చూసి ఆకర్షితుణ్ణయ్యాను. ఈ రోగం ఈ నాటికి నన్ను పూర్తిగా వదల్లేదు. అందెల రవళికి బందీ అయిపోతాను. దారిమధ్యన ఆగిన బండిలో వున్న స్త్రీ మూర్తిని వెదుకుతాయి నాకళ్ళు. గ్రీకు శిలా ప్రతిమల రూపంలో నిలబడిన భారత రమణిని

చూడగానే అటువైపు తిరిగి ఆమె ముఖాకృతిని చూడాలని ప్రయత్నిస్తాను. స్త్రీజాతి తమ ప్రతినిధిగా స్వీకరించి ఆరాధించే పురుష ప్రకృతి నాలో మూర్తీభవించిందని నా నమ్మకం. అయినా ఈ నాటికీ ఇతరులను పాడు చెయ్యలేదు, నన్నూ పాడు చేసుకోలేదు. 'డాంజువాన్' కున్న శక్తి సాహసాలు నాకు లేవు. ప్రపంచంలో వున్న సుందరాంగులంతా ఈ నాటికీ నీతి నియమాల అందాల అలమారిలో బంధించ బడ్డారు– వాళ్ళను చూడవచ్చు కాని అంటుకోరాదు! నాయవ్వనంలో ఈ అలమారి అద్దం ఒక్కటీ కూడ పగలగొట్టలేదు. అద్దం పగిలితే పెద్ద శబ్దం కాక తప్పదు. వాద వాడంతా చెడు పేరు. అదిగాక అద్దం పగలగొట్ట పోతే చేతికి దెబ్బతగలవచ్చు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఎటర్నల్ ఫెమినైన్‌ను ఒక్కరిలోనే దర్శించాలని సేన్ ప్రయత్నించాడు. నేను అనేక మందిలో! అంతే తేడా! ఫలితం ఒకటే. ఇద్దరికీ ఫలితం దక్కలేదు. అయితే ఇద్దరి మధ్యా తేడా ఒకటుంది. సేన్ లాంటి కఠినహృదయం ఏ స్త్రీ చేతిలో పడినా కఠినశిలను తొలిచినట్టుగా తన పేరు చెక్కవచ్చు. నాలాంటి తరుణ మనసు ఏ ప్రేయసికి చిక్కినా వేలితో సునాయాసంగా పేరు రాసుకోవచ్చు. ఆక్షణంలో మనసును చంచలంగా మార్చివేయగలరే గాని గుండెపై గాటు పెట్టలేరు వేలూ తొలగించవచ్చు. రేఖా చెరిపివేయవచ్చు అందువల్ల నా స్మృతిపథంలో ఒక్కరి మినహా ఏ సుందరి చిత్రమూ స్పష్టంగా లేదు ఓనాటి ఘటన నేనీ నాటికీ మరువలేను. ఏఘటనా జీవితంలో రెండు మార్లు సంభవించదు.

అపుడు నేను లండన్‌లో వుండేవాణ్ణి నెలసరిగ్గా జ్ఞాపకంలేదు. అక్టోబరు ఆఖరుగాని నవంబరు మొదటి వారంగానీ కావచ్చు. ఓనాడు ఉదయం నిద్ర లేచి బయటకు చూశాను. సూర్యకాంతి తగ్గిపోవడం వల్లనో, గ్యాస్ లైట్లు వెలగకపోవడం వల్లనో సాయంత్రమయినట్టుంది. పరిస్థితి అర్థంగాక వరండాలోకి వెళ్ళి బయటికి తొంగి చూశాను. వీధిలో నడుస్తున్నవాళ్ళ ముఖాలన్నీ గొడుగులచాటున దాక్కొని పోయాయి. వాళ్ళు వేసుకున్న దుస్తుల్ని బట్టి స్త్రీ పురుషులని తెలుస్తోంది. సూటిగా పోతున్న గొడుగులన్నీ పురుషులవనీ, ఛెంగు ఛెంగున దూకుతూ పోతున్నవన్నీ స్త్రీలవనీ పోల్చుకున్నాను. ఈ దృశ్యం చూసి వర్షం ఆరంభమయిందని అంచనా వేశాను. వర్షధార సన్నగా వుండటంతో కంటికి కానరావడంలేదు. సద్దుకూడా కావడంలేదు. వర్షం సగం పై నుండి కురుస్తున్నట్టూ, సగం కింద నుండే లేస్తున్నట్టుగా ఓ అసహ్యకర వాతావరణం సృష్టిస్తోంది. పొద్దున్నే నిద్ర లేచి ఈ దృశ్యం చూసేసరికి మనస్సంతా వికలం అయింది. ఇలాంటి వాతావరణంలో హత్యచేయాలనిపిస్తుందట ఇంగ్లీషువాళ్ళకు! మనకైతే ఆత్మహత్య చేసికోవా లనిపిస్తుందేమో!

ఓ మిత్రునితో కలిసి 'రిచ్‌మాండ్'వెళ్ళవలసి వుంది. కాని ఆ రోజు ఇల్లువిడిచి బయటకు వెళ్ళాలనిపించలేదు. బ్రేక్‌ఫాస్ట్ ముగించి 'టైమ్స్' పత్రిక చదవసాగాను. పతాక శీర్షిక మొదలు 'ఇంప్రింటు' లైను దాకా చదివేశాను - ఒక్క వార్తా వదలకుండా. ప్రకటనలు మినహా దానిలో మరేమి లేవా అనిపించింది. అసలు వార్తలకంటే ప్రకటనలే ఆర్షణీయంగా వున్నాయి. వార్తలు చదువుతుంటే కోపం, ప్రకటనలు చదువుతూంటే లోభం అనుభూతి చెందాను. ఎలాగో పత్రికా పఠనం ముగించేలోగా పనిపిల్ల వొచ్చింది. మధ్యాహ్నం రెండయినా వాతావరణంలో మార్పేమి లేదు. విదేశీ వానకు కురవడమూ చేతకాదు. మానడమూ చాతకాదని పించింది. మెలమెల్లగా చీకటి ఆవరించి లైటు వెయ్యక తప్పిందిగాదు.

ఏమి తోచక ఇంట్లోనే అటూ యిటూ తిరగసాగాను. కాసేపటికి అది విసుగనిపించింది. ఇంట్లో గ్యాస్ లైట్ వెలిగించి మళ్ళీ చదవాలని ప్రయత్నించాను. 'ఏన్ సన్ కాంట్రాక్ట్' అందుకున్నాను. ఒక్కొక్క వాక్యం పదిసార్లు చదివినా'ఆఫర్', 'యాక్సెప్టెన్స్' తలకెక్కలేదు. 'నీ కిష్టమేనా?' అంటే నా కిష్టమే' అని సమాధానం. అంత తేలిక విషయాన్ని మనిషి జటిలం చేసి మానవజీవితాన్ని ఛిన్నాభిన్నం చేశాడు. మనిషి

చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటే మనకి పాపభారం వుండకపోను. 'ఏన్ సన్ కాంట్రాక్ట్'కి ఓ దండం పెట్టి పెట్ఫెలో దాచివేశాను. దగ్గరలో వున్న 'పంచ్' పాత కాపీ కంటబడింది. దాన్నందుకుని మళ్లీ ఆరంభించాను. చదవగా నవ్వడం మాట అటుంచి కోపం రాసాగింది. ప్రజలు డబ్బు దంతగబెట్టి కాల్పనిక రసికత కొనుక్కుంటారంటే ఆశ్చర్యం వేసింది. తీవ్రంగా ఆలో చిస్తే భవిష్యత్తులో మీడిన్ జర్మనీ రసికత బజారులో బాగా అమ్ముడవుతుందని పించింది. కోపంతో 'పంచ్'ని విసిరి పొయ్యిలో వేశాను. దాంతో పొయ్యి పొంగిపోయి నేను పొందలేని ఆనందం అది పొందింది.

పది నిముషాలు పొయ్యి వేడి ఆనందించి మళ్లీ గ్రంథపఠనం ఆరంభించాను. ఈసారి నవల. తెరవగానే డిన్నర్ వర్ణన మొదలయ్యింది. టేబిల్ మీద అమర్చిన పళ్లెలు, డజన్లకొద్దీ పలకల గాజు గ్లాసులు, ఆ గ్లాసుల్లో స్పెయిన్, ఫ్రాన్స్, జర్మనీ నిషా ద్రవాలు, రంగు రంగుల ద్రవాలు జిగేల్ మంటున్నాయి. ఆ నవలా నాయకుడు 'అల్జెర్నన్'. నాయిక 'మిలిసెంట్'.

నాయకుడు సామంతరాజు కొడుకు; నాయిక లక్షాధికారి తనయ. రూపంలో ఇద్దరూ విద్యుత్తులాంటివారు. ఇటీవల కొంతకాలంగా వుభయులూ పరస్పరం ఆకర్షించుకొంటూ వచ్చారు. వారి ప్రణయం అత్యంత పవిత్రమూ, మధురమూ, గంభీరమైనది. ఈ డిన్నర్‌లోనే నాయకుడు నాయికను పెళ్లాడతానని సూచిస్తాడు. నాయిక అంగీకరిస్తుంది.'కాంట్రాక్టు' సుస్థిరమవుతుంది.

ఇలాంటి ఓ వర్షరుతువులోనే కాళిదాసు ఆత్మమేఘాలు దాటి ఊహాలోకాల్లో విహరించింది. కాని నా ఆత్మ ఆ దుర్దినాన నవల్లో వర్ణించిన కాల్పనిక లోకంలో విహరిస్తోంది. కల్పనా నేత్రాలతో చూడగా ఓ అపురూప సుందర విరహిణి నా రాక కోసం నిరీక్షిస్తూ వుంది. ఆమె సౌందర్యాన్ని వర్ణింపగలిగిన స్తోమతు నాకు లేదు. మణిమాణిక్యాలతో పొదిగిన బంగారు బొమ్మలా వుంది. నాలుగు కళ్లు కలిసిన ఆ శుభవేళలో నాలో ప్రేమ భావన పుష్పించింది. మూగవోయి నా మనః ప్రాణాలను ఆమెకు అర్పించాను. ఆమె సంపూర్ణ స్నేహానురాగాలతో నన్ను స్వీకరించింది. ఫలితంగా యక్షకన్యతో పాటు యక్షధనం కూడా నాకు దక్కింది. అలాంటి సమయంలో 'టింగ్' 'టింగ్' 'టింగ్' 'టింగ్' మని గడియారం నాలుగు కొట్టింది. కళ్లు తెరిచి చూడగా వూహాప్రపంచం మాయమయింది. కళ్ల ముందు గాఢాంధకారం అలుముకున్న తేమనేల సాక్షాత్కరించింది. ఆ స్థితిలో ఇంట్లో ఒంటరిగా వుండలేకపోయాను. ఓవర్‌కోట్ వేసుకుని రోడ్డున పడ్డాను.

వానయినా, వరదయినా లండన్ వీధుల్లో జనసంచారం మాత్రం ఆగదు. కనుచూపు మేర దూరం ఎటు చూసినా మానవ ప్రవాహం కనబడింది. అందరి శరీరాల మీద నల్లని దుస్తులు, నల్లనిటోపీలు, నల్లని గొడుగులు, నల్లని బూట్లు. పుస్తకంలోని నల్లని బొమ్మలన్నీ ఎగిరివచ్చి వీధుల్లో నడుస్తున్నాయా! అనిపించింది హఠాత్తుగా చూడగా. ఇంటో ఒక్కణ్నే అనుభవించిన ఒంటరితనం కంటె వీధిలో అసంఖ్యాక జన ప్రవాహం మధ్య ఒంటరితనం మరి బాధనిపించింది. అంత మానవ ప్రవాహంలోనూ నేనెరిగిన వ్యక్తి ఒక్కడూ కనబడలేదు. ఎరిగిన



మిత్ర చతుష్టయం

మనిషితో రెండు నిముషాలు మాట్లాడాలని మనసు ఆరాటపడింది. మనిషి మనిషికెంత అవసరమో ఆనాటి వర్షా సంధ్యలో నాకు బాగా తెలిసొచ్చింది.

అనాలోచితంగా నడుస్తూ నడస్తూ 'హోల్‌బోర్న్ సర్కస్' చేరుకున్నాను. ఎదురుగా ఓ చిన్న పుస్తకాల షాపు కనబడింది. లోపల ఓ పండు ముసలి గ్యాస్‌లైట్ కింద కూర్చున్నాడు. అతని వొంటి మీదున్న ఫర్‌కోట్‌కి అతనికంటే ఎక్కువ వయస్సున్నట్టుగా వుంది కొత్తలో అది నల్లగా వుండేదేమో! ఇప్పుడు పసుపురంగు దాల్చింది. అన్యమనస్కంగా షాపులో ప్రవేశించాను. ఆ ముసలి వ్యక్తి గౌరవ సూచనగా లేచి నిలబడ్డాడు నాలాంటి పెద్దమనిషి ఎవరూ ఇటీవల ఆ షాపులో ప్రవేశించలేదనిపించింది. మూల మూలల నుండి పుస్తకా లొక్కొక్కటీ తీసిదుమ్ము దులిపి నా కందించసాగాడు. అతన్ని వారించి నేనే పుస్తకా లొక్కొక్కటీ బయటకు లాగి పేజీలు తిప్పి చూస్తున్నాను. ఒక్కో పుస్తకంలో బొమ్మలు చూడడం, ఒక్కోదానిలో కొన్ని పేజీలు చదవడం - ఇది వరస. పాత పుస్తకాల్లో వున్న వసంత గాలిలా ఎక్కడినుండో తియ్యని వాసన వొచ్చింది.

ఆ వాసన తీవ్రంగా, తీక్షణంగా వుండి దాని అనుభూతి అంతరాత్మను సృజిస్తోంది.అది పూలవాసన కాదు. పూల వాసన గాలిలో ప్రవేశించి నలుదిశలా వ్యాపిస్తుంది. ఏ శన్య రేఖ ద్వారానే వొస్తున్న ఆ తియ్యటి వాసన అదృశ్య బాణంలా నాసికా పుటాల్ని ఆవరించి లోపల ప్రవేశిస్తోంది. ఆ వాసన మృగనాభి నుండి లభించే కస్తూరి వాసనలా వుంది. రక్తమాంస నిర్మిత దేహం నుండే అటువంటి సువాసన రాగలదు. ఆ వాసనతో ఆకర్షితుణ్ణయి వెనక్కి తిరిగి చూడగా పగవిప్పి నిలిచిన సరిపంలా నిలువెల్లా నల్లని దుస్తులు ధరించిన ఓ మహిళ నిలబడి వుంది. నేను సూటిగా ఆమె వొంకే చూస్తున్నానని తెలిసినా ఆమె కనుచూపు మార్చుకోలేదు పూర్వ పరిచయం వున్నదానిలా ముఖంలో చిరునవ్వు చిందించింది. ఇహజన్మలో ఈమెను నేనెప్పుడూ చూడలేదు. ఆమె చిరునవ్వు రహస్యాన్ని భేధించలేక యాంత్రికంగా ఓ పుస్తకాన్నందుకొని చూడసాగాను. కాని ఒక్క అక్షరమయినా నా కంటికి కనబడడంలేదు. ఆమె కళ్ళు రెండూ రెండు బాణాలయి వెనుకనుండి నన్ను పొడుస్తున్నట్టు అనిపించింది. ఆ బాధను తట్టుకోలేక మళ్ళీ ఆమె వంక చూశాను. చిరునవ్వులు చిందిస్తూ ఆ ముఖం నన్నే చూస్తోంది. తేరిపార జూస్తే ఆ చిరునవ్వు ఆమె ముఖంలోది కాదనీ కనుల నుండి వెలువడుతోందనీ స్పష్టమయింది. ఉక్కు వంటి ఆమె కళ్ళ నుండి చిరునవ్వు బాణాలు మెరుస్తూ గుచ్చుకుంటు న్నాయి. దృష్టి మరల్చడానికి ఎన్నిమార్లు ప్రయత్నించినా తిరిగి తిరిగి నా కళ్ళు అవైపే చూడసాగాయి. ఏదో పాములో చెట్టు మీద పిట్టను సయితం ఆకర్షించి నేల మీదకు రప్పించే అపూర్వాకర్షణ వుంటుందని విన్నాను. బలంకొద్దీ రెక్కలు విదిలించినా ఆ పక్షి ఎగిరిపోలేని ఆకర్షణ ఆ సర్ప నేత్రాల్లో వుంటుందట. ఇంతలో నాలో నిషా ఆవరించింది. ఆ సుగంధం, ఆ కనుల కాంతి రెండూ కలిసి నన్ను వున్మత్తుణ్ణి చేసివేశాయి. నేనేం జేస్తున్నానో నాకే తెలీని స్థితి. ఒక్క విషయం మాత్రం జ్ఞాపకం వుంది. హఠాత్తుగా మా ఇద్దరి శరీరాలు ఢీకొన్నాయి. క్షమార్పణ చెప్పుకున్నాను. 'దోషం నాది. మీది కాదు' అంటూ అదే చిరునవ్వు చిందించింది. ఆమె కంఠంస్వరం విని నా కంఠ స్వరం కంపించింది. అది వేణునాదం గాదు. వీణా రావం. ఆ స్వరంలో పరిపూర్ణత నిండివుంది. ఆ ఒక్క మాటతో మేము చిరపరిచితులంలా మాటాడుకున్నాం. నేనో పుస్తకంలో బొమ్మలు చూపుతోంటే మరో పుస్తకం లాగి 'ఇది చదివారా?' అంటూ ప్రశ్నించసాగింది. అలా ఎంతకాలం గడిచిందో చెప్పలేను. ఆమె సంభాషణ ద్వారా నాకంటె ఆమే ఎంతో విద్యాధికురాలుగా తెలిసింది. జర్మన్, ఫ్రెంచి, ఇటాలియన్ భాషలు ఒకే స్థాయిలో మాట్లాడసాగింది. నాకున్న ఫ్రెంచి భాషా పరిజ్ఞానాన్ని ప్రదర్శించాలని ఓ పుస్తకం తెరిచి మధ్య నుండి చదవసాగాను. ఆమె నా వెనుకనే నిలబడి భుజాల మీదుగా ముఖం ముందుకు చాపి నేనేం చదువుతున్నానో చూస్తోంది. ఆమె చుబుకం నా భుజం మీద. ఆమె కేశాలు నా బుగ్గల మీదపడి నన్ను వుక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆమె కేశ స్పర్శలో పూల మార్దవత, సుగంధం మిళితమయి వున్నయ్. ఆ స్పర్శ నాలోని అగ్నిని ప్రజ్వరిల్లజేసింది. నా చేతిలోని పుస్తకంలో ఓ ఫ్రెంచి కవిత - స్థూలంగా దాని భావమిది:

"విశేషించి నాతో విన్నవించదగ్గ విషయం ఏమి లేనపుడు, రాజాధిరాజులను సైతం మత్తెక్కించగల చిరునవ్వుతో నా వద్దకు రావడంలోని ఆంతర్యం ఏమిటి?"

నేను చదువుతోన్న కవిత చూసి ఆ సుందరి ఫక్కున నవ్వింది ఆ నవ్వు కాంతినా ముఖం మీద పడింది. దాంతో నా కళ్ళు మసకబారాయి. ముందుకు చదవలేకపోయాను. నేరం చేస్తూ పట్టుబడిపోయి మాట పెగలని పసివానిలా వాలు చూపులు చూస్తూ వుండిపోయాను.

పుస్తకం మూసి వృద్ధుణ్ణి పిలిచి ధర అడిగేను. 'ఓ షిల్లింగ్' అన్నాడు. జేబులోని మనీపర్సు తీసిధర ఇవ్వబోగా దానిలో ఐదు గినీలు మాత్రమే వున్నాయి. ఒక్క షిల్లింగూ లేదు. ఈ జేబూ ఆ జేబూ వెదికినా షిల్లింగ్ దొరకలేదు. ఆ సమయంలో నవపరిచిత సుందరి తన జేబు నుండి ఓ షిల్లింగు తీసి షాపు యజమానికిచ్చి "మీరు చిల్లర మార్చనవసరం లేదు, ఆ పుస్తకం నేను తీసుకుంటాను" అంది "అలా వీల్లేదు" అన్నాను దానికి ఆమె నవ్వుతూ "సరే ఈవేళకి వుంచండి. మళ్ళీ కలుసుకున్నప్పుడు ఈ డబ్బు నాకిద్దురు గాని" అంది.


ఇరువురం బయటకు వచ్చేశాం. "మీరెక్కడికైనా ప్రత్యేకం పనిమీద వెళుతున్నారా?" అంది దారిలో.


"లేదు" అయితే పదండి. ఆక్స్‌ఫర్డ్ సర్కస్ దాకా నన్ను దిగబెట్టండి. లండను వీధుల్లో అందమయిన ఆడవాళ్ళు ఒంటరిగా బయలు దేరితే ఎన్నో వుపద్రవాలు ఎదుర్కోవాలి."

ఆమె మాటలు వింటే ఆమె నా వైపు ఆకర్షితురాలయినట్టు కన్పించింది. ఆనందంతో వుప్పొంగి "ఎందువల్ల?" అన్నాను.

"పురుష పుంగవులు వానర జాతి సంతానం కదా? ఆడది ఒంటరిగా వీధిలో నడిస్తే, అందులోనూ యవ్వన సౌందర్యం వున్నదయితే, వెయ్యిమంది పురుషుల్లో ఐదు వందలమంది తిరిగి తిరిగి చూస్తారు. యాభైమంది ఆమె వంక చూసి తియ్యగా నవ్వుతారు. ఐదుగురన్నా ప్రేమకలాపం సాగిస్తారు. ఒక్కరయినా వచ్చి 'ప్రేయసీ!' అని పలుకరిస్తారు."

"ఇదే మా స్వభావమైతే మరి నా వెంట ఎలా





మీ తాతగారు కట్టించిన ఈ ఇల్లు అప్పుడే మెతక బడిందంటే బాధగా వుందిరా!
బాధపడకు బామ్మా- మరో ఏడెనిమిది తరాలదాకా ఢోకా లేకుండా నాగార్జున సిమెంట్‌తో దీన్ని రిపేరు చేయిస్తానే!
MAM-25

[illegible]?"

[illegible] కొంచెం ఆగి నా ముఖంలోకి [illegible] భయంలేదు" అంది.

[illegible]

[illegible] చెందని పురుషులు కూడ వున్నారు.

[illegible]

[illegible] చెబుతాను. అప్రియమయినా [illegible]

[illegible] చెప్పు. నిన్నె కోపగించడం [illegible]

[illegible] కుక్క జాతి. ఈ జాతి [illegible] పడతారు. నోరు [illegible] చూస్తారు. ఒంటి [illegible] ఆనందంతో ఉక్కిరిబిక్కిరి [illegible] మా వెంతకు రానీరు. [illegible] 'భౌ(యు భౌ(యు' మని [illegible]

[illegible] బయటను చూపుతారు. [illegible] కరుస్తారు."

[illegible] చెప్పాలనే వుద్దేశం లేకపోయినా "మీ [illegible] మా జాతికి విశ్వాసం ఎక్కువన్న మాట!" [illegible]

[illegible] నికి చూస్తూ "భక్తిగాక [illegible]" అంది.

[illegible] ఆమె మాటలను [illegible] గా వున్నాయి.

[illegible] నదిచాం. [illegible] మెల్లగా [illegible]

[illegible] వాక్యం విని చాలసేపటి వరకు [illegible]. ఆ తరవాత ఆమెతో [illegible] నేనెంతగా ప్రలోభంలో [illegible]

[illegible] కలుస్తావ్?"

[illegible]"

[illegible] ఇంతకు [illegible]

[illegible] సంకోచిస్తున్నావని."

[illegible] నా వైపు తిరిగి చిరునవ్వు నవ్వింది. [illegible] ఆదే చిరునవ్వు. ఆ [illegible] బోధపడలేదు.

[illegible] నా సర్వ జ్ఞానం [illegible] ఆమె మాటలన్నీ చెవులను [illegible] పట్టడం లేదు.

[illegible] నాకు మళ్ళీ నిన్ను [illegible] ఆమె చిరునవ్వుకు [illegible]

[illegible]

[illegible] మరేమి లేదు. [illegible] నిన్ను చూడకుండా [illegible]

[illegible] చదివావా?

మిత్ర చతుష్టయం

నాటకంలో నా?"

"ఇతరుల పుస్తకాల్లో నుండి చదివి అనడం లేదు. నా మనసులో నుండి అంటున్నా. నేను చెబుతున్నదంతా అక్షరాలా నిజం.

"నీ వయసు వాళ్ళకు మనసు తెలీదు. మనసులో ని సత్యాసత్యాలు గుర్తించడానికి సమయం పడుతుంది. చిన్న పిల్లలకు మిఠాయి చూస్తే లొభంతో తినాలని అనిపించినట్టే వయసొచ్చిన పిల్లలకు కూడ ఆడవాళ్ళను చూడగానే ప్రేమ పుట్టుకొస్తుంది. యవ్వనంలో ని ఆకలి ఇదంతా!"

"నువ్వు చెప్పేది నిజం కావచ్చు. నువ్వీ రోజా వసంత రుతువులా నా వద్దకు ఎగిరి వొచ్చావ్! నా మనసంతా పువ్వులా వికసించింది."

గుండె గుడివాకిట

నీ గుండె గుడి వాకిట
ఫలపుల వాకిలొసైతలన్నీ
తలపుల తలుపు తడుతూ
నించున్నాను!
కోరికలన్నీ కళ్ళ కాటుగా దిద్ది
ఆశలన్నీ పువ్వులుగా తలలో తురిమి
నీ గుండె పిలుపుకై ఎదురు చూస్తూ
ఆ గుడిలో చిరుదివ్వెగా అంకితమవ్వాలని.
నువ్వేమో నన్ను ఎదురు చూపుకు
అంకిత మిచ్చి వెళ్ళావు!
కోరికలన్నీ కరిగి కన్నీళ్ళవుతున్నాయి
అది చూసి ఆశల పువ్వులు వాడిపోతున్నాయి!
నీ గుండె చప్పుడు విని స్పందించిన నా గుండె
చప్పుడు ఆగిపోక మునుపే రాలేవా నీవు!

–కె. కుమారి

"ఇదంతా యవ్వనంలో ని సిజనడ్ ఫ్లవర్ లాంటిది. ఆ పువ్వు క్షణకాలం వికసించి నశిస్తుంది. ఫలించదు."

"అదే నిజమైతే పుష్పించిన పువ్వులా నువ్వు తపించిపోతున్నావేం? దాని ప్రాణం క్షణికమో శాశ్వతమో భవిష్యత్తు కాని తేల్చలేదు."

ఈ మాట విని ఆమె వదనం గంభీరమయింది. కొన్ని నిముషాలు మౌనంగా వుండిపోయి తరువాత అడిగింది. "చిరకాలం ఈ పృథ్వి పథంలో నా వెంట నడవగలవా?"

"నడవగలననే నా దృఢ విశ్వాసం."

"నిన్నెక్కడకు తీసుకుని పోతున్నానో తెలీకుండానే!"

"నీ కాంతి నన్ను ఎంత దూరమైనా నడిపించగలదు."

"నేను మరీచికనైతే అంధకారంలో దారితెన్నూ తెలియక విలపిస్తావ్!"

నా మనసులో ఆమె ప్రశ్నకు జవాబు దొరకలేదు. నేను మౌనంగా వుండిపోవడం చూసి ఆమె అంది: "నీ ముఖంలో ని సరళత చూస్తే నువ్వు నిజంగా మనసులో ని మాటే చెబుతున్నావనిపిస్తోంది. అందుకే నా జీవితాన్ని నీ జీవితంతో ముడిపెట్టలేను. దానివల్ల బాధేగాని సుఖంలేదు. ఇతరులను కష్ట పెట్టినట్టుగా నిన్ను బాధించాలని లేదు. మొదటి కారణం నువ్వు విదేశీయుడవు కావడం, ముఖ్యంగా ప్రాచ్యుడవు కావడం!"

"ఇంతలో ఆక్స్‌ఫర్డ్ చేరుకున్నాం. నేను వుత్తేజితుణ్ణయ్యాను. "నిన్ను ఓడించాలంటే నాకేమీ కష్టమయిన పనికాదు. మనస్ఫూర్తిగా అడుగుతున్నాను. నాకు కష్టం కలిగించగూడదని భావిస్తే మళ్ళీ ఎప్పుడు కలుస్తావో చెప్పు" అన్నాను.

బహుశా నా మనసులో ని ఆతురత నా మాటల ద్వారా ఆమె గుండెను చేరి వుండాలి. నా పట్ల ఆమె హృదయంలో ఆర్ద్రత చిప్పిల్లిందని ఆమె కళ్ళు చూస్తే తెలిసింది."సరే! నీ కార్డివ్వు: ఉత్తరం రాస్తాను" అంది.

నా జేబులో నుండి ఓ కార్డు తీసి ఇచ్చాను. 'నీ కార్డు ఇవ్వ'మని అడిగితే దగ్గర లేదని అంది. కనీసం ఆమె పేరయినా తెలుసుకోవాలని ఎంతో ప్రయత్నించాను. అయినా ఫలించలేదు. చివరకు ఎంతో బ్రతిమలాడగా "మరో కార్డివ్వు. దాని వెనకాల రాస్తాను. కాని అరున్నరలోగా అది చదవనని నువ్వు నాకు హామీ ఇవ్వాలి" అంది.


అప్పటికి ఆరు ఇరవై అయింది. ఆ పది నిముషాలు ఆతురత అణచుకోవడం నాకెంతో కష్టమనిపించింది. నా చేతిలో నుండి పర్సు తీసుకుని నా వంక చూస్తూ దానిలో నుండి ఓ కార్డు తీసి దాని మీద పెన్సిల్‌తో ఏదో పేరు రాసి మళ్ళీ దాన్ని పర్సులో పెట్టి నాకిచ్చి మార్బుల్ ఆర్చ్ వైపే చూడమంటూ పక్కనే సిద్ధంగా వున్న కేబ్‌లో కూర్చుని వెళ్ళిపోయింది. చూస్తుండగానే అదృశ్యమయింది. రీజెంట్ స్ట్రీట్ చేరుకుని మొదట కనిపించిన హొటల్లో దూరి ఓ పాయింట్ షాంపైన్ ముందు పెట్టుకుని కూర్చున్నాను. క్షణ క్షణం గడియారం చూస్తున్నాను. ఆ పది నిముషాలూ పదిగంటల్లా అనిపించాయి. అరున్నర అవగానే పర్సు తీసి చూసేసరికినా ప్రేయసి, షాంపైన్ నిషా రెండూ ఒకేసారి మాయమయ్యాయి. కార్డు మాత్రం వుంది కాని ఐదు గినీలూ లేవు. కార్డు మీద ఆ సుందర స్త్రీ హస్తంతో ఇలా రాసి వుంది:

"పురుష ప్రేమకంటే అతని ధనం నాకెంతో అవసరం. ఎన్నడూ నాకోసం వెదకని పక్షంలో నీ స్నేహం విలువ గ్రహిస్తాను."

ఆమె ఆచూకీ నేనెన్నడూ తీయలేదు. పోలీసుల ద్వారా కూడా తీయలేదు. ఎందుకే ఆశ్చర్యపోతారు. ఆ రోజు నాకు కోపం రాలేదు. దుఃఖించాను - నాకోసం కాదు, ఆమె కోసం.

ఇంతసేపూ సోమనాథ్ దమ్ము మీద దమ్ము లాగుతూనే వున్నాడు. అతని ధూమపానంతో ఓ చిన్న మేఘంలాంటిది కూడా ఏర్పడింది. కొత్త

సుఖజీవనం



ధర్మపథం

ప్రతి వ్యక్తి తాను సుఖంగా జీవించడాన్నే కోరుతూ ఉండడం సహజం. కష్టపడాలని ఎవ్వరూ కోరరు. తనకు కావలసిన వన్నీ లభిస్తే సుఖంగా జీవించ వచ్చునని చాలా మంది అభిప్రాయం. డబ్బు వుంటే లభించని వస్తువంటూ ఉండదని "న హితద్విద్యతే వస్తు య దర్థేన న సిద్ధ్యతి" అని నీతి శాస్త్రవేత్త లంటున్నారు. డబ్బు లేని దరిద్రుడికి ఏమి లభించదు. అతడు గడ్డిపోచకు సమానుడని అందరూ అనుకొంటారు. ఇది కొంతవరకూ వాస్తవమే అయినా, ఆలోచించ వలసిన అంశాలు లేకపోలేదు.

ధనం ఉన్నంత మాత్రాన జీవనం నిర్విచారంగా సాగదు. ధనం ఉన్నవానికి, ఇంకా సంపాదించాలనే ఆశ కలుగుతుంది. దానికి తగిన ఉపాయాలను అన్వేషించడంలో అతనికి తీరిక ఉండదు. మనస్సుకు ' శాంతి ఉండదు. తన పెట్టుబడులకు తగిన ఫలితం ఉంటుందో, ఉండదో, లాభంరాక నష్టం వస్తుందో ఏమో అనే దిగులు అతనిని బాధిస్తూ ఉంటుంది. ఉన్న సౌకర్యాలు చాలక, ఇంకా ఎక్కువ సౌకర్యాల కోసం బుద్ధి పరుగిడుతుంది. కులాసాగా మిత్రులతో కబుర్లు చెప్పుకోడానికీ, నిదానంగా ఆహారాదులు తీసుకోడానికీ అవకాశం దొరకదు.

ధనవంతులు కానివారు రోజులు గడపడానికే ప్రయత్నిస్తారు. వారికి లభించే స్వల్పాదాయంతోనే సంతృప్తి చెంది, ఆదాయానికి తగినట్లే అవసరమైన వస్తువులకు వ్యయం చేస్తూ, నిర్విచారంగా కాలం గడుపుతారు. ఎక్కువ డబ్బు సంపాదించే అవకాశం లేనందున వారి అవసరాలు కూడా తగు మాత్రంగానే ఉంటాయి.

అందువల్ల సుఖ జీవనానికి శ్రీమంతులుగా ఉండడం కారణం కాదనీ, ఎక్కువ ఆశ లేకుండా ఉంటేనే సుఖంగా జీవించవచ్చునని తెలుస్తున్నది. కోరిక లేకుండా ఉండడం సాధ్యం కాదు. అది యోగ్యులకే సాధ్యం. ఇతరులకు ఎంతమాత్రం సాధ్యం కాదు. అయినా, ఆ కోరికలకు ఒక అవధి ఉండాలి. ఎక్కువ కోరికలు ఎక్కువ కోరికలకు కారణం కాగలవు.

సుఖ జీవనానికి అత్యాశను విడిచి, ప్రాప్తమైన దానితో తృప్తి పడడమే ఉత్తమ మార్గం.

– బులుసు వేంకట రమణయ్య

తత్వాన్ని కనిపెట్టిన వాడిలో దానివంకే తదేకంగా చూస్తున్నాడు. ఓ విధమైన తపస్సమాధిలో వున్నాడు. నిజానికి సోమనాధ్ అలా అన్యమనస్కంగా వున్నప్పుడే సచేతనంగా వుంటాడు. ఆ సమయంలో అతని చెవిని సోకని శబ్దంకాని దృష్టి సోకని వస్తువుగాని వుండడానికి ఆస్కారంలేదు. గడియారం తిరుగుతోన్నా దాని డయల్ మీద ఎలాంటి మార్పు లేనట్టే చెక్కుటద్దంలా తీర్చి దిద్దినట్టున్న అతని ముఖంలో ఎలాంటి మార్పు కనబడదు. కాని కళాత్మకంగా వుంటుంది. శీతేశ్ కథనం ముగిసీ ముగియకుండానే సోమనాధ్ ముఖంలో అసంతృప్తి రేఖ తొంగి చూసింది. దానర్థం సోమనాధ్ తన మనో ధనుస్సు ఎక్కుపెట్టాడు. ఇహ విల్లు వంచడమే తరువాయి. మాకు ఎక్కువసేపు వుపేక్షించవలసిన అగత్యం లేకపోయింది. కుడిచేతిలోని సిగరెట్ ఎడమ చేతికి మెల్లగా మారింది. కంచుగంటలా కంఠం నిరాటంకంగా సాగుతోంది. నాదస్వరంలాంటి మధుర స్వరం ఆరంభమయింది. దానిలో కర్కశతగానీ, ఆటంకంగానీ ఏ కోశానా లేవు. ఆ వుచ్చారణా శైలి పరికించితే ఒక్కో అక్షరాన్ని అవలీలగా గణింప సాధ్యమనిపించింది. సోమనాధ్‌కీ సరళ సంభాషణా చతురత చిన్న నాటే అలవడింది. నూనూగు మీసాలు రాకుండానే తల నెరసినట్టయింది. సమయానుసారంగా ఆయన మితభాషి కాగలడు అమిత భాషి కాగలడు. క్లుప్తంగా మాటాడినప్పుడు చాకులా మాటాడతాడు; అధికంగా మాటాడినప్పుడు బహు నేర్పుగా అలంకరిస్తాడు. సోమనాధ్ భావనా తీరు చూసి ఓ సుదీర్ఘ వుపన్యాసం వినడానికి సమాయత్తమయ్యాం. హఠాత్తుగా మా కళ్ళన్నీ అతని ముఖం మీది నుండి మళ్ళీ చేతి వేళ్ళ మీద పడినయి. గానానికి ముందు తీగెలను సవరించే వైణికునిలా ప్రసంగానికి పూర్వం సోమనాధ్ చేతి వేళ్ళు సవరించుకుంటాడు.

(ఇంకా ఉంది)

తండ్రి చేతిని నరికిన తనయుడు!

తమిళనాడుకు చెందిన మధుకుళత్తూర్ గ్రామంలో షణ్ముగం అనే ఆయనకు యిద్దరు భార్యలట. మొదటి భార్య కొడుకు పాండి ఆస్తిని తనకు రాసి యిచ్చెయ్యమని పత్రాలు సిద్ధం చేసి, సంతకం పెట్టమని జబర్దస్తి చేస్తే ఆ తండ్రి వినలేదని, సంతకం పెట్టని నీ చేయి వుండేమి ప్రయోజనం అంటూ కొడవలితో తన తండ్రి చేతిని నరికి పారేశాడట.

నీటి తొట్టిలో పడి వృద్ధుని ఆత్మహత్య!

తేనికి చెందిన అల్లినగరంలో 74 ఏళ్ళ కరుప్పణసామి అనే ఆయన కూతురు, అల్లుడూ ఒక ప్రమాదంలో చనిపోవడంతో వారి ఆరుగురు పిల్లల పోషణ భారం ఆయన మీద పడిందట. రిటైరై, తన బ్రతుకునే భారంగా యీడుస్తున్న కరుప్పణసామి యీ భారాన్ని భరించలేక, మేడ మీది నీటి తొట్టిలో పడి, ఆత్మహత్య చేసుకున్నాడట.

ప్రాణాలు తీసిన జింకపిల్ల!

నరసరావుపేట కొప్పరపాడు గ్రామంలో తిరుపతమ్మ అనే ఆవిడ యింటి పెరట్లోకి పక్కింటి వారి జింకపిల్ల వచ్చిందట. చక్కని కొమ్ములతో చూడ ముచ్చటగా వున్న ఆ జింకను చూస్తూ ఆమె సంతోషించుతుండగా ఆ జింక ఎగిరి గంతేసి, రయ్యిన ఆమె మీదికి వచ్చి, పొట్టలో తన కొమ్ములతో పొడిచి, ఆమె పేగులు బయటకు లాగి, తల విదిల్చి, ఏమీ ఎరుగని దానిలా వెళ్ళిపోయిందట. తిరుపతమ్మ విలవిలా రక్తంలో తన్నుకు చనిపోయిందట.

పోస్టాఫీసులో దొంగతనం!

రాజ్‌కోటకు 40 కిలో మీటర్ల దూరంలో వున్న గొండాల్‌లోని పెద్ద పోస్ట్ ఆఫీసు మీద ఒకటవ తేదీ సాయంత్రం కొందరు ముసుగువీరులు విరుచుకుపడి, ఓ మారు తాళంతో ఖజానా తెరిచి లక్ష రూపాయలు ఎత్తుకుపోయారట – డూప్లికేట్ తాళం వారి కెలా వచ్చిందో – పరమాత్ముని కెరుక – ఆయనకు మాత్రమెట్లెరుక?

ప్రియుని మరణం – కోలుకున్న ప్రియురాలు!

మోలూరుకు చెందిన 19 ఏళ్ళ తమిళ్ సెల్వన్ అనే కుర్రాడు అదేవూరుకు చెందిన 18 ఏళ్ళ రాజేశ్వరి అనే అమ్మాయి పరస్పరం ప్రేమించుకుని, పెళ్ళి చేసుకోవాలని కోరుకున్నారట. దీనికి వీరి తలిదండ్రులు ససేమిరా అన్నారట. మన కులం కాదు అంటే మనకులం కాదు అని తెగేశారట. దాంతో మనస్సు విరిగి పోయిన ఆ ప్రేమికు లిద్దరూ విషం త్రాగితే ఆ విషం తమిళ్ సెల్వన్ మీదే పని చేసిందట. రాజేశ్వరి ఆసుపత్రిలో కోలుకున్నదట.

భార్యకు స్వేచ్ఛ – భర్తకు జైలు శిక్ష!

బెర్హంపూరులో వో 23 ఏళ్ళ వివాహితను ఆమె అత్త మామలూ, భర్తా కలిసి కట్నం మరో పది వేలు డబలర్జంటుగా తెమ్మని కాల్చుకుతిని, చివరి కామెకు తిండి, నీరూ యివ్వకుండా వో గదిలో పారేశారట. ఈ విషయం పొరుగు వారి ద్వారా విన్న పోలీసులు హుటా హుటి వెళ్ళి తలుపులు పగలేసి, ఆమెకు స్వేచ్ఛను, వారికి జైలునూ ప్రసాదించారట– పోలీసు లప్పుడప్పుడు మంచి పనులనే చేయుదురు.

కదిలే రోడ్డు!

అమెరికా మియామినగరంలో వో గొప్ప మార్కెట్టు నిర్మించారట ఈ మార్కెట్టు మధ్యగా మూడు కిలో మీటర్ల రోడ్డుందట. రోడ్డుకు రెండు వైపులా షాపులున్నాయట. జనం రోడ్డు మీద నిలబడితే ఆ రోడ్డే కదులుతుందట. జనులు కదలకుండా నిలబడి, తమకు కావలసిన షాపు రాగానే పక్కకు వో గంతు వేస్తే చాలట. ఇంత పొడవు పాటి తిరిగే రోడ్డు ప్రపంచంలో మరెక్కడా లేదట.



యం. జి. ఆర్.కి రు. 8 వేల కోట్ల ఆస్తి?

తమిళనాడు ముఖ్యమంత్రి యం. జి. ఆర్. గొప్పదనం, శక్తి తమిళనాడులో నానాటికి క్షీణిస్తోందని, ఆయన వద్ద ఎనిమిదివేల కోట్ల రూపాయలఆస్తి వున్నదని ఒక పత్రిక ధారాళంగా రాసిందట అలా రాసినదో ఇంగ్లిషు మాసపత్రికట

భర్త రెండో వివాహం - భార్య ఆత్మహత్య!

మధురకు చెందిన డేవిడ్ జేమ్స్ అనే అతనూ, ఝాన్సీరాణి అనే ఆమె ఒకరినొకరు ప్రేమించుకొని, రెండేళ్ళ క్రితం పెళ్ళి చేసుకున్నారట. ఝాన్సీరాణి యింట్లోనే జేమ్స్ వుండేవాడట ఇటీవల రాత్రనూ అతను యింటికి రావడం మానేశాడట. భార్య రోడ్డు మీద కనిపిస్తే "ఇదిగో రాత్రికి వస్తాను" అని తప్పించుకు తిరగటం ఆరంభించాడట అనుమానంతో అసలు కారణం ఆరాలు తీసిన ఝాన్సీరాణి మ్రాన్పడి పోయిందట. జేమ్స్ తన అక్క కూతుర్ని రెండో వివాహం చేసుకుని హాయిగా కుటుంబం నడుపుకుంటున్నాడట. దాంతో మనస్సు విరిగిపోయిన ఝాన్సీరాణి విషం త్రాగి ఆత్మహత్య చేసుకున్నదట.

తల్లిని చంపిన తనయుడు!

అత్తూరుకు చెందిన కుమ్మయిపట్టి గ్రామంలో విశ్వనాధన్ అనే అతని భార్య నాగమ్మ ఒక హత్య కేసులో నిందితురాలుగా జైలుపాలైతే విశ్వనాధన్ ఆమెతో వివాహ రద్దు (విడాకులు) చేసుకున్నాడట. ఈ కేసు ఎనిమిది సంవత్సరాలు నడిచిందట. విశ్వనాధన్ తన ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళనూ తన వద్దే పెట్టుకుని భార్య మీద వారికి ద్వేషం నూరిపోశాడట.తమ తల్లి వో హంతకురాలిగా వారి మనస్సులో ముద్రపడేలా చేశాడట. నాగమ్మ కేసు విచారణలో వుండడం వల్ల ఆమెకు పనిచేస్తున్న స్కూలునించి సగం జీతం వచ్చేదట. ఎనిమిదేళ్ల తరువాత ఆమె నిర్దోషి అని ఋజువై ఆమెను చట్టం వదిలి వేసిందట. దాంతో ఆమెకు మిగతా జీతం ఆరు వేల రూపాయలూ, తిరిగి వుద్యోగమూ అన్నీ వచ్చాయట. భర్తా, పిల్లల ప్రేమ మాత్రం రాకపోగా 23 ఏళ్ల పెద్ద కొడుకు తన తమ్ముళ్ళతో వచ్చి, వొంటరిదానివి నీకు అంత డబ్బు ఎందుకు మాకివ్వు అని తల్లిని మాటలతో కుళ్ళపొడిచే వాడట. ప్రేమపాశాలు లేని యీ మనుష్యులతో ఆమె వేగలేక, తన వుద్యోగం అత్తూరుకు మార్పించుకుందట. దాంతో పగబట్టిన పెద్దకొడుకు బాలు అర్ధరాత్రి అవూరు వెళ్ళి, ఆమె తలుపు తట్టి,లోపలకు వెళ్లి కత్తితో కస కసమని 32 సార్లు ఆమెను పొడిచి పారిపోయాడట. ఆమె విలవిలా తన్నుకు చనిపోయిందట. ఆమెకు 38 ఏళ్ళట ☐

సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమా? – చర్చ

అర్థం చేసుకునే జ్ఞానం అలవడుతుంది



నేడు దేశంలో శాస్త్రీయ అవగాహన లేని వాళ్ళు చాలామంది ఉన్నారు. సెక్స్ అంటే పాపమని, అదేదో అంటరానిదని నమ్మిస్తున్న అవివేకులకు తలలు వంచుతున్న రేపటి పౌరులకు ఆ విద్య అవసరమే! నేటి సమాజంలో ఆడది బలహీనురాలిగా, మగాడు ఎక్కువగా కనపడుతున్నాడంటే కేవలం 'దీని' వల్లే. చిన్నప్పటి నుండీ ఒక పరిధిలో ఈ విద్య బోధిస్తే వచ్చే నష్టం లేదు. పైగా కొన్ని కీడు చేసే మూఢనమ్మకాలను కూడా అర్థం చేసుకొనే జ్ఞానం అలవడుతుంది. పత్రికల్లో 'డాక్టర్ సలహాలు' లాంటి శీర్షికలకు వస్తున్న ప్రశ్నలను చూస్తే తెలుస్తుంది మన ప్రజలకు ఏమాత్రం సెక్స్ గురించి తెలుసో? అలాంటప్పుడు వాగు ఎవరో చౌకబారు వైద్యుని వద్దకు వెళ్ళి గోరంత కొండంతలు చేసుకొని డబ్బుని, కాలాన్ని వ్యర్థం చేసుకుంటున్నారు. కారణం అలాంటి రోగాల గురించి బయటికి చెప్పలేని సిగ్గు వారికుండటం చేత.

మానవ జీవితానికవసరమై, జీవితంలో భాగంగా ఉన్న సెక్స్ గురించి తెలుసుకోవడం వల్ల, లేనిపోని చెడు అపోహలు కూడా తొలగే అవకాశం ఉంది. ప్రవేశపెట్టిన మొదట్లో కొన్ని సమస్యలు ఏర్పడుతాయి కానీ, వాటి నధిగమించి సక్రమంగా మార్పు తీసుకు వస్తే దీనివల్ల మంచే తప్ప చెడు జరగదు.

- ఇందూరి శ్రీకాంత్, హైదరాబాద్

పాఠాలు చెప్పాల్సిన పనిలేదు



మానవ జీవితంలో తిండి, గుడ్డ, నిద్రలాగా సెక్స్ కూడా ఒకటి. సెక్స్ అనేది స్త్రీ, పురుషుల మధ్య ఒక ప్రకృతి సిద్ధమైన చర్య. సెక్స్ అనేది ప్రతి మనిషిలోనూ ఒక వయస్సు వచ్చేసరికి సహజసిద్ధంగా ఏర్పడేది. దీని కోసం ప్రత్యేకించి కాలేజిలలో బహిరంగంగా పాఠాలు చెప్పాల్సిన అవసరంలేదు. దేనిలో ఫస్ట్ అనిపించుకున్నా లేకున్నా సెక్స్‌లో మాత్రం ఫస్ట్ అనిపించుకొంటోంది నేటి యువతరం. అ ఆ ఇ ఈ లు వచ్చుతున్న పిల్ల వాళ్ళ వద్ద నుండి అరవైలో పడిన ముసలివాళ్ళ వరకూ సెక్స్ గురించి మాట్లాడుతున్న ఈ రోజులలో సెక్స్ ఎడ్యుకేషన్ అనవసరం.

-మంద పద్మావతి, విజయవాడ

మంచి కన్న చెడే అధికం



మానవుడు పుట్టినప్పటి నుండి శారీరక పరమైన, మానసిక పరమైన మార్పులతో బాటుగా సెక్స్ సంబంధమైన భావనలు కూడా ఆయా వయో స్థాయిలకు అనుగుణముగా వృద్ధి నొందుతూనే ఉంటాయి. అప్పుడే యవ్వనంలోకి అడుగిడుతూ ఏది మంచి, ఏది చెడు అనే విచక్షణా జ్ఞానం అంతంత మాత్రంగా ఉండే స్థాయి నుండే మనం సెక్స్ ఎడ్యుకేషన్ ప్రారంభిస్తే మనం వారి కాన్సన్ట్రేషన్‌ను పాడు చేసిన వారమౌతాము. దీనివల్ల వారికి మనం చేసే మంచి మాట ఎలా ఉన్నా హానిమాత్రం ఖచ్చితంగా చేస్తున్నామన్నమాట.

సెక్స్‌నుగురించి సరియైన అవగాహన లేక యువతీ యువకులు అపోహలకు అనర్థాలకు దారి తీస్తున్నారనే వాదన ఉన్నా దానిని కవర్ చేయడానికి ఇది మాత్రం మార్గం కాదు.

–నూకల ఎం. ఎస్. ఎస్. వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు

కాలేజీలలో ఆడపిల్లల సంఖ్య తగ్గుతుంది!




సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమా? అనే విషయమే అప్రస్తుతము. ఎందుకంటే ఏదయినా చెప్పుట తేలికే కాని ఆచరణలో పెట్టటం కష్టము. సెక్స్ అనే విషయముపై చాల మందికి అసభ్యకరమైన అభిప్రాయము. అంటువంటిది లెసన్స్ రూపంలో చెపుతూ వుంటే అసలే కాలేజీలకు వెళ్ళే ఆడపిల్లల సంఖ్య అన్ని దేశాల కంటే మన దేశంలోనే తక్కువ. అటువంటిది ఇదొకటి పెడితే ఇక చదువుకొనే ఆడపిల్లల సంఖ్య మరీ పడిపోతుంది.

ఇపుడిపుడే అభివృద్ధి చెందే మనదేశములో ఇటువంటివి పెడితే ప్రజలు నైతిక విలువలు కోల్పోతారు. నేను సెక్స్ అనేది ఒక ప్రకృతిసిద్ధమైన చర్య అనే విషయముతో ఏకీభవిస్తాను. ఎందుకంటే మానవ మేధస్సు పెరుగుతుంటే మంచి ఏదో చెడు ఏదో తెలుసుకొనే శక్తి పొందగలుగుతారు.

ఈ సెక్స్ ఎడ్యుకేషన్ విద్యార్థులలో విచ్చలవిడి జీవితమును ప్రోత్సహిస్తుంది అనుటలో ఎంత మాత్రం ఆశ్చర్యంలేదు. కాలేజీలో సెక్స్ ఎడ్యుకేషన్ ప్రవేశపెడితే ఆడపిల్లల తల్లితండ్రులు గ్యారంటీగా కాలేజీలకు తమ పిల్లలను పంపరు. దీనివలన మనదేశమునకు ఎంత మాత్రం ప్రయోజనం లేదు.


- పి. నిర్మల, ఖమ్మం

ప్రముఖ పాత్ర వహిస్తుంది



శాస్త్రీయ దృక్పథం గల సెక్స్ ఎడ్యుకేషన్ ఈ ఆధునిక యుగంలో అందరికి ఎంతో అవసరమని నా అభిప్రాయం. మనిషి జీవన ప్రమాణం, మానసిక, శారీరక, ఆరోగ్యం విషయంలో సెక్స్ ప్రాధాన్యత ఎంతో వుంది. మనిషికి తిండి బట్ట ఎంత అవసరమో సెక్స్ కూడా అంతే అవసరం. దీనివలన స్త్రీపురుషులలో నిర్మాణాత్మకమయిన అవగాహన ఏర్పడి దురలవాట్లకు, అపోహలకు, మానసిక సమస్యలకు లోను గాకుండా కాపాడుతుంది. సెక్స్ గురించి సరియైన అవగాహన లేక చాలామంది యువతీ యువకులు తమ జీవితాలను నరకప్రాయం చేసుకుంటున్నారు. విద్యా విధానంలో సెక్స్ఎడ్యుకేషన్ విద్యార్థులలో అవగాహన పెంచేదిగా వుండాలి కానీ ఉద్రేకాన్ని కలిగించేదిగా వుండకూడదు. లైంగిక విజ్ఞానం వలన పిల్లలు పాడవుతారనే వాదన సమంజసమయినది కాదు. సక్రమ మయిన సెక్స్ ఎడ్యుకేషన్ వలన ఎట్టి పరిస్థితులలోను చెడిపోయే అవకాశంలేదు. దీని గురించి సరియైన అవగాహన లేక క్షణికమయిన సుఖాలకు అలవాటు పడి ఎంతో మంది యువకులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇలాంటి ఎంతో మందికి పని కట్టుకుని సెక్స్ గురించి వివరంగా ఎవరు చెప్తారు? ఒక్క సెక్స్ ఎడ్యుకేషన్ ద్వారానే ఇది సాధ్యం కాగలదని నా ప్రగాఢ విశ్వాసం.

- నంద త్రినాథరావు, మల్రిపాలెం, విశాఖపట్నం



సీరియల్

జీవితం చేజారిందా?

కాకాని కమల

(గత సంచిక తరువాయి)

ఆ రాత్రి ఇంటికి వస్తూనే సీతని నిలదీసి సూటిగా అడిగేశాడు.

"సీతా! నేను విన్నది నిజమేనా?"

సీత చప్పున తల దించుకుంది.

భర్తని సూటిగా చూసేపాటి ధైర్యం కూడా ఆమెకి లేదు.

"నిన్నే...."

నెమ్మదిగా అంది.

"ని.... జ.... మే."

ప్రభాకర్ గుండె భగ్గు మంది.

"అయితే నేనడిగే దాకా ఎందుకు దాచి పెట్టావ్? ఈ విషయం నాకు చెప్పాల్సిన అవసరం లేదా?"

".... ...."

"నిన్నే నేను అడుగు తున్నది."

తుఫానులో చిగురుటాకులా సీత గొంతు ఒణికింది.

"ఏమో ... మీ.... కు.. . ఇష్టం.... వుంటుందో .... వుండదో .... అని...."

ఆ మాటతో మరీ మండినట్లు అయ్యాడు.

"అయితే.... అన్నీ తెలిసీ నా నుంచి ఇంత కాలం దాచావన్న మాట...."

".... . .. ."

"ఎన్నో నెల?" రాళ్ళు పగులు తున్నట్లు ప్రభాకర్ కంఠం నిండా కర్కశత్వం.

".... ...."

"నిన్నే?" గద్దించాడు.

ఆకాశం వురిమిందేమో అనుకుంది సీత.

ఆమె గుండె దడదడ లాడింది.

ఏమి జరగబో తూంది?

జరిగిన కథ –15: సంధ్య స్మృతి చిహ్నంగా మిగిలిన ఎర్ర గులాబీలను సీత కోసిందని, ఆ పూలు కోస్తే తను కొయ్యాలి కానీ వేరెవ్వరూ కొయ్యడానికి లేదని కఠినంగా చెప్తాడు ప్రభాకర్. సీత స్తంభీభూతురాలయింది. ఆ ఉదయమే తనకితానై సాయంత్రం సినిమా కెళదామని భర్త చెప్పిన మాటల కామె హృదయం తియ్యగా స్పందించింది. కానీ ప్రభాకర్ అంత కఠినంగా మాట్లాడడంతో ఆమె అంతరాత్మ ఘోషించింది. ప్రభాకర్ కూడా భార్యపట్ల అంత కఠినంగా తాను ప్రవర్తించి ఉండకూడదని బాధపడతాడు. సీత గర్భవతి అయింది. ఆ విషయం కూతురు మంజు ద్వారా తెలుసుకున్న ప్రభాకర్‌కి పట్టరాని ఆగ్రహం వచ్చింది.

తనకి నెల జరిగింది అని తెల్సుకున్న మొదటి క్షణం ఆనందం కంటే, ఎటువంటి పరిణామాలు ఎదురవుతాయోనన్న భయమే కలిగింది. అయినా మాతృత్వపు వాంఛ చంపుకోలేక గుండె దిటవు చేసుకుంది. కాని.... తీరా.... ఇప్పుడు....

"అడిగింది వినిపించటం లేదా?"

"నా.... నాలుగు."

"ఇంతవరకూ నాకు ఎందుకు చెప్పలేదు? నేనంటే నీకు ఏ కొంచెం భయం, గౌరవం వున్నా ఇలా చేసి వుండేదానవా? ఇది మోసం కదూ?"

".... ...." సీత మాట్లాడ లేదు.

అసలు అంత సభ్యతగ అతనితో మాట్లాడే చొరవా అవకాశం అతడు తనకి ఎప్పుడిచ్చాడు గనక? అయినా ఇందులో మోసం చెయ్యటం ఏముంది? మాతృత్వాన్ని ఆశించటం మోసమా?

"సీతా?" ప్రభాకర్ కంఠం ఖంగుమంది.

".... ...."

"నిక్కచ్చిగా చెప్తున్నాను. విను. నాకు ఇదంతా ఇష్టం లేదు. అసలు మళ్ళీ పెళ్ళి విషయంలో నా అభిప్రాయం ఏమిటో కూడా నీకు తెల్సు. అసలు అప్పుడే నేను ఆపరేషన్ చేయించుకొని వుంటే తీరి పొయ్యేది. అయినా నువ్వు ఇంత దురాశతో దుర్బుద్ధితో ప్రవర్తిస్తావని నేను వూహించలేక పొయ్యాను. ఇప్పటికయినా మించి పోయింది ఏమి లేదు. వుందు నీకు ఇప్పుడే లిసన్ చెప్తాను...." అంటూ ఆవేశంతో చరచరా నడుస్తూ వేగంగా అతని గదిలోకి వెళ్ళాడు.

భర్త కంఠంలో తొణికి పడుతున్న ఆవేశానికి, ఆవేదనకి షాక్ తగిలినట్లయి చివ్వున తల ఎత్తింది.

బాగా జ్వరపడి పది లంఖణాలు చేసి పాలిపోయినట్లున్న భర్త మొఖం చూడగానే ఆమె మనసు కలత బారినట్లు అయ్యింది.

అతడు విసురుగా వెళుతుంటే నిశ్చేష్టురాలై అలాగే చూస్తూ నిల్చుండి పోయింది.

* * * *

"అసలు..... అతను అంత బాధ పడి ఆవేదన చెందవలసినంత అగత్యం ఏమొచ్చింది ఇప్పుడు?–

భార్య నెల తప్పిందని తెలిసి భర్త అయిన మనిషి ఇలాగేనా ప్రవర్తించేది?

ఆమె కోరికలు ఏమిటి? ఆమె మనసు ఏమిటి? ఆమె కష్ట సుఖాలు ఏమిటి అని తెల్సుకోవటం, ఆమె ఆరోగ్యానికి ఇంత మందో మాకో ఇప్పించటం.....

ఊహుం..... ఇలాంటి అచ్చట్లు ముచ్చట్లు ఏమి లేవు.

సరికదా మనసు విరిగేలా మాటలు!

తను తల్లి కావటం అతనికి ఎంత మాత్రం ఇష్టం వుండదు.

ఆ విషయం తన ఊహకందనిది కాదు.

అందుకే ఇంత వరకూ ధైర్యం చేసి చెప్పలేక పోయింది.

ఇంత అభినందన..... ఆదరణ లేదు. పైగా.... చి... ఛీ.... లోకంలో ఇలాంటి భార్యా భర్తలు కూడా వుంటారా?

కట్టుకున్న భార్య తల్లి కాబోతుంటే సంతోషించ లేని మగవాడు ఒక భర్తా?

ఎంతసేపూ..... నేనూ..... నా పిల్లలు... ప్రేయసి.... ఆస్తి.... ఇదే ధోరణి.

బ్రతికున్న మనిషి కంటే చచ్చిపోయిన మనిషి మీదే ఆరాటం.... తాపత్రయం. ఆడది పెళ్ళి చేసుకొనేది ఎందుకు?

కేవలం భుక్తి కోసమే అయితే ఎవరింట్లో ఇంత పాచిపని చేసుకున్నా పొట్ట గడుస్తుందే. దీనికోసం పెళ్ళి చేసుకోవాలా?... "-

* * * *

ఆలోచించిన కొద్దీ సీత అంతరంగం వుడికి పోతూంది.

ఎక్కడ లేని ఆవేశం పొంగి వస్తుంది.

'సీతా!' "భర్త కంఠం ఖంగుమంది

చురుగ్గా తల ఎత్తింది సీత.

"సీత! ఈ కాయితాలు చూడు. నీకు తెలుసో తెలియదో.... నా ఆస్తి.... నా సంపాదనలో ప్రతీ పైసా... ఆఖరికి ఈ బంగళా.... నా పిల్లలిద్దరివి.. అంటే మంజు - హరిలకే చెందేలా సంధ్య మరణించిన వెంటనే విల్లు రాశాను కావాలంటే ఈ కాయితాలు చూడు.... నీ ..."

అతని నోటి వాక్యం పూర్తి కానే లేదు.

""ఆపండి....." అంటు ఆవేశంగా అరిచింది సీత.

రోషంతో ఆమె మొఖం ఎర్రగా నెత్తురు చిమ్మింది.

అవమానంతో కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగి జలజలా చెంపల మీద జారాయి.

అతను తన మీదికి విసిరిన కాగితాల్ని తీసి టేబిల్ మీద పెడుతూ ఎంతో ఆవేదనగా అంది!-

"నేను కూడా ఒక్క మాట చెప్తాను. వినండి. కేవలం మీ ఆస్తి కాజెయ్యాలన్న దురాశతో నేను బిడ్డను కనటం లేదు. ముందు మీరీ విషయం తెల్సుకోవటం చాలా మంచిది......

....నేను అతి పేదరికం లోంచి వచ్చాను. నేను మీ అంత గొప్పదాన్ని కాకపోవచ్చు. కాని.... నేనూ మీ లాగే మనిషిని! నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకున్నది మీ ఆస్తి హోదా చూసి ఆశపడి మాత్రం కాదు. మన పెళ్ళికి ముందే .... మీ మనసు... మీ అభిప్రాయం.... ఈ ఇంట్లో నాస్థానం.... అన్ని తెలిసి కూడా నేను ఈ పెళ్ళికి తల వంచాను.

ఎందుకు?

పాతికేళ్ళు వస్తున్నా పెళ్ళికాలేదని ఇరుగు పొరుగు హేళనలు భరించ లేక..... నల్గురిలో బ్రతుకు నవ్వులు పాలు అవుతుంటే – మీరు నన్ను ప్రేమించి భార్యగ సరిఅయిన న్యాయం చెయ్యలేనని నిక్కచ్చిగా చెప్పినా– వేరే గత్యంతరం లేక బ్రతుకు తెరువుకి ఏదైతేనేం అనుకొని ఈ పెళ్ళి చేసుకున్నాను!

.... మీకు డబ్బు, చదువు, అందం, హోదా.... అన్ని వున్నాయి కనుక మీరు మీ మనసేమిటో .... చెప్పినా నేను ఈ పెళ్ళికి ఒప్పుకున్న కారణం అదే! కాని మీరు నా అంగీకారాన్ని ఇంకొకలా అర్థం చేసుకున్నారు.

నేను అభిమానం చంపుకుని మీ ఐశ్వర్యానికి దురాశ పడి ఈ పెళ్ళి చేసుకొన్నాను అని భావిస్తున్నారు కదు?"

ప్రభాకర్ దురుసుగా తల విదిల్చాడు.

"అవును నువ్వు అందుకే ఈ పెళ్ళికి ఒప్పుకున్నావ్. నాకు అప్పుడూ నీపై ఆ భావమే కలిగింది. ఇప్పుడు కళ్ళ ముందు ఋజువు అవుతూంది "

సీత రెండు చేతులు జోడించి వారిస్తున్నట్లు అంది.

"కాదండి. ప్రేమ లేని కూడు కడుపు నింపదు. నాకలాంటి దురాశలు లేవు. మీ స్థానంలో కుంటివాడు, గుడ్డివాడు – వున్నా బహుశా నేనే పెళ్ళికి తల వంచి వుండేదాన్ని. ఈ రోజు ఆడపిల్ల పెళ్ళి కావాలంటే కట్నం ప్రధాన సమస్య అయ్యింది. కాని మా వంటి పేదవాళ్ళు ఎక్కడ్నుంచి తేగల్రు? మీరు డబ్బులో పుట్టి డబ్బులో పెరిగారు. కనక మా వంటి వారి ఇబ్బందులు చెప్పినా అర్థం కావు. వరకట్నం చెల్లించలేక నాలాంటి ఎందరో సీతలు ఎన్నో రకాలుగ సమాజానికి



జీవితం చేజారిందా

"బలి" అవుతున్నారు ఈ మానసిక క్షోభ చెప్పినా మీరు అర్థం చేసుకో లేరు....

డబ్బులేక.... ఎదిగిన ఆడపిల్లల పెళ్ళిళ్ళు కాక.... అప్పులతో పరువు పోయి మా కుటుంబం వీధిన పడింది.

ఆ పరిస్థితిలో మీరు నన్ను చేసుకుందుకు అంగికరించారు.

నా తల్లితండ్రుల ఘోష చూడలేక మనసు ప్రతిఘటిస్తున్నా ఒప్పుకున్నాను.

నా బరువు బాధ్యతలు తగ్గించి నా పుట్టింటికి ఈ రకంగానైనా సహాయపడదా మనుకున్నాను.

ఏ ఆడపిల్ల అయినా "పెళ్ళి" అనగానే భవిష్యత్తు గురించి తియ్యని కలలు కంటుంది. బ్రతుకులో మాధుర్యాన్ని ఆశిస్తుంది. కాని కోరి కోరి చేదుని ఆహ్వానించదు.

ప్రేమ, ఆదరణ పంచి ఇయ్యలేని భర్తని కోరుకోదు.

అయినా నేను వీటన్నింటికి తలవంచానంటే అందుకు కారణం చితికిపోయిన మా కుటుంబ ఆర్థికస్థితి.

మాకు నిజంగా మీ ఆసి కాజెయ్యాలన్న దురాశ వుంటే మా నాన్న పెళ్ళికి ముందే నా కోసం మీ ఆస్థిలో కొంచెం వాటా అడిగి వుండేవాడు.

కాని మేము అటువంటివి ఏమీ యాచించలేదు.

నన్ను ఒక అయ్య చేతుల్లో పెట్టాలన్నదే వాళ్ళ తాపత్రయం.

మీకు నా నుంచి బిడ్డలు కలగటం ఇష్టం లేదని.... అసలు నేనంటేనే ఇష్టం లేదని కూడా నాకు తెలుసు.

అయినా మీ ఇష్టానికి వ్యతిరేకంగా నేను తల్లిని కావాలనే అనుకుంటున్నాను."

వ్యంగ్యంగా అడిగాడు ప్రభాకర్.

"ఎందుకో తెల్సుకోవచ్చా?"

అంత విషాదంలో నూ సీత చిన్నగా నవ్వింది.

"ఆస్థి కోసం మాత్రం కాదు. మీరు మేడలు మిద్దెలు సంపాదించు కున్నారు. అది మీ దృష్టిలో ఆస్థి.

కాని నేను అటువంటి ఆస్థి సంపాదించుకోలేని దాన్ని.

అందుకే మీకు ఇష్టం వుండదు అని తెల్సినా నాకు ఒక బిడ్డ కావాలి అనుకుంటు న్నాను. నా దృష్టిలో వాడే నా ఆస్థి. వాడే నా సంపద. వాడే నా జీవన సర్వస్వం! మీరు అన్నింటా పెట్టి పుట్టిన వారు. ప్రేమ, అభిమానం, ముత్యాల్లాంటి పిల్లలు.... తరగని సిరిసంపదలు మీ సొత్తు. అవన్ని మీ ఇద్దరు పిల్లలకే వుండ నియ్యండి....

మీరు ఆస్థిలో భాగం ఇచ్చినా నాకు, నా బిడ్డకి అక్కర్లేదు. కావాలంటే నేను ఇప్పుడే కాయితం మీద రాసిస్తాను. కాని నేను కోరుకునే ఆస్థిని నాకు దక్క నియ్యండి."

"నో ...." ప్రభాకర్ కఠినంగా మొఖం తిప్పుకున్నాడు.

"వద్దు. దయచేసి అంత మాట అనకండి. మీకు ఇద్దరు పిల్లలు వున్నారు. బిడ్డలపై ప్రేమ అంటే ఏమిటో మీకు బాగా తెల్సు. దయచేసి నా మీద మీరు అంత కసాయితనం ప్రదర్శించకండి. నేను మీ ఇంటికి వచ్చినప్పట్నుంచి చూస్తున్నాను. మీకు నా మీద కంటె పనిమనిషి సుబ్బులు మీద ఎక్కువ గౌరవం వుంది. నన్ను కుక్క కంటె ఎక్కువ హీనంగా చూస్తున్నారు. అయినా అన్ని భరించి నాకు నేను ఓదార్చు కున్నాను. కాని ... కాని.... నన్ను తల్లిని కావద్దని శాశించే అధికారం మాత్రం మీకు లేదు. భార్య అనుభవానికి కావాలి గాని అమ్మ కాకూడదా? మీకు నా మీద ప్రేమ లేకపోతే అది నా తప్పుకాదు. కాని నాకు మీ మీద ప్రేమ, గౌరవం అన్ని వున్నాయి. మీకు ఇష్టం లేకపోతే చెప్పండి. తక్షణం మీ ఇంట్లోంచి దూరంగా.... ఎక్కడికయినా వెళ్ళి పోతాను. అంతేగాని.... ఎదుటి మనిషిని గాయపరిచే ముందు.... కాస్త.... ఆలోచించుకోండి...."

"...... ....."

కన్నీరు చెంపల మీద ధారగా జారి పోతుంటె శోకదేవతలా సీత రెండు చేతులూ జోడించింది

వ్రేళ్ళతో సహా పెకిలించబడుతున్న మహా వృక్షంలా దుఃఖోద్వేగంతో కూలబడి మోకాళ్ళ మధ్య తలదించుకుంది.

ఆమె శోకంతో కుమిలి పోతూంది అనటానికి నిదర్శనంగా.... ఆమె శరీరం ఆకులా ఒణుకుతూంది

సన్నటి వెక్కిళ్ళ శబ్దం.... ఆ రాత్రి నిశ్శబ్దాన్ని భంగ పరుస్తోంది.

అప్పుడే తన కడుపులో జీవం పోసుకుంటున్న ఒక కసుకందుని చిదిమెయ్యాలి అనుకుంటే ఆ మాతృమూర్తి పడే వేదన....

ఎన్నడూ పెదవి విప్పి మాట్లాడని సీత ఒక్కసారిగ అంత పెద్ద వుపన్యాసం ఇచ్చేసరికి ప్రభాకర్ దిగ్భ్రాంతు డయ్యాడు.

అవును - కాదు అనలేని సందిగ్ధ పరిస్థితిలో నిశ్శబ్దంగా తన గదిలోకి వచ్చేశాడు.

ఒక విధంగా సీత చెప్పింది నిజమే. ఆమె వైపు న్యాయం లేకపోలేదు.

కాని....

గదిలో లైటార్పి అలసటగా మంచంలో వాలి కళ్ళ మీద చేతులు అడ్డం పెట్టుకున్నాడు.

బోనులో పడ్డ సింహంలా వుంది అతని పరిస్థితి.

అశాంతి.... మనసుని నలిబిలి చేస్తూంది.

హుఁ....

సీత....

ఎంత వుపన్యాసం ఇచ్చింది?

తనమాట కాదని.... తనని ఎదిరించి.... నిర్లక్ష్యం చేసే టంతటిది అయ్యిందా?

తాటాకు చప్పుళ్ళకి చెదిరే కుందేలు కొమ్ములొచ్చి సింహాన్ని ఎదిరించినట్టు.... ఎక్కడ్నుంచి వచ్చింది ఈమెకి ఇంత ధైర్యం?

కావాలంటే ఇంట్లోంచి వెళ్ళి పోతుందిట! అంతేగాని తన అభిప్రాయాన్ని మార్చుకోదుట!

వాట్ ఏ పిటి....?"

అవమానంతో ప్రభాకర్ మనసు కుతకుత వుడికినట్టు అయ్యింది.

"అసలు.... తను ఏమి ఆశించి ఈ పెళ్ళి చేసుకున్నాడు? కాని.... చివరికి ఏం

శివోక్తం

(ప్రఖ్యాత కన్నడ కవి సర్వజ్ఞ వచనలు ఆధారంగా)

సద్గుణో పేత పండిత సంగమంబు
కమ్మనౌ తీపి క్షీర పానమ్ము సమము.
నీచ కించిజ్ఞ దుర్మతి స్నేహితమ్ము
కఠిన పాషాణయుత మార్గ గమన సమము

కన్నెపిల్లను గాని, బంగారు నగల
గాని, తీపి పండ్లున్న వృక్షమ్ముగాని
కన్నులారగ ఒంటియై గాంచినంత
కోర్కెలివ్వారి మనసున గూడిరావు

తనువు తూలంగ మద్యమ్ము త్రావి త్రావి
తనకు గల ఆస్తిపాస్తుల ధారవోసి
బలము, పేరును గోల్పోయి, పతితుడగుచు
ఇంటి కీర్తిని మనుజుడు మంటగలుపు

- కనమలూరు వెంకట శివయ్య

జరుగుతూంది? ఇప్పుడు విచారించి ఏమి లాభం లేదు. పరిస్థితి చెయ్యి జారిపోయింది!....

అయినా అసలు.... తనదే పొరపాటు.

తనకి మళ్ళి పిల్లలు ఏమిటి?

ఇప్పటికయినా తను కళ్ళు తెరిచి మెలుకువగా వుండకపోతే మంజా, హరిబాబుల భవిష్యత్తు తన కళ్ళముందే చిత్రం అయిపోతుంది. వాళ్ళ మీద తను పెట్టుకున్న ఆశలు, కలలు.... అన్ని కల్లలై పోతాయి....

అప్పటికప్పుడే అతని మనసులో ఒక నిర్ణయం స్థిరపడింది.

ఆవేశంతో తన గదిలోకి వెళ్ళి ఫోన్ ఎత్తి డా. ఆనంద్ నర్సింగ్ హోమ్‌కి నంబరు కలిపాడు.

అవతల్నుంచి వెంటనే సమాధానం వచ్చింది.

"హలో .... డా. ఆనంద్ హియర్.."

"హలో ఆనంద్. నేను ప్రభాకర్ని. యామ్ ఐ డిస్టర్బింగ్ యూ....."

"నో.... నాట్ ఎటాల్!"

"నీతో అర్జంటుగా మాట్లాడాలి. రమ్మంటావా?"

ఆనంద్ కాస్త ఖంగారు పడినట్లు అయ్యాడు....

"ప్లీజ్ డు కమ్ .. ఏమిటి అంత అర్జంట్? మళ్ళి పిల్లల కేమన్నా?. ."

గేటు దాటించి రోడ్డు మీద నిలిపి గేటు మూసి తిరిగి నిశ్శబ్దంగా కారులో వచ్చి కూర్చున్నాడు.

సమయం తొమ్మిది గంటలు కావస్తుంది.

రాత్రి పూట కావటంతో రోడ్డు కొంచెం పల్చగా నిర్మానుష్యంగా వుంది.

ఒకటొకటిగా దుకాణాలు మూసేస్తున్నారు.

బల్బుల తోరణాలు కట్టినట్లు వీధి దీపాలు వెలుగుతున్నాయి.

కారు నెమ్మదిగా పోతూంది.

ప్రభాకర్ చేతులు అలవాటుగ డ్రైవింగ్ వీల్ మీద కదులుతూంది.

ఎంత "వద్దు" అనుకున్నా గతం జ్ఞాపకం వస్తూంది.

బుట్టలో పెట్టిన పాముల్లా అతని మనసు నిండా ఆలోచన్లు....

ఇప్పుడు సీతకి ప్రెగ్నెంట్ అని తెలియగానే తనకి ఎందుకో.... అంత చిరాకు వేసింది. కోపం ఆపుకోలేక పొయ్యాడు. ఆవేశంతో ఆమెని ఏమేమో అన్నాడు.

కాని....


సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం సంధ్య మురిపెంగా తన రెండు చేతులూ పట్టుకుని సరిగ్గా ఇదే మాట చెప్పింది.

ఆ క్షణం.... తను ఎంత పులకాంకితుడు అయ్యాడు?

ప్రపంచ విజేతలా ఎంత ఆనందం?

అవును....

గడుసులోకం — బాబు



ప్రభాకర్ చిన్నగా నవ్వాడు.

"నో.... నో.... దే ఆర్ ఫైన్. నేనే నీతో కొంచెం పర్సనల్‌గా మాట్లాడాలి...."

"ఆల్‌రైట్, ప్లీజ్ కమ్.... నేను ఇంకొక రెండు గంటల దాకా ఇక్కడే వుంటాను."

"ఆనంద్.... నా మనసేం బాగుండ లేదురా?"

ప్రభాకర్ కంఠంలో స్పష్టంగా దిగులు ధ్వనించింది.

ఆనంద్ విచలితుడు అయ్యాడు.

("మళ్ళి ఏం జరిగింది?" అతని నొసళ్ళు ముడి పడ్డాయి)

ప్రభూ! అసలు ఏం జరిగింది?"

"..... ....!?"

"సరే.... వెంటనే బయలు దేరిరా. మాట్లాడు కుందాం. అయినా.... నువ్వు ప్రతీ చిన్న విషయానికి అంతగా అప్‌సెట్ కావటం బాగుండ లేదురా...."

"నీకేం ఇబ్బంది...."

"నో.... ప్లీజ్ కమ్. ఐయామ్ వెయిటింగ్ ఫర్.... యూ....."

"థాంక్స్...." అంటు ఫోన్ క్రెడిల్ చేశాడు ప్రభాకర్.

పది నిమిషాల్లో డ్రెస్ మార్చుకుని పెద్ద పెద్ద అంగలు వేస్తూ పోర్టికోలోకి వచ్చి కారు బయటికి తీశాడు.

అప్పటికింకా తనకి, సంధ్యకి వివాహం కాలేదు. స్టూడెంటు మామ్మూలు లైఫ్ గురించి ఆలోచించటం కంటి కాలేజి లైఫ్ ఎంజాయ్ చెయ్యటమే తెల్సు.

"లవ్‌బర్డ్స్" అని, "మేడ్ ఫర్ ఈచ్ అదర్" అని కాలేజిలో పేరు తెచ్చుకున్నారు.

మిన్ను విరిగి మీద పడ్డా తామిద్దరూ పెళ్ళి చేసుకోవాలని అనుకున్నారు.

అందుకే చాలా ఫ్రీగా వుండేవారు.

సంధ్య హాస్టల్ స్టూడెంట్.

తను డే- స్కాలర్!

ఆ రోజు క్లాసులు లేకపోవటంతో తామిద్దరు గార్డెన్స్‌కి వెళ్ళారు.

అప్పుడు చెప్పింది సంధ్య... "ఆ విషయం".

ఆ రోజు తన గుండె ఎంత పులకించింది.

అంతే!

ఆ మరుసటి నెలే తాము ఘనంగా పెళ్ళి చేసుకున్నారు.

సంధ్య వైపు పెద్ద వాళ్ళ నుంచి ఏమి అభ్యంతరాలు రాలేదు.

కాని తనవైపు.... నాన్న కంటి అమ్మ కాస్త గుణిసింది.

అయినా ఆవిడ గెడ్డం పట్టుకుని బ్రతిమాలి ఒప్పించాడు.

(ఇంకాఉంది)

ఉన్నతులు

కె.కె.రఘునందన



జీవితం ఎంత 'చిత్రమైంది' - ఇలా సుందరం అనుకోవటం ఆ రోజుల్లో ఎన్నోసారో!

వేదాంతిలా నిర్లిప్తమైన చిరునవ్వు కదలాడి, క్షణంలో అది కూడా కనిపించటం మానేసింది.

కిటికీలోంచి బయటికి చూసాడు సుందరం!

చిన్న వాన తుంపర ... ఉదయం నుండి అలాగే కురుస్తూంది' చిన్నప్పుడయితే ఎంచక్కా యిలాంటి వానలో తడిసేవాడు తాను!

ప్చ్! ఆ రోజులు పారిపోయాయి. నెత్తి మీదికి బాధ్యతలు ఎక్కికూర్చున్నాయి. రాను రాను సమస్యలు పుట్టలో చీమల్లా పుట్టిదొస్తున్నాయి.

సుందరానికి ఒకటే దిగులుగా ఉంది.

తానింత మనిషై వుండి ఎవరి బ్రతుకుల్ని ఓ ఒడ్డుకి చేర్చలేకపోయాడు!

పిల్లలు ముగ్గురే!

పెద్దది ఆడపిల్ల సుగుణ - మిగతా వాళ్ళు రవి - రామం!! కానీ ఆ ముగ్గురే ముప్పైమందిలా భారమైనారు!

రవి రామాలను చదివించడమైతే చదివించగలిగాడు కానీ, వాళ్ళ బ్రతుకుల్ని స్థిరం చేయలేకపోయాడు

ఎవరి కాళ్ళు పట్టుకుని ఉద్యోగం యిప్పించమని అడిగినా - వాళ్ళ నుండి వచ్చిన మాట 'లంచం'?

ఏది! తన దగ్గర అంత డబ్బు!!

"ఒరే! రవీ, రామం!! మీ యిద్దరికీ నే చెప్పేది ఒక్కటేరా! మంచి ఉద్యోగం, హోదా ఆశించటం డిగ్రీలు పొందిన మీకు సహజం! అయితే పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకుని మనం అందరిలాగా 'ఉద్యోగం రాలేదు' అని నిరాశ చెందటంకంటే ఏదో ఒక చిన్న నౌకరి సంపాదించుకోనటం మంచిది" అని చెప్పాడు - అది బాధపడుతూనే.

తండ్రి మాటల్లో వాస్తవం అవగాహన పరుచుకున్నారేమో ఆ రోజు నుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు.

రవి - రామం చెప్పుల షాపులో చేరారు.

అప్పుడు వారిని చూసిన సుందరానికి కొద్దెయినా సంపాదిస్తున్నారన్న సంతోషం - వారి అర్హతలకు తగిన ఉద్యోగం రానందుకు కాస్త జాలి కల్గినాయి.

తనే డబ్బు నిలవేసి ఉంటే - వాళ్ళకి యింతకంటే రాజాల్లాంటి వుద్యోగాలు దొరికేవి.

ప్చ్! పొదుపు!

ముచ్చటగా మూడే అక్షరాల మాటయినా - దాన్ని పాటించడానికి ఎంత నియమం ఉండాలి.

రేపు గురించి ఆలోచించే మనిషి - తప్పక పొదుపు చేస్తాడు. కాని ఆ ముందు చూపులేక పోబట్టే - బడి పంతులుగా వుద్యోగం చేసినంత కాలం సర్దాగా ఖర్చులు చేసేసి చివరికి రిక్త హస్తాల్తో మిగిలాడు

"ఏమండీ! మనం ఎంత ఖర్చు చేస్తున్నాసరే మన భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని - ప్రవర్తించాలి కాబట్టి జీతంలో నెలకి పది రూపాయలైనా కట్టండి పోస్టాఫీసులో వడ్డీ బాగానే వుంటుందిట." అని పొదుపు అవసరాన్ని హెచ్చరిస్తూ రాజ్యం అనేది

అదేంటో గాని అర్ధాంగి మాటలు అంత రుచించేవి కావు. ఆ పది రూపాయలు వుంటే - ఐదు ప్యాకెట్ల సిగరెట్లో లేక రెండు సినిమాలో వస్తాయనే ఆశపడేవాడు.

కొంతకాలం గడచింది

రవికి ఏడేళ్ల ప్రాయంలో తాటి చెట్టు ఎ... పడిపోతే - హాస్పటల్లో జాయిన్ చెయడానికి మిగతా ఖర్చులకి - అప్పు చెయవలసి వచ్చింది

అవే తను దాచి వుంటే? అన్న ఆలో... స్ఫురించింది ఆ సంఘటన తదుపరి పొ...



వెయ్యాలనుకున్నాడు కాని విలాసాలు కళ్ళ ముందు నర్తించేసరికి - పొదుపు చేయాలనే యోచన దూరంగా విసిరికొట్టబడింది

కిటికిలోంచి ఒలిపిరి కొట్టింది

మొహం మీద పడ్డ తుంపరల్ని తుడుచుకున్నాడు సుందరం ఆలోచనల్లోంచి బయటపడి.

గదిలో చీకటిగా వున్నా - దీపం వెల్గించాలనే ప్రయత్నం కూడా చేయలేదు

ఏమండి తలుపు చప్పుడుమంది

తల తిప్పాడు

రాజ్యం"

అయ్యో నా రాత అదేంటండి' అలా చీకట్లోనే కూర్చుని ఆలోచిస్తున్నారు"; అని లైటు వేసింది.

వెలుగు చూడని ఆలోచనలకి చీకటే మంచిది నిరసంగా పలికాడు సుందరం

మీ మాటల్లోనే నాకంతా అర్థం అయిందిలెండి. సుగుణ వచ్చి అప్పుడే వారం అయింది. కనీసం ఉత్తరమైనా వ్రాస్తే 'అంది పొడిగా దగ్గి

'హు! ఉత్తరం!! అందులో ఏం వ్రాయమంటావు" తిరిగి భార్యనే ప్రశ్నించాడు.

'అదికాదండి' మర్యాదకోసం కొద్దికాలం ఆగితే ఎల్లా చేత పంపిస్తామని రాస్తే బాగుంటుందని" సూచించింది రాజ్యం

'ఔన్నిజమే! కాని' ఇప్పుడున్న పరిస్థితిలో నాకేముందని - అల్లుడికి భరోసా యివ్వను. హామి యిస్తే ఖచ్చితంగా జరిపి తీరాల్సిందే రెండువేలంటే మాటలా మనబోటి వారికి - రాజ్యం! అన్నీ తెలిసిన నువ్వు కూడా!" బాధగా పలికాడు కణతలు రుద్దుకుంటూ.

'అయితే ఏం చేద్దాం!" ఆమె కూడా భర్తలాగే బాధపడుతూంది.

వారిరువురి యోచనలు - ఒకేలా సాగుతాయి ఎలా అన్న ప్రశ్న వారి అంతరంగంలో కందిరీగలా 'గి' పెడుతోంది.

వారి ఒక్కగానొక్క కూతురు సుగుణ. ఆమెని మెట్టినింట్లో పాదం మోపించగలిగారు కాని - ఆ పాదం తమ యింట్లోనే అరు నెల్లు తిరక్కుండా పెడుతుందని - అదే పాదం తమ గుండెల్ని బలంగా నలిపేస్తుందని కాని ఊహించలేదు.

అల్లుడి కోరికలు రాను రాను అధికం అయిపోతున్నాయి. హీరో మెజిస్టిక్. సాన్యో టేప్ రికార్డర్. ఆల్విన్ ఫ్రిజ్ . . యింతకాలం అప్పో. సప్పో చేసి - అల్లుడి కోరికల్ని బ్రతికించారు.

కాని కూతురి కళల్లో నీటికి అనకట్ట వేయలేకపోయారు.

అల్లుడు అప్పుల్లో ఉన్నాట్ట. . డబ్బు కావాలిట.

వారం క్రితం కూతురు తెచ్చిన కబురు ...

ఆ రోజు మొదలు అన్నం నోటికి వెళ్ళలేదు ఆలోచనలే కడుపులో ఆకల్ని చంపేసాయి. బుర్రని పాడు చేసాయి.

వారిద్దరూ కొట్టుమిట్టాడుతుండగానే తలుపు తోసుకుని వెళ్ళింది సుగుణ.

కన్నీటి చారికలు బుగ్గలపై...

"అమ్మా! మీ యిద్దరికీ నేను బరువైపోయానమ్మా! నాకు పెండ్లిచేసి ఆర్థికంగా దిగజారిపోయిన మీరు మా వారి కోరికలకి మరింత కృంగిపోతున్నారు.' మానసికంగా క్షోభిస్తున్నారు. నేను చచ్చిపోతే అని బావురుమంది.

"అంత మాటనకమ్మా సుగుణా! మేం బ్రతికి వుండగానే నువ్వు చావటమా' దానివల్ల మా పేగుల్లో మరింత ఆరని చిచ్చు ఔతుంది. దయచేసి అటువంటి ఘోరానికి ఒడిగట్టకు. ఈ వెధవ బడిపంతులు వుద్యోగంలో నేనేం సంపాదించలేక పోయాను. ఉన్ననాడు ముందు చూపుతో ప్రవర్తించి ఉంటే యిలా మన బ్రతుకులు వీధినపడేవి కావు" అని ఊరడించారు

తండ్రి అలా ఊరడించినా మనస్సు శాంతించలేదు సుగుణకి.

అంతటి వ్యధ గుండెని కొండ చిలువలా చుట్టేస్తున్నా! ఏడుపుని రాకుండా ముని పళ్లతో నొక్కేసాడు సుందరం

సుగుణ కళ్ల నుండి బొట్లు బొట్లుగా నీళ్లు రాలుతున్నాయి.

మౌనం పులుముకుంది.

సుందరం కళ్ల ముందు అల్లుడు భరత్ మెదిలాడు.

అనుక్షణం విలాసాలతో గడపటమే నాగరికమనుకునే - యితరుల్ని ఏదో విధంగా పైసాచికంగా హింసించే ఆధునిక రాక్షసుడు భరత్.

ముట్టచెప్పవలసిన కట్నం యివ్వలేకపోయినందుకు - భరత్ క్షణం క్షణం కూతుర్ని పుట్టింటికి తోసేస్తూ- తమని శిక్షిస్తున్నాడు.

భరత్ వృత్తి ఆఫీసర్. ప్రవృత్తి రాక్షసత్వం.

వస్తున్న రెండు వేల జీతం ఏమౌతుంది?!

ఎంతలా ఖర్చు చేసినా మిగల్చొచ్చు.

ఉన్నతులు

కాని - వ్యసనాలకి బానిసయిన అతనికి డబ్బు మంచి నీళ్లప్రాయమే కావచ్చు. తన వ్యామోహంలో ఎవర్ని లక్ష్యపెట్టడు.

కేవలం భార్య తెచ్చే డబ్బు మీదే అపేక్ష ..

అది ప్రతిసారి - వేడి రక్తం రుచి మరిగిన పులికి మల్లే డబ్బు రుచి మరిగాడు. అందుకే సుగుణని వేధిస్తున్నాడు.

అయితే కూతురి ముఖం చూసి - ఆమె కాపురం కళకళ్లాడాలనే ఆశతో అన్ని భరిస్తున్నాడు.

సుందరం గతంలోంచి బయటకు వచ్చేసరికి - అంతవరకూ కనురెప్పల లోపల పొదిగివున్న నీటి బిందువులు నేలరాలాయి.

ఎలాగైనా సుగుణని- భర్త వద్దకు పంపాలి. భర్త ఎటువంటి వాడైనా - లోకధర్మంగా మెట్టినింటికి పంపడం ఉచితం.

ఆలోచిస్తుండగానే వానలో తడుచుకుంటూ వచ్చారు రవి, రామం.

రాజ్యం కొడుకులిద్దరికి తువ్వాళ్లందించింది.

కాంతిలేని ముగ్గురి వదనాల్లోకి వింతగా తిలకించారు వాళ్లు.

"నాన్నా! ఏమైంది మీకు! ఎందుకలా వున్నారు." అడిగాడు రవి.

రాజ్యం నోరు మెదపబోయింది.

వారిస్తూ - "రాజ్యం! వాళ్లు పసివాళ్లు - వారికి మన బాధలు చెబితే ఏమిటి సుఖం. వారి మనసుల్ని కష్టపెట్టినట్లు ఔతుంది." అని ప్రాధేయంగా చూసాడు సుందరం.

"అమ్మా! నాన్న - మాటలకేంగాని! ఏమిటి సమస్య? చెప్పమ్మా!" ఒత్తిడి చేసాడు రామం.

కొడుకులిద్దరి ప్రోద్బలంతో చెప్పక తప్పలేదు.

మొదట - సుగుణ ఎందుకొచ్చింది చెప్పింది

'ఒరే! సుగుణ కాపురం చల్లగా బాగుండాలనే మనందరి ఆశరా? కాని ప్రస్తుతం సుగుణ భర్త అవసరాన్ని తీరుస్తే తప్ప దానికి మెట్టినింటికి వెళ్లే అవకాశంలేదు." అని ఏడ్చింది రాజ్యం

"అమ్మా! మమ్మల్ని పెంచి పోషించినందుకు - యిప్పటికేదో ఉద్యోగాలు చేస్తూ ఉన్నాం. మన కష్టాలేమిటో మాకు తెలీని పరిస్థితి అయిపోయింది. ఉదయం వెళ్లి ఏ రాత్రికో వస్తాం. నాన్నగారి బాధ్యతలు మేం మోయటానికి ఎప్పుడూ సిద్ధమే'అయితే సుగుణ సమస్య మాకు తెలీదు. లేకపోతే ఏనాడో తీర్చేవాళ్లం" అని ఆగాడు రవి

"అయినా మీరు తెచ్చే జీతం రాళ్లతో ఏం చేయగలరు? పొదుపు చేయటం కూడా మీకు కష్టమేరా!" అని నిట్టూర్చాడు సుందరం.

"నాన్నా! అలా అనకండి! మనిషి నిరాశావాదం వైపు ప్రయాణిస్తే ఏ పనీ చేయలేడు చిన్న ఆధారం దొరికితే చాలు ఒడ్డుకి పోగలమనే మనిషి. కొండల్నైనా పిండి చేసే శక్తి సంపాదిస్తాడు. నిజంగా ఓ విషయం చెబితే మీరాశ్చర్యపోతారు అని చెప్పాడు రామం.

"ఏమిటి?" ప్రశ్నించాడు సుందరం ఆశ్చర్యంగా.

"రవీ నేనూ కూడా చిన్న ద్యోగాలే చేస్తున్నాం - చిన్న మొత్తాలే అందుకుంటున్నాం. అయినా నెల నెల పొదుపు చేస్తున్నాం. అయిదేళ్లు క్రితం కొట్లో ప్రవేశించిన మొదట్లో మా యజమాని చమన్‌లాల్ మమ్మల్ని పిలిచాడు.

"అబ్బాయిలూ మీ జీతంలో ఇరవై రూపాయలు చొప్పున మినహాయిస్తాను. అది మీ పేర పోస్టాఫీసులో వేస్తాను. చివర మీకు చాలా వస్తుంది. మీకిప్పుడు యిది కొంచెం కష్టమనిపించినా ముందు జాగ్రత్త కోసం చెబుతున్నాను! అన్నారు. సరేనన్నాం. దాని ఫలితం యింతకాలానికి ఫలించింది. వారం క్రితమే అయిదువేలయింది. రేపు పోస్టాఫీసుకి వెళ్లి తీసుకుంటాం" అని ఆగారు.

సుందరం రవి మాటలకి నిర్ఘాంతపోయాడు.

రామం - "సుగుణకి కావలసిన రెండు వేలు యిచ్చి పంపండి ఈసారికి! భరత్‌ని మార్చే ప్రయత్నం తర్వాత చేద్దాం" అన్నాడు.

ఒకప్పుడు తను పది రూపాయలైనా పొదుపు చేయలేకపోయాడు.

కాని వాళ్లు చేస్తున్న చిరుద్యోగాల్లో వస్తున్న జీతంలోనే పొదుపు చేసారు.

ఎంత వ్యత్యాసం.

కాలంలో ఎంతటి మార్పు?


తరంలో ఎంతటి అంతరం?!

తనకన్నా బాగా ఎదిగిపోయారు.

అదే చాలు తనకి

సుందరం కళ్లకి కొడుకులిద్దరు రెండు ఎత్తైన ఎవరెస్టు శిఖరాల్లా ఉన్నతంగా కనిపించారు.

బయట వర్షంతో పాటే సుందరంలో కూడా బాధ తగ్గుముఖం పట్టింది. □



హైదరాబాద్ నోట్‌బుక్

నవోదయ పాఠశాలలు :–

నా చిన్ననాటి నుంచి – అంటే ఏడు దశాబ్దాలుగా – చూస్తున్నాను, మనదేశంలో విద్యారంగంపై ప్రభుత్వాలు దాడి చేస్తున్నంతగా, మరే రంగాన్ని తాకనైనా తాకవేమో అనిపిస్తుంది భాషాకుల వర్గ రాజకీయ పక్షాల ప్రముఖులు ఎవరు అధికారానికి వచ్చినా, వారి మొదటి చూపు విద్యారంగంపై పడుతున్నది. ఆ రంగం మైనపు ముద్ద వినాయకుణ్ని చేయవచ్చు, కోతినైనా చేయవచ్చు కాని అధికారానికి వచ్చే నాయకులు ఈ రెండింటనైనా చేయకుండా తమ బొమ్మలనే చేసుకొంటున్నారు బ్రిటిషు వారి హయాములో ఇంగ్లీషు ప్రధానంగా చదివిన వాడిది గొప్ప ఇంగ్లీషు లిటరేచర్‌తో ఎం ఏ ఓయ్! ఏమనుకున్నావ్? అనేవారు ఆశ్చర్యంగా వారికే పెద్ద పదవులు. ఇంగ్లీషు డ్రాఫ్టింగ్ బాగా రావాలి. ఇంగ్లీషులో బాగా మార్కులు వస్తే, తక్కిన వాటిలో తక్కువైనా పైకి తోసేవారు జాతీయోద్యమం వచ్చింది. నయీతాలిమీ, మరొకటి మరొకటి వచ్చాయి. జాతీయత, జాతీయత అనే పేరుతో బ్రిటిష్ వారిని ఎదుర్కొనడానికి ప్రాంతీయ వీరులంతా హంపయ్య, పల్నాటి ఎలమంద, కట్టబొమ్మన్ వంటి వాళ్ళు పైకి లేచి వచ్చారు భారతదేశంలో ప్రతి ప్రాంతమూ వీరప్రసువు. కనుక ఎవరికి వారు తమ గొప్పలు చెప్పుకొనడం సహజం. పాత చరిత్ర అలా వుండగా, మధ్యయుగంలో విదేశీయుల, విజాతీయుల దండయాత్ర ప్రవాహాన్ని అరికట్టి సంస్కృతిని నిలబెట్టిన విజయనగర సామ్రాజ్యం వంట దానిని స్థాపించుకొన్న ఆంధ్ర కర్నాటకులు గర్వపడడం. అతి ప్రాచీన భాషా సంస్కృతులతో విలసిల్లే తమిళులు గొప్పలు చెప్పుకోడం అనుచిత మేమీ కాదు. భారత కాలం నుంచి దేశసమైక్యానికి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం అవసరమన్న సంగతిని గుర్తించి, ఆచరణలో పెట్టించినవాడు మహారాజనీతి ధురంధరుడైన కృష్ణుడు. కాని, అతడూ, తక్కిన వారూ ప్రాంతీయ భాషల జోలికి పోలేదు అవసరమైన వాళ్ళు, తమ భావాలు ఇతరులకు తెలియజేయాలనే ఉత్సుకత గలవారు కేంద్ర భాషను, దేశ వ్యాప్తంగా అందరికి – ముఖ్యంగా విద్యావంతులకు – అర్థమయ్యే భాషను నేర్చి, దానిలో రచనలు చేసేవారు. ఆ విధంగా ప్రాకృత సంస్కృతాలు బృహద్భాండా గారాలయ్యాయి అప్పటి మేధావులు ప్రాంతీయ భాషల నిగ్గును సామాన్య భాషకు చేర్చారు. దానివల్ల ప్రాంతయ భాషలకు ప్రశస్తి కలిగింది. ఇతరులు సామాన్య భాష ద్వారా ప్రాంతీయ భాషా సాహిత్యాల మాధుర్యాన్ని చూరగొన్నారు. రాజకీయంగా ఎలా వున్నా, సాంస్కృతికంగా సామరస్యం ఉండేది కాని, అన్యదేశీయుల పరిపాలన దేశంలో స్థిరపడడంతో పరిస్థితి మారింది. అయినా, వారూ ప్రాంతీయ భాషల జోలికి అంతగా పోలేదు పూర్వం జీవికకు భాషకు చదువుకు సంబంధం తక్కువ. ఏవో వృత్తులతో జీవించే వారు చదువు, భాష మనో-వికాసానికి నేర్చేవారు. విదేశీయులు తమ అవసరాల కోసం తమ భాషాధ్యయనంతో స్థానికులను ఉపయోగించుకొనడం ప్రారంభం కావడంతో చదువుకు వృత్తికి బలమైన లంకె ఏర్పడింది. ఆ చదువులు చదివి ఎగబ్రాకాలని అందరూ ఉవ్విళ్ళూరసాగారు. దానితో వారు పెట్టిన విద్యా విధానపు గాడి నుండి మన జీవితపు బండి తప్పడానికి అవకాశం లేకపోతున్నది ఆ పద్ధతిలోనిదే కేంద్ర ప్రభుత్వపు నవోదయ పాఠశాలల ప్రణాళిక. ఇది ఒకవిధంగా చూస్తే రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాలకు భిన్నమనే అనాలి శ్రద్ధ గల విద్యార్థులను మహా మేధావులను చేయడానికి రాష్ట్రప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూళ్ళు నడుపుతూనే వుంది త్రిభాషా సూత్రాన్ని చిత్తశుద్ధితో మొదటి నుంచి అమలు పరుస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ అగ్రగణ్యం, అలాంటప్పుడు నవోదయ పాఠశాలల అవసరమేమిటో కానరాదు. మాతృ భాష ద్వారానే పిల్లలు అన్ని విషయాలు చక్కగా నేర్చుకుంటారనేది ప్రపంచమంతటా అంగీకృతమైన విధానం ఇది ఆచరణీయమని, సముచితమని ప్రయోగాత్మకంగా నిరూపిత మైంది ఇతర భాషలను పరస్పరావగాహనకు, వ్యవహారరీత్యా నేర్చుకుంటే చాలు. ఈ పద్ధతి ఇప్పటి రాష్ట్ర పాఠశాలలలో వుండనేవుంది నవోదయ పాఠశాలల్లో 6, 7 తరగతులలో మాత్రమే మాతృభాషలో శిక్షణ వుంటుంది తర్వాత పై తరగతులలో హిందీ లేక ఇంగ్లీషులలో శిక్షణ ఉంటుంది. అంటే విద్యార్థులకు సెకెండరీ విద్య తమ మాతృభాషలో జరుగదన్నమాట. ఇది హిందీ మాతృ భాషగల విద్యార్థులకు వుండదు ఇలా నూతన విద్యా విధానం హిందీ భాషేతర విద్యార్థులకు, హిందీ భాషా విద్యార్థులకు మధ్య విచక్షణ చూపిస్తుంది. ఈ పాఠశాలలలో చదివిన వారికే ఉత్తరోత్తరా అవకాశాలు ఎక్కువ వుండగలవు గనుక, నవోదయ పాఠశాలల వల్ల ప్రాంతీయ భాషల అభివృద్ధి కుంటు పడుతుంది. హిందీలోనో ఇంగ్లీషులోనో చదువుకుందాం. వాటిలోనే ఉన్నత విద్యకు అవకాశం వుంది తద్వారా ఉద్యోగాలకూ అవకాశాలు ఎక్కువ– అనే భావం ప్రాంతీయ భాషా విద్యార్థులకు కలుగడంతో మాతృ భాషాధ్యయన బోధనలు మూలబడుతాయి

అంతేకాక నవోదయ పాఠశాలల వల్ల రెండు వర్గాలు ఏర్పడతాయి– హిందీలోగాని, ఇంగ్లీషులో గాని చదువుకున్న మేధావుల వర్గం, మాతృభాషలో చదువుకున్న సాధారణ వర్గం. దీని వల్ల దేశంలో సమైక్య భావానికి మారు అనైక్య భావం ప్రబలే ప్రమాదంవుంది. నవోదయ పాఠశాలల వల్ల దేశమంతటా కళాశాలా శిక్షణ క్రమంగా హిందీ – ఇంగ్లీషులలోకి మారిపోయి, కొన్ని సహస్రాబ్దాల సాహిత్య సంస్కృతులున్న ప్రాంతీయ భాషకు కళాశాలలలో నామమాత్ర స్థానం మిగులుతుంది. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి శ్రీ ముద్దుకృష్ణమ నాయుడు జూన్ 17న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ మానవ సహజ సంపదభివృద్ధి శాఖా మాత్యులు శ్రీ పి. వి. నరసింహారావు గారికి ఒక లేఖ వ్రాసిందని, దానిలో నవోదయ పాఠశాలలు దేశ సమైక్యానికి తోడ్పడవని స్పష్ట పరచిందని తెలుపుతూ, ఆ లేఖ ప్రతులను పత్రికా ప్రచురణకు అందజేశారు. దేశ సమైక్యం విద్యా విధానాన్ని మార్చడం వల్ల సిద్ధించదు. ఆయా ప్రాంతాల వారు పరస్పర భాషా వాఙ్మయ సంస్కృతులను గౌరవించడం నేర్చుకొన్నప్పుడు సిద్ధిస్తుంది. పూర్వం వుండేది. ముఖ్యంగా తెలుగు నాడులో ఈ సామరస్యం విశేషంగా ఉండేది. తెలుగు రాజులు తమిళ, కన్నడ, మహారాష్ట్ర రాజులతో వియ్యం పొందారు. పెక్కు కులాల వారు రాజుల వెంట, రాణులవెంట వచ్చి స్థిరపడ్డారు. తమ భాషలను మరచిపోయి, తెలుగు వారిలో ఏకమయేంతగా సామరస్యం సాధించారు భాష ఒక్కటయినంత మాత్రాన సామరస్యం సిద్ధిస్తుందనడం కల్ల. మధ్య ప్రాచ్యంలోని దేశంలో మతం, భాష, సంస్కృతి ఒక్కటే. కాని ఒకరి గొంతులు మరొకరు నరుక్కుంటున్నారు స్కాండినేవియన్ దేశాలలో నాలు గైదు భాషల వారు సహజీవనం చేస్తున్నారు. పరస్పర గౌరవం వల్లనే సమైక్యం కలుగుతుంది. దానికి, మానవత్వ విస్తరణకు, మనః పరిపాకానికి దోహదం చేయాలి. అది పరిపాలన రీత్యా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి పొందినప్పుడు చేకూరుతుంది.

ఉపశ్రుతి:–

ఏంసార్, ఇలాటి వారిని ఎన్నుకొన్నారే?- అనడిగాను ఒక నాయకుణ్ణి ఒక ఎన్నికల సందర్భంలో. వాడూ గాడిదే, మనవాడూ గాడిదే తెలిసిన గాడిద గదా అని మన వాడినే ఎన్నుకున్నాం- అన్నాడు ఆ నాయకుడు.

–తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd.,
by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3,
Editor S Radhakrishna, Phones .- Business . 61247, 61248, Editorial : 75667

ఆమెకీ చీకటికీ మధ్య నిలిచేది
మీ సంతకం మాత్రమే

శ్రీ కె. ఎస్ గుప్త
జనరల్ సెక్రెటరి
లోక్ కల్యాణ్ సమితి,
సుచేతాభవన్, 11–ఎ విష్ణుదిగంబర్‌మార్గ్
న్యూఢిల్లీ – 110002

పేరు ....
చిరునామా ....
వృత్తి ....
తేదీ ....
టెలిఫోన్ ....
ఇన్‌కమ్ టాక్స్ ఆక్టు 80 జి ప్రకారం మినహా ఉంది

ఒక ఆపరేషనుకి రు. 100 చొప్పున నేను చేయించ దలుచుకున్నది

☐ సాలుకి ఒక కాటరాక్టు ఆపరేషన్ – సంవత్సరం/ ఆరు నెలల చొప్పున చెల్లింపు

☐ సాలుకి రెండు కాటరాక్టు ఆపరేషన్‌లు – సంవత్సరం/ ఆరు నెలల చొప్పున చెల్లింపు

☐ సాలుకి నాలుగు కాటరాక్టు ఆపరేషన్‌లు – సంవత్సరం/ ఆరు నెలల చొప్పున చెల్లింపు

సాలుకి ఆరు కాటరాక్టు ఆపరేషన్‌లు – సంవత్సరం/ ఆరు నెలల చొప్పున చెల్లింపు

దీనితో బాటు క్రాస్ చేసిన చెక్కు/ డిమాండు డ్రాఫ్టు, లోక్ కల్యాణ్ సమితి పేర, పంపుతున్నాను. రు .. కి నేను ఎవరికి సాయం చేస్తున్నానో వారి ఫోటో (లు) ఇతర వివరాలు పంపగోరుతాను



నీడలు పెరిగి పోతున్న ప్రపంచాన్నొకదానిని ఊహించండి.
అందులో కంటి చూపులు అంధకారంలోకి జారిపోతున్నాయి.

ఆ ప్రపంచంలో క్రమంగా చీకట్లు అలము కొంటున్నాయి.

కేటరాక్ట్ (శుక్లాలు) కనుపాపని కమ్మివేసి కంటి వెలుగుని నిరోధించే ఒక జబ్బు.

మన దేశంలో 60 వయసు దాటిన లక్షలాది మంది దీనితో బాధపడుతున్నారు. లోక్ కళ్యాణ్ సమితిలోని మేము మీ సహాయాన్ని అర్థిస్తున్నాము

మేము ప్రతి ఏటా 35,000 కళ్ళని పరీక్ష చేస్తున్నాము ఇంతవరకూ మేము గ్రామీణ ప్రాంతాలలో 71 నేత్ర చికిత్సా శిబిరాలని నిర్వహించాము, శుక్లాలతో బాధపడుతున్న 3892 మంది రోగులకి శస్త్ర చికిత్సలు చేసాము మీరూ ఒక కేటరాక్ట్ శస్త్ర చికిత్సకి సహాయపడ గలరు. దానికి అయ్యే కర్చు బహు స్వల్పం, కేవలం రు 100/– మాత్రమే అది లేకపోతే వారి నేత్ర దృష్టి మరింత క్షీణిస్తూ ఉంటుంది దానికి మీ సహాయమే అంకురార్పణ అవుతుంది ఈ సందేశం చదువుతూనే మీరు దాదాపుగా అంధులైన వారిపై దృష్టిని సారించి సహాయ పడండి.

లోక్ కళ్యాణ్ సమితి
(స్థాపకులు: కీ. శే. శ్రీమతి సుచేతా కృపలాని)

రాజకీయాలతో సంబంధం లేని– లాభాపేక్షలేని ఒక సంక్షేమ స్వచ్ఛంద సేవా సంస్థ

దాదాపు అంధులుగా ఉన్న వారిపై
మీ దృష్టిని సారించండి సహాయ పడండి

ప్రజా సేవాసక్తితో లింటాస్ ఇండియా లిమిటెడ్, న్యూఢిల్లీ వారు ఈ ప్రకటనని రూపొందించారు.

వ్యాసాలు

6-12 జూన్ 86 సంచికలో చెర్నొబిల్- బరువునీరు- గ్రాఫైటు- ప్రమాదం- వ్యాసం చదివిన తర్వాత, ఈ క్రింది విషయాలు వ్రాయాలని పించింది.

యురానియం (238, 235) ప్లుటో నియం (239) మూలక పరమాణు కేంద్రకములను, కేంద్రక కొలిములలో న్యూట్రాన్లతో తాడించడం వలన అల్ప భారములుగల వేరే మూలకములు, ఎక్కువ వేగంగల న్యూట్రానులు, అమిత శక్తి ఉష్ణరూపంలో వెలువడుతాయి. ఈ శక్తినే పరమాణు శక్తి (అణు శక్తి కాదు) అంటారు. ఈ ఉష్ణశక్తి వలన నీటి ద్వారా ఆవిరివలన విద్యుచ్ఛక్తిని ఉద్భవింప చేస్తారు- పై కేంద్రక చర్యను కేంద్రక విచ్ఛిత్తి అంటారు

కేంద్రక చర్యలలో విడుదలైన న్యూట్రానులు అధిక వేగం కలిగివుండంచేత విచ్ఛిత్తికి పనికిరావు. అందువలన వీటి వేగాన్ని తగ్గించుట లేక అదుపు చేయడానికి సామాన్య జలం, భారజలం (వ్యాసకర్త వ్రాసినట్లుగా బరువు నీరు కాదు) గ్రాఫైటులను వాడతారు- వీటినే మోడరేటర్లు అంటారు. వీటి ప్రాథమిక ధర్మం న్యూట్రాన్ల వేగాన్ని తగ్గించడమే.

వృద్ధి పరచని యురానియంతో భారజలాన్ని మోడరేటరుగా వాడితే న్యూట్రాన్ల వేగాన్ని కావలసిన పరిస్థితుల కనుగుణంగా, సమర్ధవంతంగా తగ్గించడమే కాకుండా వ్యర్థమైన న్యూట్రాన్లను గ్రహించక పోవడం, కేంద్రక కొలిమి అమితంగా వేడెక్కకుండా చేయడం, ఇంధనాన్ని ఆదాచేయడం మొదలైన ప్రయోజనాలున్నవి.

కేంద్రక చర్యలను అదుపు చేయడానికి న్యూట్రాన్లను చర్యనుండి తప్పించడానికి కేడ్మియం కడ్డీలను కొలిములలో వుంచుతారు. యివి న్యూట్రాన్లను బాగా శోషిస్తాయి. యిలా అవసరమైనప్పుడు చర్య జరిగేటట్లు లేనప్పుడు అదుపు చేయడానికి వీలవుతుంది.

కేంద్రక చర్యలలో భారజలం ఉపయోగం పైన చెప్పినదేకాని వ్యాసకర్త వ్రాసినట్లు భారజలంలోని,

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

భారహైడ్రోజను నుండి విడుదలైన న్యూట్రానుల వలన గొలుసు చర్య జరగదని గమనించ వలెను.

విజ్ఞాన శాస్త్ర విషయాల ప్రచురణకు ముందు ఆ వ్యాసాల లోని దృక్పథములు, భావాలు తప్పుదోవ పట్టకుండా చూడవలెను- బరువునీరు, సారవంతమైన యురానియం మొదలైన అపస్వరాలను వాడవద్దు. రసాయన, కేంద్రక శాస్త్రములకు సంబంధించిన ప్రామాణిక తెలుగు పదాలను మాత్రమే ఉపయోగించాలని మనవి.

–కె. ఎన్. వ్యాస్, సికింద్రాబాదు



రాజమండ్రిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్థానిక లయన్ లేడిస్ క్లబ్బు అధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన ఏనిమిది మంది జంటలకు సామూహికంగా వివాహం జరిగినప్పటి చిత్రం. క్లబ్బు అధ్యక్షురాలు శ్రీమతి కొల్లేపల్లి రత్నావతిని కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

సీరియల్స్

దూరి వెంకటరావుగారి 'కాల్‌గర్ల్' సీరియల్ అద్భుతంగా ఉంది.

పి. శ్రీరామచంద్రమూర్తి, గుంటూరు

* * *

నటి సుధ ముఖచిత్రంతో వెలువడిన జూన్ 13–19 సంచిక మా ఇంటిల్లిపాదిని అలరించింది. సిరియల్స్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉన్నాయి.

ఏలేటి సత్యవతి, రామచంద్రపురం

* * *

"బలికోరిన ప్రేమ" సీరియల్ చాల ఇంటరెస్టింగ్‌గా ఉంది. కాకాని కమలగారి "జీవితం చేజారిందా" సిరియల్, మంచి థ్రిల్‌గా ఉంది.

–ఎస్. సర్వేశ్వరరావు, రాజమండ్రి

* * *

సుధ ముఖచిత్రంతో వెలువడిన సంచికలో కథలన్ని బావున్నాయి. 'జీవితం చేజారిందా' సిరియల్ ఇంట్రస్టింగ్‌గా చదువుతున్నాము.

ఐ. నాగేశ్వరరావు, సత్తుపల్లి

* * *

ఎం. డి. సౌజన్యగారి "బలికోరిన ప్రేమ" సీరియల్ మొదటి నుండి చివరి దాకా ఎలా ముగుస్తుందోనని ఎదురు చూచిన మాకు ముగింపు చాలా బాగున్నది. రచయితకు ధన్యవాదములు.

పెద్దింటి వెంకటలక్ష్మణాచార్యులు,
ఎస్. నర్సింహాచార్యులు,
పిఠాపురం


ధర్మపథం

నటి 'సుధ' ముఖచిత్రంతో వెలువడిన 13–19 జూన్ ఆంధ్రసచిత్ర వారపత్రిక బాగుంది.

విజ్ఞానవంతులు, విజ్ఞానాన్ని సద్వినియోగం చేసి, మానవాభ్యుదయానికే ఉపయోగపడేలా చేయుట ఉత్తమ ధర్మం, ఈ సందేశాన్ని ధర్మపథం శీర్షికలో, బులుసు వేంకటరమణయ్య గారు చక్కగా వివరించారు.

జెట్టా రమణీమోహన్, కడప

□


"చిన్నారి దేవత" లో
అర్జున్,
బేబీ షాలిని

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA
11-17, July, '86

